
ఆంధ్రపత్రిక


సచిత్రవారపత్రిక



ఆశియా ఆశాజ్యోతి

24-3-48 ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY వెల 4 అణాలు

జలఉష నౌక జలప్రవేశోత్సవ చిత్రాలు




జలఉష జలప్రవేశోత్సవానికి శ్రీ వాల్చంద్ హీరాచంద్ సకుటుంబసమేతంగా విశాఖపట్టణం వచ్చినప్పటి చిత్రం.




పండిట్ నెహ్రూకు సింధియావారు సమర్పించిన రజతశిల్పంలోని స్వాగతపత్రాన్ని శ్రీ సోమశేఖరశర్మగారు పరిశీలిస్తున్న దృశ్యం.




ఆంధ్ర విశ్వవిద్యాలయాధ్యాపకులు, విద్యార్థులు, పరిషత్సభ్యుల సభలో పండిట్ నెహ్రూ ఉపన్యసించారు.



'జలఉష' జలప్రవేశ సందర్భంలో శ్రీ వాల్చంద్ హీరాచంద్ గారు సన్మానపత్రాన్ని ఈ రజతశిల్పంలో వుంచి పండిట్ నెహ్రూకు సమర్పించారు.



జలప్రవేశానంతరం 'జలఉష' నౌకాశ్రయంలో నిలచివున్న దృశ్యం.



'జల ఉష' జలప్రవేశోత్సవ సందర్భంలో పండిత జవహర్లాల్ నెహ్రూ, సిందియా స్టీమ్‌నావిగేషన్ కంపెనీ మేనేజింగు డైరక్టర్ వాల్చంద్ హీరాచంద్ గార్లు పక్క పక్కన కూర్చున్న దృశ్యం హీరాచంద్ గారు నెహ్రూగారికి సన్మాన పత్రం సమర్పించిన రజతపేటిక వెనకభాగాన ఉన్నది.



ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. రామలింగారెడ్డిగారు పండిట్ నెహ్రూకు స్వాగతపత్రం సమర్పిస్తున్న దృశ్యం



డా. పట్టాభి, ఆచార్యరంగా, కేంద్రమంత్రి శ్రీ గాడ్గిల్ గారలకు విమానాశ్రయం వద్ద పురప్రముఖులు స్వాగతమిస్తున్న దృశ్యం.

ఆంధ్రపత్రిక

సం॥ చందా రు. 12-0-0

పత్రిక అణాలు 0-4-0

ప్రతిబుధవారమున ప్రకటింపబడును


ఒరు లేయవి యొనరించిన నరవర! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్. (మహాభారతము)

సంపుటము 40

సంచిక 28

Founder : K. NAGESWARA RAO.

సర్వజిత్తు సంవత్సర ఫాల్గున శుద్ధ చతుర్దశి బుధవారము



శ్రీనగర్‌లో జీలంనది ...

*



ఆంధ్రపత్రిక

1948-వ సం॥ మార్చి నెల 24-వ తేది బుధవారము

భారతసోషలిస్టుపక్ష అవతరణ

"భారతదేశము సర్వస్వతంత్రము కానంతవరకు సోషలిస్టు వ్యవస్థాపనకు అవకాశములు లేవనే విశ్వాసముతో ముందు స్వాతంత్ర్య సంపాదన, అనంతరము సోషలిస్టు రాజ్యాంగ నిర్మాణ మను లక్ష్యము కలిగి ఇంతవరకు కాంగ్రెస్‌తో కలసి స్వాతంత్ర్య సంపాదనకొరకు మేము కృషిచేసితిమి. స్వాతంత్ర్యము లభించినది. ఇంక సోషలిస్టు రాజ్యాంగవ్యవస్థ నిర్మాణమే మిగిలి ఉన్నది. ఈ పనిని కాంగ్రెస్ చేయజాలదు. మనమే ఈ కార్యమును నిర్వహింపగలము. కనుక ఈ లక్ష్యముతో కాంగ్రెస్‌నుండి విడిపోవుట సహేతుకము, అనివార్యము అయినది." అని సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ నాసిక్‌లో గతవారము జరిగిన అఖిలభారత సోషలిస్టు మహాసభలో ప్రకటించెను. కాంగ్రెస్ ప్రభుత్వముపైన, కాంగ్రెస్ నాయకులపై విధివిరామములేక నేరారోపణలు చేయుచు, కాంగ్రెస్ విధానమును విమర్శించుచుండిన సోషలిస్టులకు వేరుమార్గములేదు. కాంగ్రెస్‌నందుండి కాంగ్రెస్ క్రమశిక్షణకు బద్ధులుగాక స్వతంత్రవిధానము ననుసరించుట సబబుగాదు; సాధ్యముగాదు. కాని కాంగ్రెస్ సభ్యులుగనె ఉంటూ కాంగ్రెస్‌ను ధిక్కరించి, కేంద్రప్రభుత్వములోని కాంగ్రెస్‌వాదుల దూషణకు సోషలిస్టులు ఇటీవల పూనుకొనిరి. కాంగ్రెస్‌నుండి రాజీనామా నివ్వకయె బొంబాయి పురపాలకసంఘ ఎన్నికలందు సోషలిస్టులు కాంగ్రెస్ అభ్యర్థుల నెదిరించిరి. పండిత నెహ్రూ నైదేశికవిధానమును, సర్దార్ పటేల్ సంస్థాన, హోముశాఖా నిర్వహణమును తీవ్రముగ, బాహాటముగ విమర్శించుచుండిరి. ఒకపక్షమును స్థాపించి క్రమశిక్షణతో వ్యవహరింప దలుచువారెవ్వరును ఇట్టి పనులు చేయరాదు. ఒకపక్షమునందుండి ఆ పక్ష నియమ నిబంధనలకు కట్టుబడి ఉండలేనివారు వేరొకపక్షమునకు నాయకత్వము వహించి ఎట్లు పనిచేయగలరు?

గతములో ఎట్టి పొరపాట్లు చేసినను, ఎట్టి విధానమును అనుసరించినను, నాసిక్ మహాసభలో సోషలిస్టులు చేసిన తీర్మానములు మాత్రము హర్షింపతగియున్నవి. కాంగ్రెస్ విధానమును సిద్ధాంతములను అనుసరింప జాలనివారు ఆ సంస్థయందుండుట సంస్థకుగాని, వ్యక్తులకుగాని క్షేమకరముగాదు. కాంగ్రెస్ నాయకత్వమునందు విశ్వాసము లేనపుడు ఆ సంస్థనుండి విరమించుటె ఉత్తమము. సోషలిస్టులు ప్రస్తుత పరిస్థితులలో వారికి గల ఒక్క మార్గమునె అనుసరించుటకు తీర్మానించుకొనినందున తమ పక్ష వ్యక్తిత్వమును నిలుపుకొన కలిగిరి. పూర్వము వలెనె ఇంకమీదటకూడ భారతదేశ క్షేమాభివృద్ధినె ప్రధానముగ ఎంచి పనిచేయుదరని విశ్వసించుచున్నాము.

కాంగ్రెస్ ఈనాడు ఉండవలసిన తీరుగ లేనిమాట వాస్తవమె. ఇటీవల పండిత నెహ్రూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమునుగురించి చేసిన విమర్శ దేశమందలి అన్ని కాంగ్రెస్ సంఘములకు, అఖిలభారత జాతీయకాంగ్రెస్‌కు కూడ వర్తించును. ఇందుకు కాంగ్రెస్‌వాదుల ప్రవర్తనమె కారణమని చెప్పవచ్చును. గాంధిమహాత్ముడు ఆఖరు దినములలో కాంగ్రెస్‌నం దేర్పడిన అవినీతిని ఖండించి కాంగ్రెస్ సంస్థను లోకసేవా సంఘముగ పునర్నిర్మింపవలెనని సూచించిరి. కాంగ్రెస్‌వాదుల నైతిక ప్రమాణము తగ్గినది. అధికారవ్యామోహము పెరిగినది. సిద్ధాంతములు, సూత్రములకు స్వస్తి చెప్పి కేవలము స్వకీయ ప్రాబల్యవిస్తరణకు స్వప్రయోజనముల సాధనకు ప్రయత్నించుచుండిరి. స్వాతంత్ర్యపోరాటము జరుపుచుండిన కాలములో ప్రజలతో ఉండిన ప్రత్యక్షసంబంధ మిప్పుడులేదు. కాంగ్రెస్‌సంస్థ కేవలము నామమాత్రముగనున్నది. కమ్యూనిస్టులు ఈ అదను తెలుసుకొని ప్రజల దౌర్జన్యమార్గానువర్తుల చేయుచుండిరి. సాయుధ విప్లవముల ద్వారా కమ్యూనిస్టు రాజ్యస్థాపనకు విపుల సన్నాహములు చేయుచుండిరి. దేశమున అరాచకమును ప్రోత్సహించుచుండిరి. వీరికి లక్ష్యమె ప్రధానముగాని, సాధనలతో నిమిత్తములేదు. ఇది భారతీయులనుసరింపదలచిన గాంధితత్వమునకు పూర్తిగ విరుద్ధము. సోషలిస్టులు రెండు మార్గములను సమన్వయపరచి శాంతియుతమార్గము ననుసరించి సామ్యవాదబద్ధమైన ప్రజాస్వామిక స్థాపనకు కృషిచేయ సంకల్పించిరి. సంకల్పము స్తవనీయమే. సంకల్పసిద్ధికి వీరనుసరించు మార్గములు, ఆయా సమస్యల పరిష్కారమునకు వీరనుసరించువిధానము లెట్లుండునో చూడవలెను. ఏమైనను ప్రజాస్వామికము వర్ధిల్లుటకు బలీయమైన ప్రతిపక్ష మవసరమె. ఆ కొరతను తీర్చుటకు సోషలిస్టులు స్వతంత్ర రాజకీయపక్షముగ నేర్పడవలసి యున్నదని నాసిక్ సభ కధ్యక్షతవహించిన పురుషోత్తమ్‌దాస్ త్రికందాస్‌గారు సూచించిరి. సోషలిస్టులు ఒక్క విషయమునుమాత్రము గుర్తించి తదనుగుణముగ తమ విధానమును నిర్ణయించుకొనవలెను. నేటి భారత ప్రభుత్వమును బలీయమొనర్చుట, దేశమున ఉత్పత్తిని వృద్ధిచేయుట అత్యంతావశ్యకము. సోషలిస్టు లీ రెంటిని గమనింపవలెను.

రాష్ట్రప్రభుత్వవిద్యావిధానం

ఐదుసంవత్సరములలో భారతదేశమున నిరక్షరాస్యతను పూర్తిగ నిర్మూలించుటకు భారతప్రభుత్వము నిశ్చయించినట్లు అధినేత విద్యాశాఖామంత్రి మౌలానా ఆజాద్ ప్రకటనమునకు రాష్ట్రప్రభుత్వ విద్యావిధానము పూర్తిగ విరుద్ధముగ నున్నది. ఆదినుండియు విద్యాశాఖామంత్రి శ్రీ అవినాశలింగంచెట్టిగారి విద్యావిధానము సూత్రబద్ధముగ లేక వారి ఇష్టాయిష్టములపై ఆధారపడుచుండెను. మతాధార విద్యాసంస్థల రద్దుచేయ తీర్మానించుకొనిన విద్యాశాఖామంత్రి కళాశాలలందు విద్యార్థులకు కులముల ననుసరించి ప్రవేశమొసగుటకు నిర్ణయించుటవల్లనె వీరికి ఒక నిర్దుష్టవిధానముగాని, ఒకపద్ధతి గాని లేదని స్పష్టమగుచున్నది. వయోజనవిద్య నిర్బంధ ప్రాథమికవిద్యల విషయమున ప్రభుత్వము సాధించిన ఫలితములు తమకే తృప్తికరముగ లేవని విద్యాశాఖామంత్రిగారె బడ్జెట్ డిమాండ్ల చర్చసందర్భమున తెలిపియుండిరి. నిరక్షరాస్యతా నిర్మూలనమునకు రాష్ట్రప్రభుత్వ మిప్పటివలెనె ఇంకముందు కూడ పనిచేసిన ఈ రాష్ట్ర ప్రజలందరు అక్షరాస్యులగుటకు అర్థశతాబ్దమైనను పట్టకలదు. సంయుక్తరాష్ట్రములందు ప్రభుత్వము వారు కేంద్రప్రభుత్వము నిర్ణయించిన అయిదుసంవత్సరముల గడవును అనుసరించి, నిరక్షరాస్యతానిర్మూలనమునకు వయోజన విద్యావ్యాప్తి కేంద్రముల సంఖ్యను హెచ్చుచేసి 20 వేల ప్రాథమిక పాఠశాలలను స్థాపించుటకు ఏర్పాట్లుచేసిరి. రాష్ట్రమంతట పంచాయితీ గృహముల నెలకొల్పి ఆదర్శగ్రామముల తయారు చేయుటకు నిరంతరకృషి చేయుచుండిరి.

మన రాష్ట్రమునందు విద్యాశాఖామంత్రిగారు స్వయంపోషకముగాని విద్యాసంస్థల రద్దుచేయుటా, కొనసాగించుటా యను విషయమై విచారణలో పడిరి. "విద్యాశాఖాధికారి కొన్ని విద్యాసంస్థలను ఎంచి, అవి నష్టదాయకముగ నున్నందున వాటిని మూసివేయవలెనని లేక, ఇతరులకు వప్పగించిపెట్టవలెనని సూచించిరి. కాని ఏకకాలమున 18 పాఠశాలలన అందును బాలికాపాఠశాలలను మూసివేయుటకు ప్రభుత్వమువారు అంగీకరింపజాలరు' అని శ్రీ అవినాశలింగం శెట్టిగారు గత శనివారము బేగం అమీరుద్దీన్‌గారి విరామ తీర్మానముపై జరిగిన చర్చకు సమాధాన మొసగుచు వెల్లడించిరి. విద్యాశాఖామంత్రి సమాధానము ఏ విధముగను తృప్తికరముగ లేదు. 18 పాఠశాలలను ఏకకాలమున మూసివేయుటకు ప్రభుత్వము వారు అంగీకరింపజాలరనుటలో క్రమానుగతముగ మూసివేయుటకు ప్రభుత్వము సమ్మతించవచ్చునను ధ్వనిలేక పోలేదు. విద్యాసంస్థల ప్రయోజనమును, అవసరమును విచారింపవలసిన దృక్పథమ్మది కాదు. విద్యాసంస్థలు స్వయంపోషకముగ నుండవలెనను వాదన విపరీతమైనది. విద్యాసంస్థలందు తయారైనపౌరులవలన దేశమునకు కలుగుచుండిన, కలుగగల లాభమును బట్టి విద్యాసంస్థల అవసరానవసరముల విచారింపవలెనేగాని విద్యార్థులు చెల్లించు జీతములు పాఠశాలఖర్చుకు చాలుటలేదని విద్యాసంస్థలు నష్టదాయకమని భావింపరాదు. విద్యార్థి వేతనముల హెచ్చుచేసియే సామాన్యులకుగల విద్యాభ్యాస సౌకర్యములను తగ్గించిరి. ఇప్పుడిక విద్యాసంస్థల సంఖ్యనుకూడ తగ్గింప దలచిన అక్షరాస్యత వృద్ధియగుటకు బదులు నిరక్షరాస్యత పెరిగిపోగలదు. విద్యాశాఖామాత్యుడు తమ విధానమునెగాక దృక్పథమునుకూడ మార్చుకొనవలసి యున్నది. లేకున్న రాష్ట్ర విద్యాభివృద్ధికి తీవ్ర ప్రతిబంధకము లేర్పడగలవు.

నేటి ప్రపంచం :

ప్రపంచాన్ని ఆవహించిన మహోపద్రవచ్ఛాయలు

అమెరికా యుద్ధసన్నాహం

ప్రపంచాన్ని తిరిగి మహోపద్రవచ్ఛాయలు ఆవరించినవి ద్వితీయ ప్రపంచ సంగ్రామం సమాప్తమై సరిగా మూడు సంవత్సరాలైనా పూర్తిగాకపూర్వమే, యుద్ధమేఘాలు తిరిగి అలుముకొంటున్నవి గత ప్రపంచ సంగ్రామ ఫలితంగా మానవకోటిని ఎదుర్కొన్న వివిధక్లిష్ట సమస్యలు ఇప్పటివరకూ పరిష్కారం కానేలేదు, ఇంతలోనే తిరిగి రణదుందుభి ప్రతిధ్వనిస్తున్నది.

స్వీయప్రాబల్య విస్తరణకోసం అగ్రరాజ్యాలు—ముఖ్యంగా రష్యా, అమెరికాలు—ఏనాడైతే ఆరాటపడుతూ ప్రదర్శించడం ప్రారంభించినవో, ఆనాడే ప్రపంచవిపత్తుకు తిరిగి అంకురార్పణ జరిగింది. లోకశాంతి సంస్థాపనార్థం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి గత రెండున్నర సంవత్సరాలనుంచీ ఈ విషబీజాలు పెరిగి పెద్దవి కావడానికి మాత్రమే సహాయపడిందిగాని, తను ఎందుకు అవతరించిందో ఆ విషయాన్నే విస్మరించింది; విస్మరించకపోతే, సాధించలేకపోయింది. ఆ సమితి అసామర్థ్యం ప్రపంచ ప్రజలకు స్పష్టపడ్డది

గత యుద్ధంలో నాజీ, ఫాసిస్టుశక్తులను హతమార్చి, విజయాన్ని సాధించడంలో పరస్పర సహకారంతో పనిచేసిన మిత్రరాజ్యాలమధ్య ప్రపంచ శాంతిస్థాపన విషయంలోనూ, భేదాభిప్రాయాల పరిష్కారం విషయంలోనూ అట్టి సహకారభావం సంపూర్తిగా అదృశ్యమైంది. శత్రువును పరాభూతం చేయడంతో పరస్పర సహకార ఆగత్యమే తీరిపోయిందని ఈనాడు అగ్రరాజ్యాలు భావిస్తున్నవి

*　　*　　*

ప్రపంచ ప్రజలను ఈనాడు ఇంత వేగంగా తిరిగి యుద్ధభీతి ఆవహించడంటే ఒకవైపు సోవియట్ రష్యా అనుసరిస్తున్న కమ్యూనిస్టు విధానానికీ, మరొకవైపు అమెరికా అవలంబిస్తున్న ధనికవాదవిధానానికీ మధ్య ఏర్పడిన పోరాటసంఘర్షణే కారణం.

ఈ రెండు అగ్రరాజ్యాల ఘర్షణవల్ల యూరప్ ఖండంలో చిన్న రాజ్యాల పని ఉక్కిరిబిక్కిరవుతున్నది

యూరప్ఖండతూర్పురాజ్యాలలో ఒక్కొక్కదాని స్వాతంత్ర్యాన్నే సోవియట్ రష్యా అపహరించి కమ్యూనిజమును వ్యాపింపజేస్తున్నది. 1938 మొదలు నాజీ నియంత హిట్లర్ ఏపద్ధతులను అనుసరించి వివిధ స్వతంత్రదేశాలను కబళించి వేశాడో, సరిగా అదేమాదిరి ఎత్తులను రష్యా నియంత స్టాలిన్ అనుసరిస్తున్నాడు. గత ప్రపంచసంగ్రామం ఫలితంగా ప్రపంచమంతటా ఏర్పడిన ఆర్థిక రాజకీయ అశాంతి కూడా స్టాలిన్ విధానానికి, కొంత దోహదం చేస్తున్నమాట నిజం. అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రచారసంస్థను (కామిన్ఫారమ్) మార్షల్ స్టాలిన్ ఎప్పుడు పునరుద్ధరించాడో, యూరప్ ఖండదేశాలకు ఇలాంటి ప్రమాదం తప్పదనే అభిప్రాయం అందరికీ అప్పుడే ఏర్పడింది.

ఈనాడు స్వతంత్రంగావున్న దేశం మరునాటికి ఏమైపోతుందో చెప్పలేనంతటి అస్థిరమైన, ప్రమాదభరితమైన పరిస్థితులు యూరప్ ఖండంలో ఇప్పుడు ఏర్పడినవి.

మధ్య యూరప్ ప్రజాస్వామ్య రాజ్యమైన జెకొస్లొవాకియా దేశం కమ్యూనిజమునకు ఆహుతి కావడంతో ఈ ప్రమాదం హెచ్చినమాట వాస్తవం. సోవియట్ రష్యాను యూరప్ ఖండంలో ఇదే విధంగా విశృంఖలంగా విహరించనిస్తే, ఇటలీ, ఫ్రాన్సులకు తద్వారా పశ్చిమ యూరప్ అంతటికి కూడా విపత్తు తప్పదనే భయం సర్వత్రా వ్యాపించింది. రష్యా ప్రస్తుత దురాక్రమణ విధానాన్ని ప్రతిఘటించే శక్తిగాని, సామర్థ్యంగాని యూరప్ ఖండంలో, గత యుద్ధం వలన అన్ని విధాలా చితికిపోయిన ఏ ఒక దేశానికి లేదు అందుచేత ఈ పరిస్థితులలో అమెరికా ఇకనైనా మేలుకొనక తప్పదని గ్రహించింది.

*　　*　　*

మొన్న మార్చి 17-వ తేదీన ప్రెసిడెంట్ ట్రూమన్ ఉభయ శాసనసభల సంయుక్త సమావేశానికి ఇచ్చిన ప్రత్యేక సందేశమే అమెరికా మేలుకొన్న దానికి గుర్తు ప్రపంచంలో ముఖ్యంగా - యూరప్ ఖండంలో—కమ్యూనిజం వ్యాప్తిని ఉత్త మాటలతో, రిక్త హస్తాలతో అరికట్టడం అసంభవని ప్రెసిడెంట్ ట్రూమన్ శాసనసభ్యులకు హెచ్చరిక చేశాడు. ఇతడు చేసింది ఇంచుమించు కమ్యూనిజంపై యుద్ధ ప్రకటన

సోవియట్ రష్యా స్వీయ ఆధిపత్య విస్తరణకు అనుసరిస్తున్న కమ్యూనిస్టు విధానం మహా ప్రళయంలా విజృంభించి దేశదేశాలను చుట్టుముట్టివేస్తున్నది కాబట్టి, అమెరికా దీనికి అత్యవసరంగా ప్రతిక్రియ కుదర్చడం అవసరమని ట్రూమన్ తన శాసనసభ్యులను ఉద్బోధించాడు: యూరప్ ఖండాన్ని వరాలు అనేక కష్టపరిణామాలకి వచ్చే తరుణంలో అమెరికా తన విధానాన్ని, వైఖరిని సుస్పష్టం చేయవలసిన అగత్యం ఏర్పడిందంటూ కూడా హెచ్చరిక చేశాడు

*　　*　　*

రష్యా కమ్యూనిస్టు వ్యాప్తిని అరికట్టడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన మూడు ముఖ్య ప్రతిపాదనలు ఇవి

(1) యూరప్ఖండ పునరుద్ధరణ కార్యక్రమాన్ని శీఘ్రమే ఆచరణలో పెట్టడానికి వీలుగా అమెరికన్ శాసనసభలో మార్షల్ పథకాన్ని సత్వరమే ఆమోదించాలి. యూరప్లో అమెరికా అనుసరించదలచిన విధానానికి ఈ పునరుద్ధరణ పథకమే ప్రాతిపదిక కాబట్టి, దీని సత్వరాచరణ అవసరం.

(2) అమెరికాలో సార్వజనీన సైనికశిక్షణ కార్యక్రమాన్ని తక్షణమే అమలులో పెట్టడానికి శాసనం చేయాలి. స్వతంత్ర యూరపియన్ రాజ్యాలు తిరిగి తమ బలాన్ని స్థాపించుకొనే వరకూ, ప్రజాస్వామ్యం పాలిటికి కమ్యూనిజం ప్రబల శత్రువై నిలచి ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నంత వరకూ అమెరికా ధైర్యసాహసాలతో శక్తివంతంగా నిలచి ఆయా యూరప్ ఖండ రాజ్యాలకు సహాయపడుతూండవలసిందే. యుద్ధనివారణకు సైనిక సంపద ఎంత ప్రధానమైనదో మనం గ్రహించే వున్నాము. శాంతి సమయంలో కూడా బలీయమైన సైనిక వ్యవస్థను కలిగి వుండడం అవసరమని కూడా తెలుసుకున్నాము.

ఇదివరలో దురాక్రమణ పరులు మనకు తగినంత సైనిక బలం లేదనేవిషయాన్ని సాకుగా తీసుకొని అవివేకంతో, వెర్రి భ్రమతో, తొందరపడి మనపై యుద్ధాన్ని తెచ్చిపెట్టారు. చివరకు వారి దురభిప్రాయమే వారి నాశనం చేసింది. అయినప్పటికీ యుద్ధసన్నద్ధులమై వుండక పోయిన కారణంచేత, మనం విజయసాధనకు ఘోరమైన మూల్యాన్ని చెల్లించవలసి వచ్చింది. అందువల్ల మనకు కావలసిన సైనిక బలాన్ని సమృద్ధిగా నిర్మించుకోవలెనంటే, ఏ ప్రమాదానైనా ఎదుర్కొనవలెనంటే సార్వజనీన సైనిక శిక్షణే ఆచరణసాధ్యమైన పద్ధతి

అవసర పరిస్థితులలో అపారసంఖ్యాబలంగల సుశిక్షితులైన సైనికులను సమీకరించి వుంచినట్టయితే, ఉత్తరోత్తరా ఏర్పడే సంఘర్షణ నైనా అప్పటికి నివారించడానికి వీలవుతుంది దీనితో పాటు ఇతర జాతీయ విధానాలనుకూడా అనుసరించడంద్వారా అమెరికా ప్రపంచ సుస్థిరత్వాన్ని కాపాడగలుగుతుంది

(3) అమెరికా సేనలు సముచితమైన సంఖ్యాబలంతో వుంచడానికి వీలుగా కావలసినవారినందరినీ సైన్యంలో చేర్చుకునే నిమిత్తం తాత్కాలికంగా ప్రత్యేక శాసన నిర్మాణం చేయాలి...తగిన సాయుధ బలాలు వుంటేనేగాని, అమెరికా తన అంతర్జాతీయ బాధ్యతలను సవ్యంగా నిర్వహించలేదు.

ఈ మూడు ముఖ్య ప్రతిపాదనలనూ చేస్తూ ప్రపంచ పరిస్థితి ప్రస్తుతం అతిక్లిష్టంగా వున్నదని, అమెరికాను అపారమైన బాధ్యతలు, ఎదుర్కొంటున్నవనీ అందుచేత పార్టీ విభేదాలను తలపెట్టక కార్యదీక్షతో, ఏకోన్ముఖకృషితో సంపూర్ణ ఏకీభావంతో అమెరికా ప్రవర్తించాలని అధ్యక్షుడు ప్రబోధించాడు.

ప్రపంచచరిత్రలో కొన్ని కొన్నిఘట్టాలలో కార్యాచరణకు దిగడమా, మానడమా అని సందేహించడంకంటే శీఘ్రమే కార్యలాపానికి ఉద్యుక్తం కావడమే వివేకమనిపించుకొంటుందని హెచ్చరికచేస్తూ ట్రూమన్ తన సందేశాన్ని ముగించాడు.

*　　*　　*

మొత్తంమీద రెండవ ప్రపంచసంగ్రామం సమాప్తమైన తర్వాత ట్రూమన్ అధ్యక్షుడు చేసిన ప్రకటనలన్నిటిలోకీ సంయుక్తశాసన సభలలో మొన్న చేసిన దీన్ని అతి చరిత్రాత్మకమైన ప్రకటన అనే చెప్పాలి ఒక్కమాటలో చెప్పవలెనంటే, అమెరికా తిరిగి సంపూర్తిగా యుద్ధసన్నాహాలు చేసుకుంటున్నదన్నమాట.

యూరప్ ఖండ దేశాలపునరుద్ధరణకు వాటి స్వాతంత్ర్యరక్షణకు కేవలం ఆర్థిక సహాయం అందజేసినంతమాత్రాన సరిపోదు కాబట్టి,

(21 వ పేజీ చూడుడు)

పరశురాముడు

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు

రాములు ముగ్గురిలోనూ యీయన మొదటి వాడు; రెండు శ్రీరాముడు (రామశ్చ, రామో రామశ్చ) మూడు బలరాముడు. వెనకాల యే విశేషణమూ వేయకుండా రాముడు అని మాత్రమే వాడితే రెండో రాముడికే వర్తిస్తుంది ఆ పేరు. తారకమంత్రంకూడా 'రామ' అనేదే. అయి యీ శబ్దంలో మొదట వున్న 'రా' అనే అక్షరం నారాయణశబ్దంలో వుండే 'రా' అనే దనీ 'మ' అనే రెండో అక్షరం, నమశ్శివాయ, అనే పంచాక్షరీమంత్రంలో వున్న, రెండో అక్షరం 'మ' అనేదనిన్నీ, యీ రెండక్షరాలూ రెండుమంత్రాలకూ జీవములనిన్నీ ఉపనిషత్తులలో ఋషులు వ్యాఖ్యానించారు. ఆ యీ రహస్యం రుచి తెలిసిన త్యాగరాయలు "శివమంత్రమునకు 'మ' జీవము, మాధవమంత్రమునకు 'రా' జీవము, అని "యెవరని నిర్ణయించేదిరా" అనే కృతిలో వివరించి వున్నాడనిన్నీ తెలివిడి. పరశురాముడూ శ్రీరాముడూ యీ యిద్దరూ సత్త్వగుణ ప్రధానుడైన విష్ణుమూర్తి అవతారాలే అయినా యిందులో శ్రీరాముడికే ఆ గుణం అనువర్తించిందిగాని, పరశురాముడికి లేశమూ అనువర్తించినట్లు లేదు. కార్తవీర్యార్జునుణ్ణి పట్టుబట్టి చంపడంలో కొంత న్యాయం (తండ్రిని వధించడం చేత) కనపడినా రాజకులాన్ని గర్భంలో వున్న శిశువులదగ్గిఅనుంచీ చలపాదించి వధించడం లేశమూ సమర్థనీయం కాదు.

"ప్రల్లదుండైన యొక్క
కులపాంసను చేసినదానం దక్కు లం
బెల్లను దూషితంబగుట."

అనే భారతాన్ని ఒట్టి యథాతథం చిత్తుగా దీన్ని సమర్థించవచ్చు ననకుందాం. శ్రీరాముని మీదకి యుద్ధానికి రావడం కేవలం—'కర్ణాట కలహం' గానే కనపడుతుంది గాని విమర్శక్షమంగా కనపడదు. ఆయుద్ధానికిబీజం—గురువుగారి విల్లును విఱవడమే కదా? రాముడు యెక్కు పెడితే అది పాతగిలి వుండబట్టి విఱిగిందిగాని పరమేశ్వరుడైన శివుణ్ణి అవమానించే తలపుతో శ్రీరాముడు దాన్ని విఱవాలని విఱవలేదు. అందుచేత బాగా పరిశీలిస్తే తాను వొక రాముడు వుండగా యింకొకడు కూడా రాముడు (వొక వూరికి రెండు పిచ్చలా, సామెత చూడు) వుండడానికి సహించలేక, 'గిల్లికజ్జా'కు దిగడంగా కనపడుతుంది గాని అంతకన్న యేవిధమైన యుక్తిన్నీ కనపడడంలేదు. యీఘట్టంలో వాల్మీకికన్నా కూడా బాలవాల్మీకి మురారి శ్రీరామపాత్రనే కాదు, పరశురామ పాత్రనే కాదు, రెండూ చాలా బాగా చిత్రించాడు. అప్పటికఱకూ యే క్షత్రియుడుగాని తన్ను యెదిరించినవాడు లేకపోవడం చేత బాగా లోకువ చిక్కి రాముడుకూడా ఆ క్షత్రియుల లోపాటే అనుకొని యుద్ధానికి సిద్ధపడ్డాడను కున్నా బీజం యెంతమాత్రమూ నచ్చక—"కాబ్బరి కొట్టెందు కక్కావంటే" చెప్పిన సమాధానంగానే కనపడుతూ వుంది. అది సరియైన బీజమే అయితే శ్రీరామునిమీద యీశ్వరుడికే కోపం రావలసింది. అందుచేత బీజం సమర్థనీయం కాదనే చెప్పవలసి వస్తుంది. నాకు కేవల కర్ణాట కలహంగానే కనపడింది. యితరులమాట నేను చెప్పలేను. అయి యీ బీజంకంటే రాముడు క్షత్రియుడై వుండటంచేత లోగడ చూపిన భారత నీతినిబట్టి యీక్రోధాన్ని సమర్థించుకుంటే కొంత గుడ్డిలో మెల్లగా వుంటుంది.

పరశురాముణ్ణి దశావతారాలలో యెందుకు చేర్చారోగాని యీయన చేసిన ఘనకార్యాలు అంతగా (పరిశీలించకుండా రాజకులాన్ని యావత్తునూ చంపుటతప్ప) కనపడవు. (ధర్మసంస్థాపనార్థాయ సంభవామి చూ.) ఈయన చేసిన పనియేదీ శాస్త్రసమ్మతంగా కనపడదు. తల్లిని చంపడాన్నిగుఱించి ప్రాస్తూ పోతరాజుగారు—యీ విషయంలో యెవరూ యితణ్ణి అనుకరించకూడదని స్పష్టంగా తమ యసమ్మతిని నెలిపున్నారు. బహుశః వ్యాసులు కూడా అసమ్మతిని వెలిపుచ్చే వుండాలి. (భాగవతం చూడాలి) పరమ దుర్మార్గురాలుగదా, తాటక దాన్ని చంపడానికి కూడా శ్రీ రాముడు సమ్మతించ లేదు. అట్టిసందర్భంలో తండ్రిగారు కోపోద్రేకంచేత చంపవలసిందని ఆజ్ఞాపించినా చంపడం సమర్థనీయం కాదు. ఆయనకు కోపం వస్తే యేమీ తోచదు, కనక అకార్యమైనా చేస్తాడనే యుక్తి (యూరపియనులు చేసిన హత్యలయెడల అధికార్ల సమర్థనం చూ.) కూడా మాతృవధవిషయంలో వుపకరింపదు. యీకోపం తండ్రిదిది గాని యీయనది కాదుగదా? అన్నీ వుడిగి తపస్సు చేసుకొనే రోజుల్లో (కాటికి కాళ్లు చాచుకొని, చూ.) భీష్ముడితో పెట్టుకొన్న కయ్యం, మఱీ అద్వాన్నంగా వుంటుంది. తండ్రికి వివాహం చేసేసందర్భంలో అతఁడు—

"పెండిలియాడుచో బిడప
బిడ్డలు పుట్టుట గల్గునే నిడే
పెండిలి మానికొంటి నని
ఒట్టుప్రతిజ్ఞ యొనర్చితిన్ మహా
మండలి బ్రహ్మచారి నయి
మన్ననకున్ గురుఁడౌదుఁగాక బ్ర
హ్మాండము మున్గిపోవునె? అ
హా! యొక ఊడటి నుండి పోయినన్"
(పాండవజననం)

అని బ్రహ్మచర్యవ్రతం పూనుకోవడం తా నెఱిగి వుండిన్నీ యెవత్తెనో పెళ్లి చేసుకోవలసిందని ఆజ్ఞాపించడంలో యేమి న్యాయం వుంది? తానూ బ్రహ్మచారే, శిష్యుడూ బ్రహ్మచారే! తన బ్రహ్మచర్యంకన్న శిష్యుడి బ్రహ్మచర్యం సహేతుకం. తనది అట్టిది కాదు కనక ఆపెను తాను వివాహం చేసుకుంటే లోకం అంతగా ఆక్షేపించదేమో కాని, గుర్వాజ్ఞగదా అని భీష్ముడు సాధక బాధకాలు పరిశీలించక ఆపెను పెళ్లాడితే లోకం యెంతగా గర్హించేదో? యీ విషయంలో భీష్ముణ్ణి యెంత అభినందించినా తనివి తీరదు.

'పరిశేష న్యాయంచేత' స్ఫురిస్తూనే వుంది గనక పరశురాముణ్ణి నిందించడం పునరుక్తి. ఆపె అడకూతురు గత్యంతరం లేక వచ్చి తన్ను ఆశ్రయించింది అనేకరుణాతిరేకాన్ని పురస్కరించుకొని సిఫారసు చేయడంవఱకూ పరశురాముని చర్య చాలా అభినందనీయమే కాని సహేతుకంగా తనకు వుండుకున్న ప్రతిబంధకాన్ని తెలియపఱిచాక దాన్ని బుట్టదాఖలు చేసి "యిదుగో నీమీదకి యుద్ధానికి" అనడం కేవలం అనుచితం; పశుబలం. యెన్నివిధాల పరిశీలించినా ఇది సమర్థనీయంగా కనపడదు. అయితే భీష్ముడు కూడా క్షత్రియుడే కావడంచేత తన్నిష్ఠమైన క్షత్రియత్వాన్ని పురస్కరించి సమర్థనకు ప్రయత్నిద్దామంటే, అలాగయితే అతణ్ణి శిష్యుడుగా చేర్చుకోవలసేవుండదు. పైగా భీష్ముడి నాటికే కాదు, శ్రీరాముని నాటికే ఆవుద్యమం విరమించినట్లు కనపడుతుంది తనతండ్రిని కార్తవీర్యుడు చంపినప్పుడు తల్లి రేణుక యిరవైయొక్కసార్లు యెదుఱొమ్ము బాదుకొని దుఃఖించిందనిన్నీ ఆ కారణంచేత పరశురాముడు యిరవైయొక్క పర్యాయములు క్షత్రియజాతిని వధించడానికి ప్రతిజ్ఞ పట్టి, ఆప్రతిజ్ఞను నిర్వహించుకుని ఆరాజుల రక్తంతో పితృదేవతలకు తర్పణం చేశాడనిన్నీ పురాణసిద్ధం. ఆయీ యెదుఱొమ్ము బాదుకొని దుఃఖించే సంప్రదాయం దక్షిణదేశ ద్రావిడకుటుంబాలలో యిప్పటికీ వుంది. బందరులో నేను నివసించే రోజుల్లో మా హిందూహైస్కూల్లో టీచరుగా వుండే వొక ద్రావిడకుటుంబంవారింటికి పరామర్శకు వెళ్లినప్పుడు కనపడింది. అలా యెదుఱొమ్ము బాదుకొనేటప్పుడు యేవో వాక్యాలు (ఆఱవం) కూడా వుచ్చరిస్తారు. పరశురాముడు అసలు ఔత్తరాహుడేమో కాని వార్ధక్యంలో దక్షిణదేశానికే సంబంధించిన పడమటి సముద్రతీరంలో మలబారులో కన్యాకుమారిలో నివసించడం సుప్రసిద్ధం. ఆ దేశంలో పరశురాముని నాటి ఆచారాలు యిప్పుడుకూడా కొన్నేనా అమల్లో వున్నట్లే వినడం. ఆ దేశవాసులకు పరశురామస్మృతి అనే ధర్మశాస్త్రం యెక్కువ ప్రమాణం. యితరదేశపు ఆచారాలకూ ఆదేశపు ఆచారాలకూ (దాంపత్యాదులలో) చాలాభేదం



కనపడుతుంది. ఆదేశపు బ్రాహ్మలని 'నంబుద్రీలు' అంటారు. అపరశంకరావతారం శ్రీ ఆది శంకరులు యీనంబుద్రీ శాఖవారే. యీ నంబుద్రీలలో యిప్పటికీ జపతపాది ప్రాచీనాచారులు చెక్కుచెదరకుండా వున్నాయని వినికిడి. యావత్తు భూమినీ క్షత్రియశూన్యంచేసి పరశురాముడు బ్రాహ్మలకు దానంచేసినట్టు పురాణ ప్రసిద్ధం యీ అవతారానికి దీన్ని ప్రయోజనంగా చెప్పుకుంటే బాగుంటుందేమో! యీ ఘనకార్యం 'పుబ్బలో పుట్టి మఖలో మాడింది' అనే లోకోక్తికి గుఱిగా పరిణమించింది. కనక యీ అవతారానికి తగినంత ప్రయోజనం కనపడదు. పైగా పరిపాలనకు వేదంలో భగవదుద్దేశం యేర్పడ్డ క్షత్రియులను నశింపజేసి జపతపాలకు బ్రహ్మసృష్టిలో యేర్పడ్డ బ్రాహ్మలను పరిపాలనకు నియమించడం శాస్త్రదూష్యం కూడాను. ఇట్టి శాస్త్రదూష్యమైన కార్యానికి భగవంతుడు అవతారం యెత్తడం సమర్థనీయం కాదు. బాగా పరిశీలిస్తే యీ అవతారమే కాదు, దశావతారాలలోనూ చాలా అవతారాలు తగినంత ప్రయోజనం లేనివిగానే కనపడతాయి.

(1) మత్స్య, (2) కూర్మ, (3) వరాహ, అనే యీమూడూ చాలా తక్కువ చరిత్ర కలవి. (4) నరసింహావతారం కొంత మాత్రమే చరిత్ర కలది. తదనంతరం (5) వామనావతారం కూడా డిటో. తరవాత యెత్తిన పరశురామావతారం కొంత చరిత్ర కలదేగాని అది పరిశీలిస్తే—

"యదా యదాహి ధర్మస్య"

అనే శ్లోకార్థాన్ని బలపఱిచేది కాదు. కేవలం తమోగుణప్రధానం

తరవాత అవతారం శ్రీ రామావతారం వంటి వియివేవీ కావు. యిది కేవలంగా సత్త్వగుణప్రధానం. అందుచేతే అనుకుంటాను. యీ రామనామం, యీశ్వరుడు సదాశివుడు తారకమంత్రంగా గ్రహించినటు కనపడుతుంది మంత్రాలు సప్తకోటిగా చెప్పుకుంటారు. వాట్లన్నిటిలోనూ యీ రామమంత్రం అగ్రగణ్యంగా ఋషులు గౌరవించారు. నారాయణమంత్రంకంటే కూడా యీ మంత్రానికే గౌరవం హెచ్చు. జపితలకు ఉచ్చారణ సౌలభ్యంకూడా యీ మంత్రంలోనే కనపడుతుంది. యితరమంత్రం నూఱుసార్లు జపించే టయిములో దీన్ని మూడువందలు జపించవచ్చు. దీని తరవాత సౌలభ్యం శివమంత్రానికి కనపడుతుంది. చరిత్రనుబట్టి విచారిస్తే కృష్ణావతారం రామావతారంతో తులతూగుతుంది. కాని రామచరిత్రవలె యీ చరిత్ర స్థూలభంగా సమర్థనీయం కాదు. కొందఱు కృష్ణచర్యలకు వేదాంతార్థం చెప్పి సమర్థించడానికి వుపక్రమిస్తారు ఆ సమర్థనం సర్వథా అపహాస్యాస్పదంగా వుంటుంది. పైగా "యింటిపాటు గొడ్డుగేల అంటే పాడుగువాడు పాడితేనే" అన్నట్టుగా కనపడుతుంది. యెందుచేతంటే? భాగవతం విస్పష్టంగా గోపికాసంగాదికాన్ని వ్యాకరిస్తూ వుండె వ్యాఖ్యాతలు తదనుగుణంగానే వ్యాఖ్యానించారు. అట్టి స్థితిలో యెవరో చెప్పే వేదాంతార్థం యెవరికి రుచిస్తుంది. రామచరిత్రలో యేవో స్వల్పంగా తికమకలు (వాలివధాదికం) వున్నా కృష్ణచరిత్రలాగ ప్రతిపదమూ వ్యాఖ్యానాపేక్ష వుండదు. మొత్తం అవతారాలు పదింటిలోనూ—

"ఏక్ బుడ్డాహై, ఏక్ లట్కాహై" అన్న మాదిరిగా పేరోక్కతగ్గ అవతారాలు రామకృష్ణావతారాలు రెండుమాత్రమే. రాముడు సామాన్య మనిషిగానే జీవయాత్ర సాగించాడుగాని నేను భగవంతుడను అని యెప్పుడుగాని వాచా అనలేదు. కృష్ణుడు అట్లు కాదు. తన పరాత్పరత్వాన్ని వక్కాణిస్తూ వచ్చాడు. విశ్వరూపప్రదర్శనాదులవల్లకూడా స్పష్టపడుతూ వచ్చింది. భీష్ముడు విదురుడు సంజయుడు వగయిరా జ్ఞానులు భగవంతుడని విశ్వసించారు. శిశుపాలాదులు రక్తసంబంధులు (అతిపరిచయాదవజ్ఞా) మాత్రం విశ్వసించలేదు. ప్రత్యక్షంగా విశ్వరూపాన్ని చూచిన్నీ దుర్యోధనుడు విశ్వసించలేదు. విశ్వసించేయెడల కృష్ణుడు పాండవపక్షంలో వున్నప్పుడు తనకు జయం కలుగుతుందనుకోవడం తటస్థించదు గదా! అందుకే భీష్ముడు—

"భగవంతుం డితడంచు స్పష్టపడియెన్
బాహాబలప్రౌఢిచే
నగధారిత్వముచే విశిష్టమునిమా
న్యత్వమ్ముచే విశ్వరూ
పగతిన్ జూపుటచే ననేకగతులన్
బహ్మాదు లర్చించు లో
కగురున్ గృష్ణు జయిష్ణు నక్కటకటా
కైకోఁడు వీఁ డంధుఁడై"

—అన్నాడు. పాశ్చాత్యులను అనుకరించి విమర్శించే నేటి విమర్శకులు "భాగవత కృష్ణుడనీ, భారత కృష్ణుడనీ పృథక్కుగా విమర్శిస్తూ వచ్చారు. మొదటి కృష్ణుణ్ణి కేవల రాజనీతి ధురంధరుడుగానూ, రెండో కృష్ణుణ్ణి తద్భిన్నుడుగానూ వ్యాఖ్యానించారు. ఆయీ విషయం యెత్తితే యింతటూ అంతటూ తేలదు. అవతారదశకంలో రామకృష్ణులకు వున్న ప్రాధాన్యం తక్కినవారికి లేదనేదే వక్తవ్యాంశం. అందులోనూ పరశురామావతారానికి ముఖ్యప్రయోజనం యేదో గోచరించడం లేదు. కవులు నాటకాలలో వారివారి చిత్తం వచ్చినట్లు కల్పించి వ్యాఖ్యానిస్తూ వచ్చారు. పార్వతీపరమేశ్వరులు కుమారస్వామికంటే కూడా యితణ్ణే యెక్కువగా ప్రేమించేవారని నాటకకల్పనలలో కనపడుతుంది యీరాముడు యీశ్వరుడికి ముఖ్యశిష్యుడనిన్నీ, కనకనే మహేశ్వరుడు పరశువును (గండ్రగొడ్డలిని) యీయనకు యిచ్చి వున్నాడనిన్నీ, అది ధరించడంచేతనే 'పరశురాముడు' అనే బిరుదనామం లోకంలో వ్యాప్తికి వచ్చిందనిన్నీ గోచరిస్తుంది. పురాణంలో వున్నట్టు లేదు గాని రాజశేఖరకృతమైన నాటకం (బాలరామాయణం) లో రావణాసురునికీ యీయనకూ యుద్ధప్రసక్తి కనపడుతుంది. ఈయన అజన్మబ్రహ్మచారి, మహాతపస్వి, కాని ముక్కోపి, మహాపరాక్రమశాలి. తగినంతకారణంలేకుండానే కలహానికి కాలుదువ్వేవాడు, అని కవులవర్ణనలవల్ల గోచరిస్తుంది. అవతారప్రయోజనం క్షత్రియజాతిని నాశనం చేయడమే అయితే (అది మహాదోషమే ఇందుకు భాగవతంలో శమీక వాక్యాలు చూ) వారియందు దుష్ప్రవర్తన (లోకకంటకత్వం) వ్యాకరిస్తే బాగుండేది. ఆకారణంవల్ల శ్రీమన్నారాయణమూర్తిని దేవతలో మహర్షులో ప్రార్థిస్తే యీరూపేణా అవతరించినట్టు యెక్కడా పురాణవాక్యం కనపడదు. కనక ఆ సంహారం అవతారప్రయోజనంగా నిరూపించడానికి వీలుగాదు. అయితే యీ అవతారాన్ని దశావతారాలలో పరిగణించడానికి హేతువు మృగ్యంగానే కనపడుతూ వుంది.

——

ప్రతిభాజీవితాలు:

బ్రిటిష్ ఉపప్రధాని హెర్బర్ట్ మారిసన్

ఆఫీసు బంట్రోతుగా జీవితం ప్రారంభించి, అగ్రనాయకత్వాన్నందుకున్న ప్రతిభాశాలి

బ్రిటన్ దేశప్రజలలో హెర్బర్ట్ మారిసన్‌కు వున్న పలుకుబడి, రాజకీయరంగంలో మూడు శాఖలలో ఆయన చిరకాలంనుండి చేస్తున్న సేవా ఫలితమే. ఒకటి. లండన్ నగరంలోనే పుట్టి, ఆ నగరంలోనే పెరిగిన ఆయన లండన్ పౌరులందరిలోను లండన్ తన దని చెప్పుకో దగినవాడు. ఆయన రాజకీయజీవితం ఆ నగరం శివార్లలోనే, స్థానిక స్వపరిపాలనా సంస్థలలో ప్రారంభమైంది. లండన్ నగర సేవలోనే ఆయన తన యౌవ్వనం గడిపి, అమూల్యమైన అనుభవాలద్వారా విజ్ఞానం పొంది, చివరికి బ్రిటన్‌లో స్థానిక స్వపరిపాలనాసంస్థలలోకెల్ల గొప్పదైన లండన్ మ్యునిసిపల్ కౌన్సిల్ నాయకుడుగా ఆరేండ్లు సేవ చేశాడు. రెండవది: ఆయన తన పార్టీకి నాయకుడు. 30 ఏండ్లక్రితం లండన్ నగరంలో కార్మికపక్షశాఖను ఏర్పరచుటకు ఆయన కృషి సల్పి, శాఖ స్థాపించబడినతరువాత కార్మికపక్షమును నడుపుతూ, దాని ఆదర్శములు, ఆశయములు, విధానము అభ్యుదయపథములలో పెట్టుటకు ఆయన అప్పటినుండి అవిచ్ఛిన్నంగా, నిరంతరం సేవ చేస్తున్నాడు. మూడవది: ఆయన జాతీయనాయకుడు. తన దేశంలోను, దాని మహోజ్వల భవిష్యత్తులోను ఆయనకు అచంచల విశ్వాసమున్నది. 1940 వ సం.లో ఆయన ప్రారంభించిన "అది చేసి తీరుదాం" అనే నినాదము, వ్యంగ్యచిత్రకారులు విరగబడి చిత్రించే ఆయన వుంగరాలజుట్టు—అన్నీ కలిసి ఆయనకు తన దేశప్రజల హృదయాలలో ఒక విశిష్టస్థానం సంపాదించిపెట్టినవి. ఈ రోజు, బ్రిటిష్ పార్లమెంటులో కార్మికపక్షానికి సుస్పష్టమైన సంఖ్యాబలం లభించిన ప్రథమ పర్యాయం ఏర్పడ్డ కార్మిక మంత్రివర్గంలో ఆయన లార్డ్ ప్రెసిడెంట్, కామన్సు సభా నాయకుడుగా వ్యవహరిస్తూ, బ్రిటిష్ రాజకీయవేత్తలలో అగ్రశ్రేణిలో నొకడై, తన కర్తవ్యమును నెరవేరుస్తున్నాడు.

హెర్బర్టు మారిసన్ లండన్ శివారైన బ్రిక్స్టన్‌లో 1888 వ సం. జనవరి మూడవ తేదీన జన్మించాడు. ఆయన తండ్రి లండన్‌లో ఒక పోలీసుగా పనిచేస్తుండేవాడు. మారిసన్ తన 14 వ ఏటనే పాఠశాలకు స్వస్తిచెప్పి, ఒక ఆఫీసులో, ఉద్యోగులముఖ్య కాగితాలు మోస్తూ, ఫలాహారాలు తెస్తూవుండే కుర్రాడుగా పనిలో ప్రవేశించాడు. తరువాత కొంతకాలానికి, ఒక కొట్టులో వస్తువు లందించేవాడుగా కుదిరాడు. మరికొంత కాలానికి ఒక సారా తయారుచేసే ఫ్యాక్టరీలో టెలిఫోన్ దగ్గర వుండే కుర్రాడుగా పని సంపాదించాడు. అయితే, అప్పటికే ఆయనకు రాజకీయాలలో అభిరుచి మెండైపోయినది. తాను స్థానికస్వపరిపాలనను గురించి ఎట్లా చదువుకున్నదీ, మ్యునిసిపల్ ఎన్నికలలో ఏవిధంగా సహాయపడినదో, "మూడేండ్లపాటు లాంబెత్ టౌన్‌హాలులో మ్యునిసిపల్ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నప్పుడు అక్కడ బెంచీల వెనకాల కూర్చుని, కార్యక్రమం జాగ్రత్తగా పరిశీలిస్తూండే"వాడో, ఆయన అప్పుడప్పుడు చెపుతుంటాడు.

ఆయన స్వతంత్ర కార్మిక పక్షంలో చేరి బహిరంగ స్థలాలలోను, వీధి మలుపులలోను జరిగే సభలలో ఉపన్యసిస్తూ, ఆ సమావేశాలకు హాజరయ్యే వారు చేసే అపహాస్యాలను, అల్లరి కూతలను భరిస్తూ, జవాబిస్తూ, ఆనందించటం అలవరచుకున్నాడు. క్రమేణా వ్యాసాలు వ్రాయడంకూడా ప్రారంభించి, 1918 వ సం.లో కార్మికపక్ష పత్రికయగు "డైలీ సిటిజన్" పత్రికలో ప్రచురణశాఖలో సహాయోద్యోగిగా చేరాడు. తరువాత రెండేండ్లకు, అప్పుడే ప్రారంభింపబడిన కార్మిక పక్షం లండన్ శాఖకు తీరికకాలంలో పనిచేసే కార్యదర్శిగా వారానికి 1 పౌను జీతంచొప్పున పనిచేయుటం ప్రారంభించి 1919 వ సం. లో, తన 31 వ సం. లో ఆశాఖకు కార్యదర్శిగా నియమింపబడి, ఆ హోదాలో 1340 వ సం. వరకు పనిచేస్తూ వచ్చాడు.

కార్మిక పక్షం లండన్ శాఖకు కార్యదర్శిత్వము అంగీకరించినప్పటినుండి, స్థానిక స్వపరిపాలనా రంగములోను, జాతీయ రాజకీయ రంగములోను ఆయన నిరంతర కృషి, పురోభివృద్ధి ప్రారంభమైన దని చెప్పవచ్చును. 1920 వ సం. లో ఆయన హాక్నీకి మేయరుగా ఎన్నికయ్యెను. రెండేండ్ల తరువాత లండన్ మ్యునిసిపల్ కౌన్సిల్‌కు తూర్పువూల్‌విచ్ డివిజన్ నుండి కౌన్సిలర్‌గా ఎన్నుకోబడి, ఆ హోదాలో 1931 వ సం. లండన్ నగర 'ఆల్డర్‌మన్' గాను, 1934 వ సంవత్సరం ఎన్నికల తర్వాత లండన్ మ్యునిసిపల్ కౌన్సిల్‌లో కార్మిక పక్షం మెజారిటీ సంపాదించినతరువాత మ్యునిసిపల్ కౌన్సిలుసభకు నాయకుడుగాను మారిసన్ ఎన్నికయ్యెను. ఆయన నాయకత్వము వహించి ఆ దినములలో లండన్ పరిపాలనలో గొప్ప అభివృద్ధికరమగు మార్పులు జరిగినవి. లండన్ పట్టణంలోని న్యూవాటర్లూ వంతెన ఆయన కృషిఫలితమే!

1923 వ సం॥ లో దక్షిణహాక్నీ నియోజకవర్గమునుండి మారిసన్ పార్లమెంటుకు సభ్యుడుగా ఎన్నుకోబడెను. ఈనియోజకవర్గమునకు 1923-24, 1929—31, 1935-45 సం. ల మధ్య పార్లమెంటులో ఆయనయే ప్రతినిధిగా వుండెడివాడు. కాని 1924-29, 1931-35 సం. ల మధ్య ఈనియోజకవర్గములో జరిగిన ఎన్నికలలో ఓడిపోవుటచే, ఆయనకు పార్లమెంటులో సభ్యత్వము లేకపోయెను. 1945 వ సం. ఎన్నికలలో ఆయన తన అభ్యర్థిత్వమును దక్షిణహాక్నీ నుండి తూర్పు లూయీషాం కు మార్చుకొనెను. తూర్పులూయీషాంలో ఎక్కువగానున్న మధ్యతరగతి ప్రజలు కన్సర్వేటివ్ పక్షపాతులై వుండుటవలన కార్మికపక్షమువారికి విజయము కష్టసాధ్యమే కాని మారిసన్ తూర్పు లూయీషాం నియోజకవర్గ ఎన్నికలలో విజయము నొందెను. 1928-29 సం. లో కార్మికపక్ష జాతీయ కార్యవర్గమునకు మారిసన్ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడెను. 1929 వ సం. లో రాంసే మక్డొనాల్డు నాయకత్వమున కార్మిక ప్రభుత్వ మేర్పడినప్పుడు ఈయన రవాణా శాఖ మంత్రిగా ఎన్నుకొనబడెను. ఆ హోదాలో తాను పనిచేస్తున్నప్పుడే, లండన్ నగరంలోని బస్, ట్రాం, భూగర్భ రైల్వే సర్వీసులను ఐక్యపరచి, లండన్ ప్రయాణీకుల రవాణా సంస్థ అయిన ఒక ప్రత్యేకసంస్థను స్థాపించుటకు మారిసన్ ఒక ప్రణాళికను తయారుచేసెను.

1939 వ సం. లో యుద్ధం ప్రారంభమగునప్పటికే మారిసన్ బ్రిటిష్ కార్మికపక్షములో ఒక అగ్రనాయకుడుగాను, జాతీయరాజకీయవేత్తగాను పేరుగాంచియుండెను. ఆయన లండన్ మ్యునిసిపల్ కౌన్సిల్ నాయకుడుగా నున్నప్పుడే లండన్ పౌరరక్షణకు పథకము వేసి, అభివృద్ధిచేయ ప్రారంభించెను. అంతేగాక బడిపిల్లలను ఇతరసురక్షితప్రాంతములకు పంపివేయుటకు ఆరోగ్యశాఖమంత్రి అప్పుడే ప్రారంభించిన కార్యక్రమములో కూడ ఈయనఎక్కువ భారమువహించెను. 1940 వ సం॥ మేనెలలో విన్‌స్టన్ చర్చిల్ నాయకత్వమున యుద్ధకాలపు సంయుక్తమంత్రివర్గ మేర్పడినప్పుడు, మారిసన్ ఆమంత్రివర్గములో మొదట్లో సరఫరాలశాఖ మంత్రిగా చేర్చుకొనబడెను. తరువాత 1940 వ సం. అక్టోబరులో ఆయనదేశీయశాఖమంత్రియై, దేశ ఆంతరంగిక రక్షణకు బాధ్యతవహించెను. రెండేండ్లతరువాత క్రొత్తగా ఏర్పాటుచేయబడిన "యుద్ధమంత్రి వర్గము"లోకూడ ఆయనకు స్థానము లభ్యమయ్యెను.

"యుద్ధమంత్రివర్గము"లో పౌరరక్షక సంఘమునకు మారిసన్ అధ్యక్షుడుగా నియమితుడయ్యెను. తద్వారా, విమానదండయాత్ర జరుగుచున్నప్పుడు, జరిగిన తరువాతను పౌరులను రక్షించుటకు తగు ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత, అగ్నిమాపకదళములను సిద్ధముగా నుంచి, చురుకుగా పనిచేయించు బాధ్యత, తరువాత కొద్ది కాలమునకు, దక్షిణ బ్రిటన్‌లో రాకెట్లు, ఎగిరేబాంబులు ప్రయోగింప బడినప్పుడు వాటి బారినుండి ప్రజలను రక్షించుటకు తగు రక్షణ ఏర్పాట్లు గావించు బాధ్యతలు ఆయనపైబడెను. అంతేగాక, బ్రిటనులో పంచమాంగ దళము చొరకుండ రక్షించు బాధ్యతకూడ ఆయనపైననే యుండెను. శిక్షాస్మృతి సంస్కరణ, బాల నేరస్థుల పోషణ విధానమును మార్పుచేయుట, కార్మికులకు ప్రమాదములు సంభవించినప్పుడిచ్చు భరణము, ఎన్నికల విధానము సంస్కరణ మొదలగునవి ఆయన చేతుల మీదుగా, ఈ కాలంలోనే, నిర్వహింపబడెను. పారిశ్రామిక ప్రమాదముల భీమా నేర్పరుచుట కనువగు విధానమును సూచిస్తూ, పార్లమెంటు అనుమతి కొరకొక బిల్లును కూడా ఆయన తయారుచేసెను.

1945 వ సం. లో జరిగిన ఎన్నికలలో కార్మిక పక్షమునకు విజయములభించి, కార్మిక ప్రభుత్వ మేర్పడినప్పుడు మారిసన్ లార్డ్ ప్రెసిడెంట్ ఆఫ్ ది కౌన్సిల్‌గాను, కామన్సు సభా నాయకుడు గాను నియమింపబడెను. కార్మిక పక్షం చరిత్రలో మహత్తరమైన ఈ విజయమును సాధించుటకు విధానముల నేర్పరిచి, ఏర్పాట్లు జరిపిన వారిలో మారిసన్ ఒక ప్రముఖవ్యక్తిగా కృషిచేసెను. కార్మిక పక్ష విధానమును, ఆశయములను ప్రజల కెరుకపరుస్తూ ప్రచారము జరుపు సంఘమునకు, ఎన్నికల కాలములో, అధ్యక్షుడుగా వుండి, ప్రజలకు కార్మికపక్షము చేసిన విజ్ఞప్తిని 'భవిష్యత్తు నెదుర్కొందాం' అను నినాదం ద్వారా ప్రచారంచేసి, విజయానికి కారణ భూతుడైనది ఈయనయే.

పూర్వకాలంలో 'లార్డ్ ప్రెసిడెంట్ ఆఫ్ ది కౌన్సిల్' పదవికి పనిపాటలేకుండావుండి అప్పుడప్పుడు ఏదో ఒక పెద్దపని తగులుతుండేది; కాని ఇప్పుడు ఆ పద్ధతి మానివేయబడినది. యుద్ధకాలంలో చర్చిల్ మంత్రివర్గంలో ఈ పదవిని సర్ జాన్ అండర్సన్ నిర్వహిస్తున్నప్పుడు కేంద్ర ప్లానింగ్ శాఖను, దేశీయ వ్యవహారములలో ఆర్థికశాఖను ఆయన నిర్వహిస్తూండేవాడు. ఈ పద్ధతినే అట్లీ శాంతికాలమునకు తగినట్లుగా మార్పుచేసినాడు. మారిసన్ ఇప్పుడు జాతీయ ఆర్థికాభివృద్ధిశాఖకు మంత్రిగాను కేంద్ర అభివృద్ధిశాఖ సిబ్బంది కార్యక్రమమునకు బాధ్యతవహించినవాడుగాను వ్యవహరిస్తున్నాడు. ఇటువంటి కేంద్ర అభివృద్ధిశాఖ అవసరమునుగురించి మారిసన్ తాను 1933 వ సం.లో ప్రచురించిన "ప్రభుత్వ పరిశ్రమలు—రవాణా" అను పుస్తకములో స్పష్టముగా నిరూపించియున్నాడు. ప్రధానమంత్రి ఆధ్వర్యమున, లార్డ్ ప్రెసిడెంట్ దేశీయ శాసనముల కార్యక్రమము, శాసనముల రచనావిధానములపైకూడ యాజమాన్యము జరుపుచుండును. మంత్రి హోదాలో నిర్వహించబడుచున్న ఈ శాఖలు గాక, పారిశ్రామిక, శాస్త్రపరిశోధనశాఖను, వార్తాప్రచారక సంస్థనుకూడా ఆయనే నిర్వహిస్తున్నాడు. దేశములోను, విదేశములలోను ప్రభుత్వ ప్రచారకసంస్థశాఖలు ఏవిధముగా పనిచేస్తున్నవో పరిశీలించుచు, వాటికి యాజమాన్యము వహిస్తున్న సంఘముల కన్నింటికి ఆయనయే అధ్యక్షుడు. రేడియో ప్రసారమునకు పోస్టుమాస్టరుతోపాటు ఆయనకూడ బాధ్యత వహిస్తాడు. కామన్సు సభానాయకుడుగా కామన్స సభా కార్యక్రమమును ఆయనయే నిర్ణయించును.

1945-వ సం. ఆగస్టునెలలో ప్రధాని అట్లీ పోట్స్‌డాం సమావేశమునకు వెళ్ళినప్పుడును, 1945-వ సం. నవంబరునెలలో అట్లీ వాషింగ్‌టన్ వెళ్ళినప్పుడును ఆయన స్థానే మారిసన్ ప్రధానిగా వ్యవహరించినాడు. 1946-వ సం. మే నెలలో, ప్రపంచ ఆహారపరిస్థితిని గురించి ట్రూమన్ అధ్యక్షునితో చర్చించుటకు మారిసన్ స్వయముగా వాషింగ్‌టన్ వెళ్ళివచ్చెను. 1945-వ సం॥లో ఇంత బాధ్యత పైనబడినందువలన, గత్యంతరములేక ఆయన లండన్ మ్యునిసిపల్ కౌన్సిల్ వ్యవహారములనుండి పూర్తిగా వైదొలగెను. ఇంకొక నాలుగేండ్లపాటు, నిర్వహించుటకు అవకాశమున్న 'ఆల్డర్‌మన్' పదవికికూడా ఆయన రాజీనామా నిచ్చెను.

మారిసన్ మొత్తము మూడుపుస్తకములు మాత్రమే రచింపగల్గినాడు. అందు మొదటిది, పైనచెప్పబడిన "ప్రభుత్వపరిశ్రమలు-రవాణా" అనునది. "విస్తృత లండన్‌నగర పరిపాలన" అను స్థానిక స్వపరిపాలనను గురించిన పుస్తకమును 1935-వ సం॥లో తాను లండన్ మ్యునిసిపల్ కౌన్సిల్ నాయకుడుగా నున్నప్పుడు ఆయన రచించెను. ఆయన యుద్ధకాలపు ఉపన్యాసములన్నియు సంపుటీకరించి 1943-వ సం॥లో "భవిష్యత్తు" అనుపుస్తకమొకటి ప్రచురింపబడెను.

1947 వ సం. లో మార్గేట్‌లో కార్మికపక్ష సమావేశం జరుగకమునుపే ఆయన వ్రాసిన ఒకవ్యాసాన్నిబట్టి, ఈనాటిబ్రిటిష్ రాజకీయాల పట్ల ఆయన భావము లెట్టివో తెల్లమగుచున్నది. "ప్రజాస్వామ్యబాధ్యతను దేశములోని అన్ని వర్గముల ప్రజలు గుర్తించి, అంగీకరించటం ఇప్పుడే ప్రారంభమౌతున్నది. దేశసౌభాగ్యములో వీలైనంత ఎక్కువభాగము తాను పొందుటకుగాక, దేశసౌభాగ్యము వృద్ధిచేయుటకు కృషిచేయుటయే తన కర్తవ్యమని ప్రతివ్యక్తి అనుదినము అనుభవమువలన గ్రహించుచున్నాడు. ప్రజాస్వామ్య సోషలిజమునకు అదే ప్రాథమిక సూత్రము. ఆధోరణిలోనే ఆలోచించుటకు, పనిచేయుటకు మనము పూచీవహించవలెను. మన మేకార్యమొనరించుచున్నప్పటికీ, దేశ సౌభాగ్యాభివృద్ధిని మన దృష్టియందుంచుకొనవలెను. మన వ్యక్తిగత అభ్యున్నతి మన దేశ అభ్యున్నతిలోనే ఇమిడియున్నది. ఈబాధ్యతను మన మందరము పంచుకుని నిర్వహిస్తూ, ప్రజాస్వామ్యపద్ధతులద్వారా, ఈప్రపంచములో మనకు సముచితమైన ఉన్నత స్థానము నందుకోవలెను" అని ఆయన ఆవ్యాసములో వ్రాసెను.

అంతర్జాతీయ రాజకీయములను గురించి ఆయన ఇట్లనెను. "ప్రపంచములో, రాజకీయముగా, యుద్ధాభావము వలన ఏర్పడిన శాంతిని గాక, ఆర్థికముగా, వెనుకబడి యున్న జాతుల పురోభివృద్ధికి, ప్రపంచరాజ్యముల సహకారము ద్వారా ప్రజల జీవనప్రమాణము నభివృద్ధి పరచుటకు, ప్రపంచ సౌభాగ్యము నభివృద్ధి పరచి, పురోగమన పథముపై పెట్టుటకు, ప్రపంచ ప్రజలందరికి ఆర్థిక అభయమిచ్చుటకు తగినట్టి శాంతిని స్థాపించుటకు దోహదము చేయుటయే మన విదేశాంగ విధానము."

భారత రాజకీయాలు :

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చలు తిరిగి ప్రారంభమైనవి. భద్రతామండలి అధ్యక్షుడు, చైనాప్రతినిధి డా. ట్సియాంగ్, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై ఒకనూతన



భారత ప్రధాని నెహ్రూ

తీర్మానమును భద్రతామండలిలో ప్రతిపాదించాడు. భద్రతామండలి చర్చలు వాయిదాపడిన నెలరోజులును ఈయన కాశ్మీర్ విషయమై సభ్యులతో చర్చలు జరుపుచునేయున్నాడు. భారత, పాకిస్థాన్ ప్రభుత్వముల ప్రతినిధులు లేక్‌సక్సెస్ వెళ్ళినతరువాత, వారి ప్రభుత్వములు సూచించిన నూతన విధానములను గురించి కూడ ఆయన వారితో చర్చించెను. ఈవిధముగా భద్రతామండలి సభ్యులందరియొక్కయు, వివాదములోనున్న ఉభయపక్షముల యొక్కయు అభిప్రాయములను సేకరించి, సంపుటీకరించి, అన్నిపక్షములకు అంగీకారయోగ్యము, ఆచరణయోగ్యము, గౌరవప్రదముగా నుండునని తనకు తట్టిన విధానమును సూచిస్తూ డా. ట్సియాంగ్ ఈ తీర్మానమును తయారుచేసినాడు.

కాశ్మీర్‌పై దండెత్తి వస్తున్న దుండగులను పాకిస్థాన్ వెంటనే అరికట్టవలెననీ, శాంతియుత వాతావరణ మేర్పడగానే భారతప్రభుత్వం తన సేనలలో కొంత భాగము నుపసంహరింపవలెననీ, ఆగస్టు 15వ తేదీతర్వాత కాశ్మీర్‌నుండి వెళ్ళిపోయినవారందరు తిరిగి వచ్చుటకు, ఆ తేదీతర్వాత కాశ్మీర్ ప్రవేశించిన వారందరూ సంస్థానము వెలుపలికి వెళ్ళిపోవుటకు ఏర్పాటు చేసి, భద్రతామండలిసంఘం పర్యవేక్షణక్రింద ప్లెబిసైట్ జరిపించవలెనని ఈ తీర్మానము సూచించుచున్నది. ప్లెబిసైట్ జరుపునప్పుడు షేక్‌అబ్దుల్లా ప్రభుత్వమే అధికారములో నుండునుగాని, ఇతరపక్షముల ప్రతినిధులనుకూడ తన ప్రభుత్వములో చేర్చుకొనవలసినదని భారతప్రభుత్వము ఆయనకు సలహా నివ్వవలెను. ఇంత స్వేచ్ఛాయుతముగా ప్లెబిసైట్ జరిగినతర్వాత, ఆ ప్లెబిసైట్, తమ ఉద్దేశ్యములో, స్వేచ్ఛాయుతముగా జరిగినదో లేదో, భద్రతామండలి సంఘసభ్యులు భద్రతామండలికి నివేదింతురు.

ఈ తీర్మానము భారత ప్రభుత్వమునకు చాలవరకు అంగీకారయోగ్యముగానే యున్నది. కాశ్మీర్ సమస్యను సత్వరమే పరిష్కరించుటకు భారత ప్రభుత్వము ఇప్పటికే ఎంతో సౌహార్దభావము జూపి, రాజీకి వచ్చుటకు తన సంసిద్ధతను సూచించినది. పాకిస్థాన్ ప్రతినిధి మాత్రము పరిష్కారము తాము వాంఛించుచున్న విధముగానే జరిగితీరవలెనని పట్టుబట్టుచున్నాడు. రాజీ జరుగుటకు, పాకిస్థాన్ ప్రతినిధి సూచించిన మార్గము నంగీకరించుటకన్న ఇండియాకు, ఇంతవరకు, గత్యంతరము లేకపోయినది. భద్రతామండలి పెద్దలు కూడ ఇంతవరకు పాకిస్థాన్ పక్షాననే పక్షపాతము వహించియుండిరి. ఇప్పుడు ఆ వైఖరి కొంచెము మారినది. చైనాప్రతినిధి తయారుచేసిన తీర్మానము భారతదేశమునకు యథాతథముగాఅంగీకారయోగ్యము కానప్పటికీ, మొత్తముమీద ఫరవాలేదనిపిస్తున్నది. కాని పాకిస్థాన్ ప్రతినిధి వైఖరి కేవలము విపరీతముగా నున్నది. భద్రతామండలి తీర్మానము ఉభయపక్షముల వాదములకు మధ్యమార్గము ననుసరించి, రాజీధోరణిలో నుండుటవలన ఆ తీర్మానమాయనకు అంగీకారయోగ్యముగా లేదు. కాని ఈ తీర్మానము భద్రతామండలి సభ్యులందరిని సంప్రదించి తయారుచేయబడియుండుటచే, సభ్యుల ఆమోదము పొందవచ్చును. పాకిస్థాన్‌కూడా తన వైఖరిని కొంతవరకు మార్చుకుని సమరసవిధానము ననుసరించి, ఈ రాజీతీర్మానము నంగీకరించుట ఉభయులకు మంచిది.

భారతదేశ ఆహారపరిస్థితిని, కార్మికవిధానాన్ని

సోషలిస్టుల నిర్ణయం

కాంగ్రెసునుండి వైదొలగుటకు సోషలిస్టులు నిర్ణయించినారు. నాసిక్‌లో సమావేశమైన సోషలిస్టుపార్టీ సర్వసభ్య సమావేశములో, కాంగ్రెసునుండి సోషలిస్టులు వైదొలగవలెనను తీర్మానము ఆచార్యనరేంద్రదేవ్ ప్రతిపాదించి, అచ్యుతపట్వర్ధన్ బలపరచగా, సభ్యులచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. ఇట్టి నిర్ణయము జరుగునని ఇదివర కెన్నాళ్ళనుండియో భావించుచునేయున్నాము. కాంగ్రెస్ సంస్థ ఏర్పరచిన నూతన నిబంధనావళి ప్రకారం కాంగ్రెస్‌లో ఇతరపార్టీలుండుటకు అవకాశము లేక, కాంగ్రెస్‌కూడ ఒక పక్షముగా తయా



భద్రతామండలిలో భారతప్రతినిధి అయ్యంగారు

రైనదనుట మాట వాస్తవమే. కాని కాంగ్రెస్ కేవలము ధనికవాదుల సంస్థయని ఆరోపించుటకు మాత్రము అవకాశములేదు. కాంగ్రెస్ ఆర్థికాశయములు ఆచరణలో ఎంతవరకు అమలుజరుగగలవో ఇప్పుడు చెప్పలేము. కాంగ్రెస్ ఆర్థికాశయములు సక్రమముగా అమలుజరిగినచో, సోషలిస్టులు స్థాపించదలచుచున్న వ్యవస్థకు, కాంగ్రెస్ స్థాపింపనున్న వ్యవస్థకు ఎంతో భేదముండదు. అప్పుడు సోషలిస్టుపార్టీ అనునది వేరొకటియుండుట అనవసరము. అట్లుగాక, కాంగ్రెస్‌లో ధనికవాదుల పలుకుబడి ప్రబలిపోయినచో సోషలిస్టులు అప్పుడుచేసిన నిర్ణయము సమంజసమే అని చెప్పవలసివచ్చును.

కాంగ్రెస్ ఒక రాజకీయ పక్షముగా తయారై ప్రభుత్వమును నడుపుచున్నపుడు, ప్రజాస్వామ్యపద్ధతులు సక్రమముగా అమలుజరుగుచున్నట్లు చూచుటకైన, ఒక ప్రతికూలపక్షము శాసనసభలో ఉండవలసినదే. అట్టి ప్రతికూలపక్షము ప్రజలలో బాగా పాతుకొనిపోయివుండి, అవసరమైనచో, అవకాశము లభించినచో ప్రభుత్వభారము తానే వహించుటకు సిద్ధముగా నుండవలెను. ఈనాడు సోషలిస్టుపార్టీ ఇంత బలవత్తరముగా లేదు. దేశములో అన్నిప్రాంతములలోను సోషలిస్టుపార్టీ శాఖలుకూడ లేవు. శాసనసభలలో వీరికి సభ్యత్వములేదు. కాబట్టి సక్రమముగా పనిచేయు ప్రతికూలపక్షముగా తయారగుటకు సోషలిస్టుపార్టీకి కొంతకాలము పట్టును. పార్టీయంత్రమును నిర్మించుకొని, పార్టీను సభ్యులలో క్రమశిక్షణను నెలకొల్పి, పార్టీ ప్రజలలో వ్యాపించునట్లుచేయుట సోషలిస్టుల ప్రథమకర్తవ్యములై వున్నవి.

భారతప్రభుత్వ కార్మికవిధానము

భారతప్రభుత్వ కార్మికవిధానమును వివరిస్తూ కార్మికశాఖమంత్రి శ్రీ జగజీవనరామ్‌గారు ఒక ముఖ్యప్రకటన చేశారు. ఆసియాఖండంలో భారతదేశమే కార్మికాభ్యున్నతి కార్యక్రమములో ముందంజ వేసినదనుట నిస్సందేహమే యైనను అందు గర్వించదగినదేమీ లేదు ఆసియాఖండంలోని మూడు ముఖ్యరాజ్యాలలో, చైనా అంతర్యుద్ధములో చిక్కుకొని యుండుటవలననూ, జపాన్ యుద్ధములో ఓడిపోయి, విదేశఆక్రమ



కాశ్మీర్ ప్రధాని అబ్దుల్లా

ణలో ఉండుటవలననూ కార్మికాభ్యున్నతికి ఏమాత్రము కృషిచేయుటకు ఆదేశముల ప్రభుత్వములకు అవకాశము లేకున్నది. అందువలన మూడవదగు భారతదేశము అన్నిటికన్న మిన్నయైనది.

భారతప్రభుత్వ కార్మికవిధానములో ముఖ్యమైనది కార్మికుల-యజమానుల తగాదాలను శాంతియుతముగా పరిష్కరించుటకుప్రభుత్వము చేసిన ఏర్పాటులే. కాని ఈ ఏర్పాట్లు ఏమంత



సోషలిస్టునాయకుడు నరేంద్రదేవ్

జయప్రదముగా అమలుజరుగుటలేదని మంత్రిగారే అంగీకరించిరి. 1946-వ సం. సమ్మెలమూలమున నష్టమైన పని రోజులు 40 లక్షల 50 వేలు; 1947-వ సం॥లో ఈసంఖ్య 1 కోటి 58 లక్షలకు పెరిగినది. అంటే, 1946-వ సం॥లో 1947-వ సం॥లో సమ్మెలు దాదాపు నాలుగురెట్లు వృద్ధిపొందిన వన్నమాట. కాబట్టి తగవుల పరిష్కారమునకు ప్రభుత్వము చేసిన ఏర్పాట్లు ఏమాత్రము జయప్రదముగా జరుగలేదని తేలుచున్నది. ఈమధ్య జరిగిన త్రైపాక్షిక సమావేశములో మూడేండ్లపాటు సమ్మెలు లేకుండా పరిశ్రమలను నడుపుటకు యజమానుల, కార్మికుల ప్రతినిధులు అంగీకరించిరి. కాని ఈ సమావేశమునకు హాజరైన పెద్దలు తమ వ్యక్తిగత హోదాలో మాత్రమే హాజరైయుండుటవలన ఆ నిర్ణయము యజమానులుగాని, కార్మికులుగాని విధిగా అంగీకరించి తీరవలసిన




సోషలిస్టుపార్టీ కార్యదర్శి జయప్రకాశ్

బాధ్యత లేక, ఆ నిర్ణయము జరిగిన తరువాతనే సమ్మెలు ఎక్కువగా జరుగుటకు కారణమైనది.

మనదేశములోని 60, 70 లక్షల పారిశ్రామిక కార్మికులను గురించిన పూర్తి వివరములే ప్రభుత్వమునకు తెలియవు. కాబట్టి నిరుద్యోగభీమా, ఆరోగ్యభీమా మొదలగు అభివృద్ధి సౌకర్యములకు వెంటనే పూనుకొనుటకు అవకాశము లేకపోవుచున్నది. అందువలన ముందుగా దేశమంతట ఉద్యోగనిర్ణయ, సలహా ఆఫీసులు స్థాపించి, వానిద్వారా అవుసరమగు వివరములను సేకరించి, కార్మికాభ్యున్నతికర శాసనములు చేయుటకు పూనుకొనవలసివస్తున్నది. ఇట్టి ప్రయాసకోర్చియైనను, కార్మికాభ్యున్నతి శాసనములను అమలుజరుపుటకు తగు వాతావరణమును వెంటనే నెలకొల్పుటకు పూనుకున్నందుకు కార్మికమంత్రి జగజీవన్‌రామ్‌గారు అభినందనీయులు.

పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులసంఖ్య వ్యవసాయకార్మికులసంఖ్యతో పోల్చి చూచినచో బహుస్వల్పము. మనదేశములో వ్యవసాయకార్మికులు ఎంతమంది యున్నదీ లెక్కసరిగా తెలియదుగాని వీరిసంఖ్య దాదాపు 6,7 కోట్లు వుండవచ్చునని అంచనా వేయబడినది. వీరందరు కూలీలుగానే జీవించుటలేదు చాలమందికి కొద్దిమాత్రము భూవసతికూడ యుండును. కాని వారి భూమిపై వచ్చు ఆదాయము కుటుంబపోషణకు సరిపోదు కాబట్టి అప్పుడప్పుడు వారు పెద్దరైతులకు కూలికి వెళ్ళెదరు. గ్రామములలోనే వుండి, ఇతరవృత్తుల ననుసరించుచు, వ్యవసాయము ఎద్దడిగా జరుగుచున్న కాలములో కొన్నిరోజులు కూలి చేసి, తరువాత తిరిగి తమ స్వవృత్తిలో ప్రవేశించు కార్మికులింకొక తరగతివారు కూడ విశేషముగా నున్నారు. అట్లుగాక, సంవత్సరము పొడుగునను ఒకే రైతువద్ద కూలికి యుండుటకు ఒప్పుకొను 'పాలేరు' తరగతి వ్యవసాయకూలీలు మరికొందరున్నారు. ఇట్టి కూలీ లందరు తమజీవితము



కార్మికశాఖమంత్రి జగజీవనరామ్

భద్రతామండలి నూతన తీర్మానం

వివరిస్తూ మంత్రుల ప్రకటనలు



భారత ఆహారశాఖమంత్రి
జయరాందాస్

నిర్భయముగా గడుపుకొనవచ్చునని ధైర్యము నొందుటకు తగు ఏర్పాట్లు చేయుటకు కొన్నిదశాబ్దములు పట్టును. కాబట్టి భారతదేశము కార్మికాభ్యున్నతి పథములో ఎంతో పురోగమించ లేదని తెలుస్తున్నది. అయినప్పటికీ, ఇప్పుడే ఏర్పడిన మన స్వతంత్రప్రభుత్వము తన కార్మిక విధానమును సరియైన మార్గమున నిర్ణయించుకొని, వీలైనంతత్వరగా పురోగమించుటకు కృతసిక్పయమైయుండట మెుక్కటే ముదావహమైన విషయము. ఈ విషయములో మన ప్రభుత్వము ఆసియాఖండంలోని ఇతర రాజ్యము లన్నిటి కన్నముందంజ వేసియున్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

మనదేశ ఆహారపరిస్థితి

మనదేశ ఆహారపరిస్థితినిగూర్చి ఆహారశాఖ మంత్రి శ్రీ జైరాందాస్ దౌలత్‌గారు చేసిన ప్రకటన క్షామము వచ్చునేమోయని భయపడుచున్న మన రాష్ట్రప్రజలకు చాల ఆనందదాయకమైనది. మన రాష్ట్రంలో, దక్షిణప్రాంతంలో వర్షాలు సకాలంలో కురవకపోవటంవలన ఈ సంవత్సరం ఆహారంకొరత దాదాపు 11 లక్షల టన్నులవరకు వుండునని ఈమధ్యనే అంచనా వేయబడినది. ఇప్పటి పరిస్థితిని మనరాష్ట్రపు కొరత ఇంత పెద్దమొత్తము వుండదనీ, ఇతర రాష్ట్రములు ఇదివరకు ఆశించినంతకన్న ఎక్కువగానే మనకు సహాయపడగల్గుననీ భావించుటకు వీలగుచున్నది. అస్సాంనుండి రావలసిన అదనపు ధాన్యం యిప్పుడే వస్తున్నది. కొరతరాష్ట్రమైపోవునని భయపడిన తూర్పుపంజాబ్‌లో పంటలు బాగా పండి, ఆరాష్ట్రము ఇతర రాష్ట్రములకు ఎగుమతిచేయుటకు అవకాశమిచ్చినది. ఒరిస్సా, సి. పి. రాష్ట్రములు తామిదివరకు వాగ్దానం చేసినంతకన్న ఎక్కువ మొత్తములను ఇతర రాష్ట్రములకు పంపగల్గునట్లు తెలియజేసినవి. యు. పి. రాష్ట్రముకూడ తన కొరత మొత్తము చాలవరకు తగ్గించుకున్నది. ఈవిధముగా వివిధరాష్ట్రములలోను ఆహారపరిస్థితి అనుకూలముగా పరిణమించినది. అందువలన కొరత ప్రాంతములగు మద్రాసు, బొంబాయి రాష్ట్రములకు దక్షిణసంస్థానములకు అదనముగా ధాన్యమును పంపుటకు వీలైనది.


దేశములో పరిస్థితి ఈ విధముగా చక్కబడుటయేగాక, విదేశములనుండి దిగుమతుల పరిస్థితికూడ చాల అనుకూలముగా నున్నది. బర్మా, సయాముల నుండి 4 లక్షల టన్నులు బియ్యం ఈ అర్ధసంవత్సరంలో దిగుమతియగును. ఆస్ట్రేలియాలోను, ఈజిప్టులోను గోధుమలు కొనుటకు ప్రత్యేక ఒడంబడికలు చేసికొనబడినవి. అంతర్జాతీయ గోధుమ సరఫరాసంఘం మనదేశమునకు



పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీ

సం.నకు ఏడున్నరలక్షల టన్నుల గోధుమలు సరఫరాచేయుటకు అంగీకరించినది. గోధుమల ధరకూడా పెరుగుట మాని తగ్గుట ప్రారంభించినది. అందువలన దేశఆహారపరిస్థితి రెండు విధముల అనుకూలమై, భారత ప్రభుత్వము అనుభవిస్తున్న వ్యధను తొలగించినది.

కొరతరాష్ట్రమగు మద్రాసు రాష్ట్రమునకు తామన్నివిధముల సహాయపడెదమని ఆహారశాఖమంత్రిగారు వాగ్దానము చేసినారు



భారతకాందిశీక మంత్రి నియోగి

ఈ మూడునెలల కాలములో మన రాష్ట్రమునకు ఇచ్చుటకు కేటాయించబడిన 92 వేల టన్నుల ధాన్యముగాక, అదనముగా 99 వేల టన్నుల ధాన్యమును సరఫరాచేయుటకు నిర్ణయించినారు. ఆహారధాన్యము కొరతవలన ధరలు పెరిగిపోవునని, క్షామము సంభవించునని ప్రజలు భయపడకుండ, ధైర్యముగా నుండుటకుగాను మన రాష్ట్రములోనే ధాన్యమును నిలవచేసియుంచవలెనని నిర్ణయించినారు. ధాన్యపు నిలువలు వున్నవని తెలిసినప్పుడు ప్రజలు భీతిజెందుటకు అవకాశముండదుకదా!

ఈ సంవత్సరమునకు ఆహారక్లిష్టత ఈ విధముగా తొలగింపబడినను, ఆహారకొరత యనునది ఏర్పడకుండజేయుటయే ముఖ్యమని భారత ప్రభుత్వము గుర్తించినది. ఆహారోత్పత్తిని వీలైనంత త్వరలో వృద్ధిచేసినగాని మనదేశ ఆహారసమస్య సక్రమముగా పరిష్కరింబడినట్లు భావించలేము. ఇంతవరకు ఈ విషయములో కేంద్రప్రభుత్వము మాత్రమే కొంచెము శ్రద్ధగా పనిచేస్తున్నది. కాని కార్యభారమంతయు వహించవలసిన రాష్ట్రప్రభుత్వములు చురుకుగా పనిచేయుటలేదు. అదియుగాక, అధికాహారోత్పత్తివిధానములను ఏరాష్ట్రమునకు ఆరాష్ట్రము నిర్ణయించుకొనుటకన్న, దేశమునకంతటికి కేంద్రప్రభుత్వమే నిర్ణయించి, రాష్ట్రప్రభుత్వముల ద్వారా అమలుజరుపుట మంచిది. ఇందుకు తగు అధికారమును కేంద్రప్రభుత్వమున కివ్వవలెనని జయరాందాస్ దౌలత్‌రాంగారు శాసనసభను కోరిరి. అధికాహారోత్పత్తివిధానములను, వ్యవసాయాభివృద్ధివిధానములను సూచించుటకు ఒక వ్యవసాయాభివృద్ధిసంఘము త్వరలోనే నియమింపబడుననియు, ఈసంఘ సూచనల ప్రకారము అభివృద్ధి త్వరలో నెజరుపబడుననియు మంత్రిగారు ప్రకటించిరి. ఇట్టి సంఘము ప్రస్తుత పరిస్థితులలో ఎంతేని అవుసరము. నష్టదాయకమైన వృత్తిగానున్న వ్యవసాయమును లాభసాటియగు వృత్తిగామార్చుటకు మన ప్రజాప్రభుత్వములు కృషిచేయనున్న ఈరోజులలో, గతములో మన వ్యవసాయవిధానములలోని లోటుపాట్లను లెక్కించుకుని, వానిని సరిచేసుకొను




పాకిస్థాన్ కాందిశీకమంత్రి గజ్నఫరాలీ

మార్గముల నన్వేషించుకొని, భవిష్యత్తులో జరుగవలసిన అభివృద్ధిని, అందుకు అనుసరణీయములైన విధానములను నిర్ణయించుకుని మన కార్యక్రమమును ప్రారంభించుట సబబు, సమంజసము. ఈసంఘము తన కృషిని వీలైనంత త్వరలో ముగించుటయేగాక, దేశకాలపరిస్థితులను మనస్సునందుంచుకొని ఆచరణయోగ్యములైన విధానములను సూచించి వ్యవసాయాభ్యున్నతికి తోడ్పడవలెను.

ఇండియా - పాకిస్థానుల సంబంధాలు

దేశవిభజన, జనాభామార్పిడులతో ప్రారంభమై, కాశ్మీర్ సమస్యతో పూర్తిగా చెడిసిపోయిన ఇండియా-పాకిస్థానుల సంబంధాలు, క్రమేణా చక్కబడగల అవకాశము ఇప్పుడిప్పుడే ఏర్పడుచున్నది. సంయుక్తరక్షణ సంఘము ఈ నెలాఖరుతో రద్దయిపోవును. ఈ సంఘముద్వారా పాకిస్థాన్ కొంత లాభము పొందుచున్నందువలన, దీనిని రద్దుచేయుట పాకిస్థానుకు ఇష్టములేకపోయినప్పటికీ, మొదటనే చేసుకున్న నిర్ణయమునకు కట్టుబడియుండవలసివచ్చినది. ఈ సంఘము నెరవేరుస్తున్న పనులను నిర్వహించుటకు ఇకముందు ఉభయ అధినివేశముల ప్రధానులు నెలకొక్కమారును, దక్షిణశాఖ కార్యదర్శులు, ఇతరులు అవుసరమైనప్పుడున్నూ సమావేశమగుచుందురు. సరిహద్దు గాంధీ బాద్‌షాఖాన్ పాకిస్థాన్ శాసనసభకు హాజరై తమపక్షము పాకిస్థానుకు విధేయతతో వర్తించుననీ, పాకిస్థానులో ప్రజాస్వామ్య పరిపాలన స్థాపించుటయే తమ ముఖ్యాశయమనీ,




పాకిస్థాన్ పాలకుడు జిన్నా

పఠాన్ స్థాన్ ఉద్యమం, పాకిస్థాన్‌లో పఠానులందరూ ఒకరాష్ట్రముగా ఏర్పరచబడవలెనని కోరుచున్నదనీ స్పష్టము చేసి, పాకిస్థానీలలో గల అపోహలను చాలవరకు తొలగించగలిగెను. సరిహద్దురాష్ట్ర మాజీప్రధాని ఖాన్‌సాహెబ్‌కూడ రాష్ట్రశాసనసభకు హాజరై ఇటువంటి భావములనే వెల్లడించెను. ఇందువలనకూడ పాకిస్థానీలకు భారతదేశము పట్లనున్న అనుమానము చాలవరకు తగ్గుటకు అవకాశమేర్పడినది.

భారతప్రభుత్వ కాందిశీకమంత్రి నియోగిగారు, పాకిస్థాన్ కాందిశీకమంత్రి గజ్నఫలాలీఖాన్‌గారు ఈమధ్య సమావేశమై, కాందిశీకులను గురించి అనేకవిషయములపై నిర్ణయములకురాగల్గిరి. ముస్లిమేతరులు పాకిస్థాన్ సేలమాలిగ కోలీలలో దాచుకున్న విలువగల సొమ్ములను తిరిగి వారికి యిప్పించుటను గూర్చియు, అపహృతలగు స్త్రీల ఉద్ధారణను గూర్చియు ఉభయులు ఒక నిర్ణయమునకు వచ్చి, ఆ నిర్ణయమును వెంటనే అమలు జరుపుటకు అంగీకరించిరి.

సంయుక్తరక్షణసంఘ సమావేశమునకు ఢిల్లీ వచ్చిన లియాకతాలీఖాన్, సర్దార్ అబ్దుల్‌ఖాన్ నిష్టార్‌గారలు గాంధీజీ నిర్యాణముచెందిన బిర్లాభవనమునకువచ్చి, ఆ ప్రదేశములను చూచి, గాంధీజీపట్ల తమ భక్తిశ్రద్ధలను వెల్లడించిరి. కాశ్మీర్ సమస్య ఐక్యరాజ్యసమితి భద్రతామండలి పరిష్కారమునకు వదలివేయబడినదికాబట్టి ఈ రెండు దేశములు ఇతోధికసామరస్యంతో వ్యవహరించగలవని ఆశించుటకు వీలగుచున్నది. ఐర్లండు విభజన తర్వాత, ఐర్లండు రెండుభాగములు ఎట్లు కలిసిమెలసియున్నవో అట్లే ఇండియా-పాకిస్థానులున్నూ ఇకముందైనా సౌభ్రాతృత్వముతో వ్యవహరించవలెను.



పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీ —

మనుచరిత్ర కావ్యరసతత్వచర్చ: ప్రవరుని పాత్రరసపోషణ

శ్రీ కొణిదెన బాల కృష్ణయ్య

శ్రీకృష్ణదేవరాయలవారి కోరిక ననుసరించి అల్లసాని పెద్దనార్యుడు "స్వారోచిష మనుసంభవ" మను మహాకావ్యమును రచించెను. దీనికి "మనుచరిత్రము" అను నామాంతరము గలిగి కీర్తి కెక్కి ఆంధ్రసాహిత్య సామ్రాజ్యమున వెల్లుబడియగుచున్నది. ఆంధ్ర పంచకావ్యముల నియ్యది "తొలుచూలు" అని మన పెద్దలు ఆరాధించి పఠన పాఠన క్రమమున వ్యాప్తికిందెచ్చి దీని దెలుగు సీమ నలుగడల ప్రకాశింపజేసిరి. తెలుగు జదువరులై, ఏమాత్రము భాషాజిజ్ఞాస కలిగి సాధన జేసినవారికైనను నీ కావ్యవిషయము క్రొత్తగ జెప్ప బనిలేదు. మనుచరిత్రము పెక్కురు విమర్శకులచే బరామర్శింపబడినది. కేవల పరామర్శముగాదు; ప్రత్యేకపరిశీలన మొనర్పబడినది. అనేకుల యెుక్కకుగూడ గతియైనది. కొందఱు పొగడిరి. కొందఱు దెగడిరి. ఈ కావ్యముపై వెలువడినన్ని రాద్ధాంతసిద్ధాంతములు తెలుగుబాసయందలి మఱియే కబ్బమునుగూర్చియు జూడము. ఆయా విమర్శనములతో నిట ప్రసక్తి లేదు. కావున ప్రస్తుతాంశమును జూతము. "మనుచరిత్రమున బ్రధానరస మెయ్యది" అను విషయము ప్రస్తుతాంశము.

ప్రబంధములకు "రసము" జీవభూతము. విభావానుభావ సాత్త్వికవ్యభిచారి సామగ్రిచే నుల్లసించి స్థాయీభావము కలుగుటయే రసమనియు, సజాతీయ విజాతీయానభిభూతమగుచు సంపూర్ణానుభవానందమును గూర్చునవస్థయే భావము యొక్క స్థాయిత్వమనియు నాలంకారికులు నిర్ణయించిరి. ఈ లక్షణముల నాధారముగ గొని ప్రకృత మనుచరిత్ర మహాకావ్యమున బ్రధానరసమెయ్యదియో, ఏరసమునకు స్థాయీభావము గూర్చుట ఆంధ్రకవితాపితామహుని హృదయమో, ఎట్టి పరమలక్ష్యమును దృక్పథమున బెట్టుకొని పెద్దన తన రచనావిధానమును సాగించి కృతకృత్యుడయ్యెనో, శక్తికొలది అన్వేషించి, ఒక నిర్ణయముగావించి, సహృదయులగు పెద్దలయెదుట బెట్టి, వారివలన యథార్థరసతత్వము నెఱుంగుటయే దీని పరమార్థము. అంతియకాని 'విన్నన్న చెప్పినదే వేద' మనుటకు గాదనిమనవి.

కృతిప్రారంభము

రాయలొకనాడు పేరోలగంబుననుండి పెద్దనార్యు నుద్దేశించి—

"సప్తసంతానములఁ బ్రశస్తిఁగాంచి
ఖిలము గాకుండునది కృతి"

"శిరీషకుసుమపేశలసుధామయోక్తుల మాకు
గృతి రచింపుము"

"హితుఁడవు, చతురవచోనిధివి,
ఆంధ్రకవితాపితామహుఁడవు"—

అనుచు గృతిప్రశంసయు, అభిలషితార్థమును, కవీశ్వరుని యోగ్యతను ముచ్చటించి పదపడి—

"మనువులలో స్వారోచిష
మనుసంభవ మరయ రససమంచిత కథలన్
వినఁ నింపు కలిధ్వంసక
మనఘ! భవచ్చతురరచన కనుకూలంబున్".

"కావున మార్కండేయపురాణోక్త ప్రకారంబునన్ జెప్పు మని కర్పూరతాంబూలంబు బెట్టినన్"

పెద్దన కవీంద్రునిచే మనుచరిత్రరచన యుపక్రమింపబడినది. "కవితాప్రావీణ్య ఫణీశు"డగు రాయలవాక్యములయందలి "1. రససమంచిత కథలు, 2. కలిధ్వంసకము, 3. మార్కండేయపురాణోక్తము" అనునవి ముఖ్యముగ గమనింపదగినవి.

"ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్" అను లాక్షణికోక్తి ననుసరించి పెద్దన కృత్యాదిపద్యము నీ క్రింద పొందుపరచినదానిని రచించెను:

"శ్రీవక్షోజకురంగనాభ మెదపైఁ
జెన్నొంద విశ్వంభరా
దేవిం దత్కమలాసమీపమునఁ బ్రీ
తిన్నిల్పినాఁడో యనం
గా వందారు సనందనాదినిజభ
క్తశ్రేణికిన్ దోఁచు రా
జీవాక్షుండు కృతార్థుఁ జేయు శుభదృ
ష్టిన్ గృష్ణరాయాధిపున్."

భక్తసంతతికి నిత్యధ్యేయవస్తువగు శ్రీమన్నారాయణుని దివ్యమంగళస్వరూప మిచట స్మరింపబడినది. అతని వక్షస్థలమున శ్రీ మహాలక్ష్మీదేవి యొక్క ఆలింగన సంబంధమగు కస్తూరీముద్ర ప్రకాశించుచున్నది. సర్వకాల సర్వావస్థలయందును భగవద్ధ్యానానందపరవశులై, తన్మూర్తి దర్శనమున జొక్కుచుండు భక్తమణులగు సనందనాదులు, ఆ కస్తూరిమచ్చను భూదేవినిగ భావన యొనర్చిరి. ఎందువలన ననగా:—విష్ణువు, నిత్యానపాయినియగు భార్యయైన లక్ష్మిని అనుగ్రహించి ఎదురు ఱొమ్మున ధరించి శ్రీనివాసుడయ్యెగదా! "అటుల నాతనికి గల యలవాటు చొప్పున నింకొకపత్నియగు భూదేవినిగూడ గరుణించి కమలాదేవి సమీపమున నిల్పెనేమో!"అని వారికి దోచుటవలన నదియే దానికి బ్రత్యుత్తరము. సనందనాదులు శుద్ధసత్వస్వరూపులు. వైరాగ్యధనులు, సర్వజ్ఞమూర్తులు. ఇటువంటివారు శృంగారకళావిన్యాసలాంఛనమై, జగత్పితయగు నారాయణదేవుని యురమున మెఱయుచున్న మృగమదచిహ్నమును, భూదేవి యాకృతియని సంభావించి మ్రొక్కిరని పెద్దన వచించుట చాల సరసముగను, సహజముగను నున్నది. జితేంద్రియులు, నిస్సంగులు, కేవల నారాయణస్మరణపరాయత్తచిత్తులు, బ్రహ్మణ్యమూర్తులు నగు సనందనాదులచే ప్రార్థింపబడుచున్న రాజీవాక్షుడు "రాయలవారిని గృతార్థుజేయుగావుత"మని ఆశీర్వదించి పెద్దన తన బుద్ధి వైభవమును "నాంది" పద్యమునందు దద్దయు బ్రకటించియున్నాడు. బ్రహ్మదేవుని మానస తనయులగు సనకాదులు నలువురని మనము గుర్తించుకొనవలయును. ఇందును గవిచంద్రుని యుపజ్ఞ మెచ్చదగియున్నది. శృంగారరసాధినేతలగు శ్రీ-భూ-సతీద్వయసహితుగమలదళాయతాక్షు గొండొకనెపంబున (మచ్చను భూదేవి యను భ్రాంతి గల్పించి) జూపించి, పరమవైరాగ్యసంభవర్తులు, "వాసుదేవ స్సర్వమితి"యను ఆత్మానుసంధానమున జీవన్ముక్తులైన వారునగు సనందనాదులు జగత్పితయగు నాతని కట్టెదుట నిలిచి స్తుతించి నమస్కరించుచున్నటుల జూపి పెద్దనగారు ఆద్యమంగళాచరణ పద్యమును గల్పించి, తన్మూలమున స్వీయభావమును దాగిలిమూత లాడించుచున్నాడని తలంపనించుకంత యవకాశము లభించుచున్న దని ఊహించవచ్చును. దీనిలోని "శ్రీవక్షోజకురంగనాభము" అను వాక్యము కృతిభర్తకభ్యుదయసిద్ధియగుటకును, ఆశీర్వాద సందర్భము గావునను, లక్ష్మీసహితుడగు నారాయణుడనుటకు మాత్రము బ్రయోగింపబడియుండును. ఇది తక్క తక్కుంగల పద్యభాగమంతయు బరమపదప్రదాతయగు నారాయణుని, జీవన్ముక్తులగు తాపసులను సుటించినదియై యున్నది. అతడు ముక్తిదాయకుడు వీరు ముముక్షువులు. ఇక వీరు కోరునదియేయ్యది? అతడనుగ్రహించునదేది? గ్రంథప్రతిపాదితార్థ మెట్టిది?—తెలిసికొన బ్రయత్నింతము.

నైరీతిని గావ్యరచన నుపక్రమించిన పెద్దనార్యుడు, ఉపసంహారక్రమము నెటుల నిర్వహించి, రెంటికి నెటుల నైక్యము గూర్చెనో తొలుత విమర్శింతము. మనుచరిత్రమునందు చివరభాగములోని పద్యము లియ్యవి:—

"దేవ! భవద్దాస్య సుఖం . .
బే వేఁడెద దయకుఁ దగుదు నే సాలోక్యం
బీవే యితరము లొల్లన్
నావుఁ నాతనికిఁ బద్మనాభుం డనియెన్"

ఈ సంప్రార్థనము స్వారోచిషునిది. తపఃప్రభావమున నితడు విష్ణుసాక్షాత్కారభాగ్యము నలవరించుకొని, యతడు "వరము కోరు" మని యాజ్ఞాపింప సాలోక్యము వేడెను. దానికి విష్ణుమూర్తి—

"సాలోక్యముఁ దుది నిచ్చెద
నేలుము మిల ద్వితీయమనువవై నయ ధ
ర్మాలోల బుద్ధిఁ జిరముగ
వేలుపులకుఁ దపసులకును బ్రియములుగన్"

అని కృపజూపి యంతర్హితుడయ్యెను. ఇచట సాలోక్యము నభ్యర్థించిన స్వారోచిషునకు భూమండలాధిపత్యమును, ద్వితీయ మనుస్థానమును, బ్రసాదించి విష్ణుమూర్తి "సాలోక్యము"దుదినిత్తునని వాగ్దానమొసంగెను. మృగమదలాంఛనమును సనందనాదులు, కేవల మోక్షపక్షులువిశ్వంభరాదేవినిగ నుపలక్షించిరి ప్రారంభపద్యమునందు. ఇచటనో, దన స్వాధీనయైన భూదేవిని (భూమండలమును) బరిపాలించు మన రాజీవాక్షుడే స్వారోచిషుని బిలిచి యొసంగుచున్నాడు. కస్తూరీకర్గమను నాలంబనముగ గొని సనందనాదులచేద్దానిని భూరేఖగ ఉత్ప్రేక్షింపజేయుట పద్యపూర్వార్ధమునను, "వందారుసనందనాదినిజభక్తశ్రేణి" యని యుత్తరార్థమునను గవి ప్రయోగించెను. ఇది కావ్యోపసంహారమునందు గూర్చుటనన్న, స్వారోచిషుని భూపతిత్వమునకు, అతనికి "దుది నీయబోవు సాలోక్యమునకును" ఉపలక్షణముగ నంగీకరింప జోటిచ్చుచున్నదేమో, పండితప్రకాండు లాలోచించి నిర్ధారణ యొనర్తురుగాత.

కృష్ణరాయడు తనకు "కలిధ్వంసక" మగు కావ్యము నంకితమీయ గవీంద్రుని యాచించెను. అది "రస సమంచితకథలతో వినసింపుగ నుండవలయు జుండీ"అని నిబంధించెను. "కలిధ్వంసక" మను భావమే రాయని వాక్యమున బ్రధానస్థానము నాక్రమించుట పెద్దన గ్రహించెను. కావున గ్రంథాదిని తదనుగుణమగు భగవద్భాగవతసంబంధము గూర్చియు, తుదినియట్టులే చిత్రించియు, నాద్యంతముల నైక్యము గూర్చి కావ్యము నిర్వహించెను. ఇటుల సమన్వయము సాధించిన పెద్దనార్యుడు మధ్యకథాభాగమును ఆద్యంతములతో మేళవించి, కథాసంవిధానమును, పాత్రపోషణమును, కావ్యరసోదయమును, కావ్యప్రయోజనమును, ఎటుల సాధించి కృతార్థుడై, ఆంధ్రకవితాపితామహుడై, ప్రబంధకవిమండలమున నగ్రస్థానము వహింపగలిగెనో విచారింపదగును.

తొలిపద్యమున జెప్పబడిన సనందనాదులవలె మనుచరిత్రమునందలి ప్రధాన పురుషపాత్రలును నాలుగే. రసాస్వాదన మొనర్పనపుడు వీరి స్వరూపస్వభావముల జక్కగ విమర్శించి తెలిసికొనుట విధి.

ప్రవరుడు

మనుచరిత్రలోని పాత్రలలో బ్రముఖుడు ప్రవరుడు. పెద్దనార్యుడు ప్రవరాఖ్యుని జిత్రించినవిధానము జూతము. ప్రవరుని స్వరూపమును "ఆపురి బాయకుండు మకరాంకశశాంక మనోజ్ఞమూర్తి.......ప్రవరాఖ్యుడలేఖ్యతనూవిలాసుడై" అనుపద్యములోను, వైరాగ్యమును "వాని చక్కఁదనము వైరాగ్యమునఁ జేసి కాంతసేయు జారకామినులకు భోగబాహ్యమయ్యె; బూచిన సంపెంగ పొలుపు మనఃకరంగ నలికిఁబోలె"అను పద్యములోను— స్థితిగతులను "యౌవనమందు యజ్వయు, ధనాఢ్యుడునై . గాపుర మొప్పువానికిన్" అను పద్యములోను, స్వభావమును "వరణాతరంగిణీదరవికస్వరనూత్న కమల కషాయ గంధము వహించి . . బ్రహ్మచారులు వెంట రా బ్రాహ్మణుండు వచ్చు నింటికి బ్రజ దన్ను మెచ్చిచూడ" అను పద్యములోను, నిత్యకృత్యములను "తీర్థసంవాసు లేతెంచినా రని విన్న నెదురుగా నేగు దవ్వంతయైన.. .. ... వసుదినము తీర్థసందర్శనాభిలాష మాత్మ నుప్పొంగ నతిథులాగ్నిహోత్రి" అను పద్యములోను, ఇతని అర్ధాంగిని—

"వండ నలయదు వేవుర వచ్చిరేని
నన్నపూర్ణకు నుద్దియౌ నతని గృహిణి
యతిథులతేర నడికిరేయైనఁ బెట్టు
వలయు భోజ్యంబు లింట నవ్వారిగాఁగ"

అను పద్యములోను, పెద్దనార్యుడు వర్ణించెను.

దైవయోగమున నొక సిద్ధుడు ప్రవరుని భవనమునకు వచ్చెను. ప్రవరుడు బ్రాహ్మణ యువకుడు. వీని స్వరూప స్వభావములు పై నుదహరించిన పద్యములవలన వేద్యములు. ఇతడు గృహస్థాశ్రమమునందగు గొప్ప తపస్వి. స్వధర్మాన ష్ఠాత. కర్మయోగి తలవని తలంపుగ దనసదనమునకు విచ్చేసిన సిద్ధపురుష సందర్శనమున నతనికి గలిగిన యానంద మత్యంతము. ప్రవరుడా మహనీయున కతిథిసత్కారము లొనర్చి స్తుతించెను. ఈ సందర్భమున బ్రవరుడాడిన "విద్వద్వంద్యత! నేడుగదా మన్మందిరము పవిత్ర మయ్యెను. నేను మాన్యుడ నైతిని. మీ మాటలుమంత్రములు ... మౌనినాథ! కుటుంబ జంబాలపటలమగ్నమాదృశ గృహమేధి మండలంబు నుద్ధరింప మీ పాదరజో లేశముగాక నింకొకమందు కలదా!" అను పలుకులాతని సౌశీల్యమును, విషయ విముఖతను వెల్లడిచేయుచున్నయవి. ఉభయుల సంభాషణము గొంతవడినడచెను. సిద్ధుని కా సంపన్న గృహస్థునిపై జాలి కలిగెను. అత్యల్ప కాలమున నతిదూర ప్రదేశములు దర్శించిరాగలనను గూర్చి దానిని, తన యనంత దేశాటనకర్మమున కాధారభూతమగు దానిని—దంతపు గిరాటమునుండి తీసి—

అది యిది యని చెప్పక సిద్ధుడు ప్రవరుని పదాంబుజ యుగళికొక పొందును బూసెను. ఔషధ ప్రభావము నెఱింగించి సిద్ధుడు తన త్రోవ బట్టి పోయెను. "అను దినము తీర్థసందర్శనాభిలాష మాత్మ నుప్పొంగుచుండు నత్తరుణాగ్నిహోత్రియు" నమందానందంబున జిరకాల వాంఛితార్థ మీడేరుట జేసి, సమస్త దివ్య తీర్థక్షేత్రముల కాలవాలమగు హిమగిరిని విలోకింప బయనించెను. "అటఁ జనికాంచె....గటక చరత్కరేణుకరకంపిత సాలము శీత శైలమున్" "కాంచి యంతరంగంబునఁ దరంగితం బగు హర్షోత్కర్షంబున"

"నరనారాయణచరణాం
బురుహద్వయభద్రచిహ్నముద్రితబదరీ

(20 వ పేజీ చూడుడు)

కథానిక :

జీహ్వా తప్పు...

శ్రీ కేదార్

"ఉష్! అబ్బా! ఎంతబొబ్బ ఎక్కిందో! ఆయన చూస్తే?" అనుకుంటూ తనకు తానే ఓదార్చుకుంటూవుంది, సలసలలాడే నేతి గిన్నె చేతిమీద తిరగబడటంతోనే శ్రీమతి. తప్పనిసరిగా యిక లేచి పోపు సామాగ్రి ఓ ప్రక్క పెట్టి చేతి(వేళ్ళకు నవనీతం వ్రాయడం మొదలెట్టింది.

శివరావు ఎన్నోమార్లు "శ్రీ! నీ కెందుకు యీ అవస్థ అంతా! హాయిగా ఏ వంటమనిషినో పెట్టుకోకూడదా?" అని అత ననడం.

అందుకు, శ్రీ "ఒక్క దాన్ని యింట్లో కూర్చుని ఏమిచెయ్యాలి. అయినా ఆ వంట వాళ్ళు మనం చేసుకున్నంత శ్రద్ధగా చేస్తారా?" అనడం పరిపాటి అయింది.

ఆ రోజు శివరావు 'తొందరగా యింటికి వస్తాను, సినీమాకు పోదాం, సిద్ధంగా వుండు' మనసం వచ్చింది యింతకూ శ్రీ చేతికి యీ ముప్పు. ఆయన వచ్చేస్తారేమో అన్న హడావిడిలో అమ్మగారు వంటచేస్తూ చెయ్యి కాల్చుకోవడం జరిగింది.

అలాగే ఆలోచనలోపడిన శ్రీ "అయ్యో! ఆయన వస్తూవుంటారు యీపాటికి—నే నింకా యిల్లాగే కూర్చున్నానేమిటి?" అని తొందరగా లేచింది.

చూస్తే—అసలు యిటువంటివి ఆఫీసునుండి "హాయసాం—బయసాం" అంటూ వచ్చేవారి కంట పడకూడదుగా! అందుకనే త్వరగా సబ్బుతో చేతులు, ముఖము, కడుక్కొని గదిలో చీర సింగారించుకోవడంలో నిమగ్నురా లయింది.

శ్రీ చీర సింగారించుకొని ముస్తాబయి ఎక్కడికైనా వెళ్ళొచ్చేసరికి పట్నం మాటుమణగడం రివాజు. అందుకనే శివరావు ఓ టేబిల్ గడియారం ప్రత్యేకంగా శ్రీకోసం కొనవలసి వచ్చింది. ఏలాగయితేనేం దీనితో ఆమెలో కొంత మార్పు కనపడిం దనవచ్చు.

గదిలో అడుగుపెట్టేసరికి టేబిల్ మీద టిక్-టిక్ మనే గడియారం శ్రీని ఆకర్షించింది. ఆమె కళ్లు చిన్నముల్లు విడుదాటడం గుర్తించాయి. ఇక అరగంటలో వస్త్రా రనుకోవడంతో ఏ చీర కట్టుకోవాలో తెలియక బట్టలబీరువా అంతా వెలికివేస్తోంది.

ఆమెలో ఆమె "ఈ తెల్లచీర బాగుంది కాదూ! అదో? ఆ కనకాంబర...అబ్బ! ఏదయితేనేం?...యీ రోజు, యీ రాత్రిలోనే అంత ప్రత్యేకత ఏముంది?" అనుకుంది.

అంతలో "ఏమిటీ యీ వెర్రితనం శ్రీ! ఏ వ్యక్తికైనా జీవితంలో యౌవనం ఒక్కమారే! ఇదంతా నీ పిచ్చి." అంది ఆమె హృదయం.

ఏమయితేనేం చివరకు కనకాంబరం రంగులో శివరావుకి ఆరాత్రి కనులు మిలుమిట్లు గొల్పేలా కనుపించా లనుకుంది. ముస్తాబయి గడియారంకేసి చూసేసరికి తా నప్పుడే గదిలో ప్రవేశించి సుమారు గంటన్నర అయినట్లు తెలుసుకుంది శ్రీ.

"ఆయన వస్తూ వుంటారు" అంటూ ముందు గది గుమ్మంలో శివరావు రాకకు శ్రీ వేచివుంది.

అతను వస్తేనేం,రాకపోతేనేం తనకేమన్నట్టు టేబిల్ మీది గడియారం దాని యిష్టంవచ్చినట్లు తిరుగుతోంది. సందెవేళనే సింగారించుకుని గంటనుండి సిద్ధంగావున్న శ్రీకి ఎంతకూరాని శివరావుకై వేచివుండటంలో విసుగువస్తోంది.

*   *   *

అర్ధరాత్రి సమయంలో యిల్లు చేరిన శివరావుకళ్ళకు కనకాంబరరంగులోని కనకాంగి తళుకులేమీ అనలేదు. మెల్లిగా తలుపు త్రోసుకుని లోపల ప్రవేశించే సమయంలో తలుపు ప్రక్కనేవున్న శ్రీ శివమెక్కిన శివరావు తూలుతూ సమీపమున వున్న సోఫాపై కూలబడటంతోనే అతని వైఖరి అర్థమయింది. చూచి దిగ్భ్రమ చెందింది. పట్టలేని కోపంతో—

"ఛీ! త్రాగుబోతా" అంది. ఎందుకో?— ఏమో! అనవచ్చో—లేదో, ఆమెకో తెలియని పరిస్థితి అది.

"ఆ! అ...యి...తేనేం?"అన్నాడు అతని మైకంలో శివరావు.

"ఆ! అయితేనేం?" అన్నమాట ఆమె హృదయానికి శూలం గ్రుచ్చుకున్న ట్లయింది. అంతవరకే అతని అవివేకచేష్టకు పరవళ్ళుత్రొక్కే ఆమె ఆవేశం, క్రోధంలో శివరావు నిర్లక్ష్య సమాధానం అగ్నిలో ఆజ్యంపోసిన ట్లయింది.

శ్రీ ఆవేశం వుండబట్టలేక "ఛీ! మీ చేష్టకు మీకు సిగ్గులేదూ! ఇదిగో వస్తారు—అదిగో వస్తారని-తుదకు ఏమయ్యారో అని సాయంత్రం నుండి మీకోసం కళ్ళుకాయలు కాచేటట్లు పడిగాపులుపడి వున్నందుకా యీ పని. మీరిప్పుడు తప్పత్రాగి వచ్చి, సిగ్గులేక యింకా "త్రాగితేనేం?" అంటారా? ఆ పేరు విన్నా, అట్టివారిని చూసినా, నాకెంత అసహ్యమో మీకే తెలుసు. తెలుసుండి మీరే మొండి ధైర్యంతో యింటిలో కాలుపెట్టారు? తిరిగి యీ స్వరూపంతో యిక్కడకు రావడానికి బదులు యీ రాత్రికి మరెక్కడయినా. ..." అని శ్రీ యిక మాట్లాడలేకపోయింది.

ఇంతవరకూ యీ సన్నివేశం చూస్తూ నిశ్శబ్దంగా నిలబడిన సేవకుడు రాము—

"అమ్మా! బాబుగారి కిది క్రొత్త కాదులెండి. ఎన్నోసార్లు యీ పరిస్థితులలో నే సముదాయించుకున్నా. ఇప్పుడూ......"అని పూర్తి చెయ భయపడ్డాడు శ్రీ వైఖరి చూసి.

'బాబుగారి కిది క్రొత్త'కాదని రాము చెప్పిన యీ నూతనసంగతి విని నిశ్చేష్టురాలయి నిలబడిన శ్రీని చూసి శివరావు—

"కలవరపడకు శ్రీ; యింతలో భయం లేదు" అని తూలుతూ రాముసహాయంతో మెల్లిగా పడకగది చేరాడు.

ఈ మాటతో శ్రీమతికి మతి పోయింది. ఈ మనిషినా తా నిన్నాళ్ళూ.. యింతగా ప్రేమించింది? తనభర్త ఎంత మర్యాదస్థుడు,—ప్రేమపాశి—ఆనందమూర్తి—దయార్ద్ర హృదయుడు...అకనేనా యీ వ్యక్తి! తన కళ్ళయెదుట తాను చూచేదంతా నిజమేనా? అవును! నిజమే!—అదిగో! ఆ గదిలో రాముతో సంభాషించే ఆ గొంతుక తా నగ్నిసాక్షిగా పెండ్లాడిన తన భర్తదేగా?

అందుకుపైగా "అవును శ్రీ! నిజంగా నీ శివరావుదే ఆ స్వరం" అంది ఆమెహృదయం.

"ఉష్! నే భరించలేను—యీ బాధ—యీ అవమానం. భగవాన్, ఎంత పనిచేశావ్!" అనుకుంది తనలో.

"అమ్మా! చల్లటి పానీయం ఏదైనా తీసుకోండి—తీసుకురానా? మీరు అనవసరంగా చింతపడకండి. బాబుగారి కేమీ భయంలేదు." అంటూ రాము ఓదార్చ మొదలెట్టాడు.

"వద్దు! రామూ. వద్దు! ఒకరికోసం యింతవరకు వేచివుండటం నాదే తప్పు. నే భోజనం చేస్తాలే! నీవు పో."

*   *   *

కూర్చున్నదల్లా కటాలున లేచింది. చేతి కందిన పదార్థాలేవో బల్లపై అమర్చింది. మొదటి ముద్ద నోటిలో పెట్టుకోబోయే శ్రీకి పడకగదిలోనుండి నిద్రబోతున్న శివరావు గుఱ్ఱుశబ్దం వినిపించింది. ఆమెమనస్సు పరిపరివిధాల పోయింది. తా నక్కడ రుద్ధకంఠముతో కుములుతూవుంటే తన భర్త, తనకూ మిగిలిన ప్రపంచానికీ ఏమీ సంబంధం లేదన్నట్లు నిశ్చింతతో నిద్రిస్తున్నాడా?ఇదే కాబోలు,ఒకరి సంతోషం మరొకరికి దుఃఖం అంటారు? తానిక్కడ ప్రొద్దంతా గుమ్మంలో నిలబడి ఆయనరాకకు దారులు కాచుకుని వేచివుంటే, అక్కడ వారు స్వర్గలోకానందం అనుభవించివుంటారుకదూ? భర్త పనినుండి యింటికొచ్చేసరికి, భార్య ఎంత విసిగివున్నా సింగారించుకుని శృంగారదేవతవలె వారిని ఆహ్వానించాలి అంటారే యీ అమ్మలక్కలంతా;వాళ్ళ కేమైనా బుద్ధి వుందా? భర్తఅనే వ్యక్తికి అనుగుణ్యంగా నడచుకుంటూ అతను తననుండి చేజారకుండా చూసుకోవాలని ముసలమ్మలంతా ముసిలికబుర్లు చెప్పుతారే... ఇప్పుడో!

"మగవాళ్లు పాటుపడి యింటికి వస్తారు! హమ్మయ్య! మహాఘనకార్యం చేస్తారు. వాళ్లే కాబోలు రోజంతా కష్టపడేది. యిక్కడ యింట్లో పనిపాటలతో పిల్లపాపలమధ్య పెనుగులాడుతూ రోజంతా జీవితం గడిపే యీ ఆడది? వీళ్ళవి మానవ జన్మలు కావేం? మగవారు రాబోతారు అనే టప్పటికి అంతవరకు ఏ మసిపాతగావున్నా, ఆ క్షణంలో వన్నెలవిసినకర్రలా తయారయి, మా ఆయన యీసరికి బయలుదేరుతారు; వస్తూవుంటారు; వచ్చేస్తూ వుంటారు; వస్తారు యింకో క్షణంలో—అని ధ్యానిస్తూ వీధిగుమ్మంలో కాళ్ళు పడేటట్లు జీతం భత్యంలేని గూర్ఖాపని చేయవలసిందేనా? మధ్య జారిలో యీ మ్రానుని ఏ లలా చుట్టుకోక, ఖర్మం చాలకవస్తే" "ఏమండోయ్!.ఉహు...హూ! అప్పుడే వచ్చారే! రండి. కాఫీ యిదిగో. పాపం చాలా కష్టపడివుంటారు ఆఫీసులో" అంటూ అర్థంలేని వ్యర్థప్రలాపాలతో ఆ ఆయనను ఆ ఆమె సంతోషపెట్టాలట. ఇక వేళకు ఆయన రాకపోతే అమ్మగారు సూర్యకాంతిపువ్వంలా ప్రొద్దుగుంకటంతోనే యీ పువ్వం ముడుచుకుపోవడమేగా! చివరకు యిదంతా ఒక బొమ్మలాటా?.. ఏమో!"

తన గొడవే ఎవరికీ అక్కరలేనప్పుడు తనకెందుకు యింకొకరి గొడవ? తనంటే శివరావుకు శ్రద్ధ లేనప్పుడు తా నెందుకు అతనిని ప్రేమించాలి, అతనంటే బాధపడాలి.

అంతలోనే తానేదో పెద్దపొరపాటు చేస్తూందేమో అనిపించింది శ్రీకి. పరిస్థితుల అంతా తను స్వకాంక్షాభరితురాలయి, సంకుచిత దృష్టితో చూస్తూందేమో అన్న అనుమానం ఆమె నావరించింది. అయితే తన తండ్రి "శ్రీ! ఏ వ్యక్తీ 'స్వహం'కోసం బాధపడకూడదు. ఏ విషయాన్నీ సంకుచితదృష్టితో చూడటం, నర్థం చేసుకోవడం, అనుసరించడం ఎదుటి వ్యక్తికి అనుకోకుండా అపకారం, అన్యాయం చేయడమవుతుంది!" అనేవారు కాదూ! అయితే శివరావుకి తా నిప్పుడు అన్యాయం, చేస్తోందా? లేదు. "మా వివాహానికి ముందుగనే చెప్పివుండవలసింది. నన్ను అనుక్షణం ప్రేమించినట్లు నటిస్తూ, నిజంగా నన్ను ప్రేమించివుంటే నే నిటువంటి త్రాగుబోతుల సాహచర్యం భరించలేనని ఆయన ముందుగనే గుర్తించి, యీ విధంగా ప్రవర్తించివుండరు. ఆ జన్మాంతము తమతో జీవితం గడుపుటకు ముందుగ చూచాయగానైనా తెలియజేసి, పరిస్థితులు అర్థంచేసుకునేందుకు ఏమాత్రం అవకాశము యిచ్చినా ఏం జరిగివుండేదో!" అని తలపోయడం మొదలెట్టింది శ్రీ...

ఈ ఆలోచనలతో శ్రీమనస్సు మనస్సులో లేదు. మెదడు పెనుతుపాను లోని కల్లోలితము లే వుంది. ఇంతలో ఆమె ఆలోచనల కంత సమురాయంగా—

"నీవు అతణ్ని మనసారా ప్రేమించావని, ప్రేమిస్తున్నావని తెలుసునా? అతను త్రాగుబోతు అన్నవిషయం నీకు తెలిసివుంటే అతన్ని నీవు వివాహమాడి వుంటావా?" అంది ఆమె అంతరాత్మ.

"ఏమో! నాకు తెలియదు." అనుమానిస్తూ శ్రీబాహ్యస్వరూపం.

"నే నాయనను ప్రేమించడం నిజమే! ఈ క్షణంలో కూడా ఆయనంటే ప్రాణం విడుస్తా. ఆయనంతమంచివారు లేరు—ఆ ఒక్క......" "ఇంతవరకు, ఏ మధురక్షణాలలో గడిపాం జీవితం. ఇప్పుడో...అబ్బ! యీ పరిసరాల లోనే వుండలేను......ఒక్కక్షణంకూడా... ఎక్కడికైనాసరే పారిపోవాలి...పోవాలి...నే భరించలేను యినంతా...భ...రిం...చ... లే. .ను."

"పిచ్చిపిల్లా! ఎక్కడికి పోతావ్? పోలేవు సుమా! నీవల్లకాదు...మానవజీవితంలోని కష్టసుఖాల మననంచేసుకుంటూ ధైర్యంతో వాటి నెదుర్కోవాలి అదే జీవిత లక్ష్యం"

"నీ పెండ్లి అనంతరం నిన్ను సాగనంపుతూ కన్నీరుతో నిండిన కనుకొలకులతో అమ్మా! శ్రీ! యీ వివాహంతో యీ క్షణంనుండి మాతృహస్తాలలోనుండి పరహస్తాల పిల్ల వయ్యావు. శివుడే అంతా యికనుండి నీకు. అతను సహృదయుడు, ప్రేమమూర్తి. ఇక నీ వివాహజీవితం సుఖమయంగాని కష్టపరంపరగాని చేసుకున్నా యిచ్చిన నీ చేతుల్లో-నీలోనే వుందిసుమా" అని అంతానీతల్లి సందేశం అప్పుడే మరచావా శ్రీ!" అని ఆమె అంతరాత్మ.

"అమ్మకు తన అల్లుడు త్రాగుబోతు అని తెలిసివుంటే అలా చెప్పివుండదు. నాకు తెలుసు—ఆమెకి విషయం తెలియదు." నిర్లక్ష్యంగా శ్రీ మొండిజవాబు.

"అయితే యీ స్వల్పవిషయం గురించి యింత పట్టుదల వహిస్తావా! ఈ ఘడియవరకు అతనివల్ల నీవు ఎంత సుఖపడిందీ అప్పుడే మరచావా? నీ జీవితంలో యికముందు అనుభవించవలసింది ఎంత వుందో గ్రహించావా? శివరావు అన్నట్లు యీ విషయం సరియయిన దృష్టితో చూస్తే లేలికవిషయంకాదూ! అతని అన్ని సుగుణాలముందు యీ స్వల్పవిషయం ఏమంత ప్రమాదమైంది. ఆలోచించు...శ్రీ... దీర్ఘంగా ఆలోచించు! ఈ క్షణంలో యీ విషయంపైన సరియైన ఆలోచనమీద, నిశ్చయంమీద నీ భావిజీవితమంతా ఆధారపడివుంది సుమా! శ్రీ! జాగ్రత్త! ఏమాత్రం తొందరపడి తప్పటడుగు వేసినా సరిదిద్దుకోలేక బాధపడేది నువ్వే!" అంటూ ఆత్మప్రబోధ.

"ఇప్పుడా?.. ...యీ క్షణంలో నా? కాదు...నావల్లకాదు...యీ విషయం నా హృదయాన్ని దహించివేస్తోంది.. ష్...నే భరించలేను యీ బాధ యీ భారం... యీ సమస్య నా మెదడుకు అతీతమయింది... యిప్పుడు...కాదు.. కా.. దు" శ్రీమతిరుద్ధకంఠమునుండి యిక మాటలు వెలువడలేదు. మాటలకు బదులు తెలియని బాధలో భరింపలేని దుఃఖం సముద్రపు అలలవలె ఆమె హృదయాన్ని కలచివేచింది. ఆమె అలా ఆ నిశీథంలో ఎంతగా ఎంతవరకు ఏడ్చిందో సేవకుడు రాము ఒక్కడికే తెలుసు.

*   *   *

మరునాడు ప్రభాతోదయంలో ప్రపంచంలోని ప్రజలతోపాటు శివరావు యింట్లో అంతా లేచారు. అప్పుడే లేచిన శివరావు భరింపరాని శిరోవేదనతో బాధపడుతూ వుండటం ప్రొద్దుటే గదిలో ప్రవేశించిన రాము కళ్ళబడింది. రాముకి క్రొత్తకాదుగా! ఉపశాంతికి ఓ పొతాదు మందు యిచ్చి టీ తయారుచేయడానికి వంటశాల ప్రవేశించాడు.

వంటశాలలో శ్రీని చూసి "బా[illegible] గారు యింకోగంట పోయాక టీ తీసుకుంటానన్నారు. మళ్ళీ వచ్చి తీసుకు పోతానమ్మా"అన్నాడు.

"నీ వెందుకు? యీరోజు నేనే తీసుకువెళ్ళతాలే!" అంది నవ్వడానికి ప్రయత్నిస్తూ.

ఎందుకో ఆక్షణంలో చాలా ప్రశాంతంగా, నిర్మలంగా వుందని ఆమె ముఖభంగి చెపుతోంది. టీ ట్రేతో మెల్లిగా శివరావున్న పడకగదిలో ప్రవేశించింది. గది గవాక్షంనుండి శూన్యఆకాశంలోకి చూస్తూ నిలబడిన శివరావు ఏదో విసుగుతో వెనుతిరిగి గదిలో అడుగిడిన శ్రీని చూడటం జరిగింది.

శివరావునిచూసి శ్రీ "ఓ! దొరగారు అప్పుడే సిద్ధంగా వున్నారే!" అంటూ అంతని నుండి సమాధానానికి సావకాశ మివ్వకుండానే గతరాత్రిసంగతి మరుగుపరచే తలంపుతో లోకాభిరామాయణం మొదలిడింది. కబుర్లతోనే కప్పులో టీ పోసి చేతికి అందిస్తూ "త్రాగండి. యిప్పుడే వస్తా," నంది అప్రయత్నంగా తెచ్చిపెట్టుకున్న ఉత్సాహంతో.

(20వ పేజీ చూడుడు)



శ్రీమతి బంగారాసతి అధ్యక్షతన కర్నూలులో జరిగిన కర్నూలుజిల్లా మహిళాసమావేశము (ఎడమనుండి 8 వ వారు శ్రీమతి బంగారాగారు).



పండితనెహ్రూగారు వర్ధా...
ఉపన...


వార్తాచిత్రాలు



గవర్నర్ నైగారు రాజమహేంద్రవరం కమర్షియల్ మ్యూజియమును దర్శించిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం.




ఆంధ్ర విశ్వవిద్యాలయసమావేశానికి వచ్చిన మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డిగారు, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు ఆర్. బి. రామకృష్ణరాజాగారు, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు.



ఆంధ్రరాష్ట్ర హోమియోపతి వైద్యుల 9 వ సమ్మే...
ప్రారంభించినప్పు...




పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు, కార్యదర్శి శ్రీ పేట బాపయ్యగారు, సంస్థాన కాంగ్రెస్ కార్యకర్త తిరుమలరావుగారు (కుడినుండి ఎడమకు, వరుసగా) నందిగామతాలూకా కూడలిగ్రామంలో జరిగిన సంస్థాన కాంగ్రెస్ బహిరంగసభకు హాజరైనప్పుడు, సంస్థాన కాంగ్రెస్ వాలంటీర్లు స్వాగత మిస్తున్న దృశ్యం.



స్థానికస్వపరిపాలన శాఖామాత్యుడు శ్రీ చంద్రమౌళిగారు చిత్తూ...






విశాఖపట్నంలో సింధియా నౌకా నిర్మాణ కేంద్రంలో ఉపన్యసిస్తున్న ప్రధాని నెహ్రూ

శిల్యకళాశాల విద్యార్థుల సమావేశంలో సిస్తున్న దృశ్యం


ప్రధాని నెహ్రూ పర్యటన చిత్రాలు




నౌకాస్థావరంలో పండిట్ నెహ్రూకు 'కావేరి'నౌక సైనిక గౌరవాభివాద మొనర్చినది.



నం జరిగినప్పుడు, గాంధీ హోమియోపతి ఉచితవైద్యశాలను ప తీసిన ఛాయాచిత్రం.



పండిట్ నెహ్రూకు స్వాగత మిచ్చుటకు విమానాశ్రయంవద్ద వేచివున్న ప్రముఖులు.



రులోని హిందీ విశారదవిద్యాలయమును దర్శించినప్పుడు తీసిన ఛాయాచిత్రం



నౌకానిర్మాణ కేంద్రానికి వెళ్లుతున్న భారతప్రధాని నెహ్రూ

కరావు ఇంకా సముద్రంలో ఈదు ఉండగానే తన వీపుమీద ఉన్న వడవడ వణకిపోతూ ఉన్నట్లు ంచింది. పాపం అతనికి చలిజ్వరం నంతగా వణకుతున్నాడు.

దానికి కారణం నిజంగా అతనికి వేశా? భయమా? బహుశః ండూ ఉన్నవేమో! అది భయంచేత నుకొని పినాకరావు ధైర్యం చెప్పాడు. "నాన్నా! ఇంక ఎంతోదూరం లేదు. ద్దిసేపు ఓపికపట్తే మనం యింక ఫ్టుకి చేరుకుంటాము." అని చెప్పాడు.

"ఆ ఒడ్డు యింకా యెక్కడుంది? ను అన్న వైపులా చూస్తున్నాను. ఎటుచూచినా సముద్రం, ఆకాశమూ తప్ప ఒడ్డు అనే పదార్థం ఎక్కడా కనిపించడం లేదు." అని ముసలివాడు న్నాడు. "నాకు ఒడ్డుకూడా కనిపిస్తోంది! నాకు పిల్లిలాగ పగటిపూట కంటే రాత్రే బాగా కనిపిస్తుంది. అందుచేత నేమో" అని పినాకరావు మళ్లీ చెప్పాడు. పైకి డాంబికంగా పినాకయ్య తండ్రికి అంటే ధైర్యం చెప్పాడు కాని, మనస్సులో నిరుత్సాహంగానే ఉంది. అంతకంతకి అలసిపోతున్నాడు. వగరుస్తున్నాడు. అంతకంతకి ఊపిరి ఆడటం లేదు. కాని ఒడ్డు దూరంగా ఉంది. నిలో సత్తువంతా పోయి ఊపిరింక ఆడనంతవరకు ఈదాడు. ఇంక మునిగిపోతాడు. అపుడన్నాడు అచ్చయ్యను చూచి, "నాన్నోయ్! నేను చచ్చిపోతున్నాను. నన్ను పైకి తియ్యవూ?" తండ్రీ, కొడుకూడా ఇంక మునిగిపోయేట రు. అపుడు ఒకగొంతు తీగ గన తంబురాలాగ వినపడింది.

"ఎవరా చచ్చిపోయేది?"

"నేనూ...మా నాన్నాను"

"అయ్యో! ఆ గొంతుక గుర్తుపట్టాను. నువ్వు పినాకరావువి కాదూ?"

"అవును. మరి నువ్వు?"

"తిమింగిలంకడుపులో నీతోపాటు ఖైదు అనుభవించానే ఆ సందువా చేపని"

"అయితే నువ్వెలాగ తప్పించుకొన్నావు?"

"నువ్వు తప్పించుకొని వచ్చినట్టే ముందు త్రోవ చూపించావు. ఆ త్రోవనుబట్టే నేనూ వచ్చాను".

"మంచి సమయానికే వచ్చావుగాని సందువా, మరి మమ్మల్ని యెలాగో ఒడ్డు చేర్చి సాయం చెయ్యవూ?"

పిల్లల నవల:



"తప్పకుండా చేస్తాను. మనస్ఫూర్తిగా సాయం చేస్తాను. దానికేముంది? మీ రిద్దరూనా తోక పట్టుకోండి. మీకు తగిన దారి చూపిస్తాను. నాలుగునిమిషాలలో మనం ఒడ్డు చేరుకుంటాము."

పినాకయ్యకీ, అచ్చయ్యకీకూడా ఈ యేర్పాటు నచ్చింది. కాని తోక పట్టుకొని యీదేకంటే వీపుమీద యెక్కి కూచుంటే బాగుంటుందేమో అనిపించింది. ఒడ్డు చేరుకోగానే పినాకయ్య ముందు ఇసుకమీదికి ఉరికి వాళ్లతండ్రికి చెయ్యి అందించి పైకి లాగుకొన్నాడు. సందువా చేసిన సహాయానికి ఎంతో ఆనందంతో యిలాగన్నాడు: "నేస్తం! నీపుణ్యమా అంటూ మా నాన్నప్రాణం దక్కించావు. నీఋణంఎలాగ తీర్చుకోవాలో తెలియడం లేదు. నిన్ను మెచ్చుకోవడానికి మాటలుకూడా తోచడంలేదు. పోనీ నిన్ను ముద్దు అయినా పెట్టుకోని" అన్నాడు. సందువా తన ముట్టె నీటిపైకి పెట్టింది. పినాకయ్య ముద్దుపెట్టుకున్నాడు. ఇటువంటి ముచ్చట లేవీ సందువాచేపకి అనుభవం లేక కడుపు సముద్రం అయిపోయింది. కళ్లనిండా నీళ్లునిండుతున్నాయి. ఇంక సిగ్గు, దుఃఖం ఆపుకోలేక ఆ సముద్రంలోకి ఉరికి ఆ నీళ్లల్లో దాగిపోయింది.

ఇంతలో తెల్లవారింది. పినాకయ్య తండ్రికి చెయ్యి ఆసరాయిచ్చి పైకి లాగాడు. అచ్చయ్యకి ఊపిరితీసే ఓపిక కూడా లేదు. "నాన్నా! నా బుజంమీద చేరవేసుకో! నేను తీసుకొని వెళ్తాను. మనం చీమలలాగ మెల్లిగా నడచిపోదాం. ఎక్కడ అలసిపోతే అక్కడ సేదతీర్చుకుందాం"

"అయితే మనం ఎక్కడికి వెళ్దాం? అని అచ్చయ్య అడిగాడు.

"ఎక్కడయినా తల దాచుకోవడానికి ఇంత నీడ, కాస్త కునుకుతీయడానికి ఇంత గడ్డి, తినడానికి యింత తిండి దొరికేచోటు ఉంటే అక్కడికి పోదాం."

వాళ్లు ఒక వందగజాలు నడిచారో లేదో, దారి ప్రక్క యిద్దరు దొంగలు బిచ్చగాళ్ల వేషంతో కనిపించారు. వాళ్లు ఎవరో తెలుసునా? ఆ పిల్లి, నక్క! వాళ్లు వేసుకొన్న వేషాలతో చప్పున వాళ్లని ఆనవాలు పట్టడం కష్టం. పిల్లిగారు ఇంతకాలంనించి గ్రుడ్డిగా ఉన్నట్టు నటించడంచేత నిజంగానే కళ్లు పోయాయి. ఇంక నక్కగారు చాల ముసలితనం వచ్చి ఒరగిపోయి, ఒకప్రక్క పక్షవాతంకూడా వచ్చింది. దాని తోకకూడా మిగలలేదు.

ఈ నక్క నానాఅవస్థలూ పడుతూ మరీ పేదరికంవల్ల యింకేగతీ లేక తన

పిల్లల కథలు •

సంగీత విద్వాంసుడు

బె. వరలక్ష్మి వయస్సు 11 సం॥లు

అనగా అనగా ఒకరాజు. అతనికి సంగీత మన్న ఎక్కువ ఇష్టము. అతని తాత తండ్రులుకూడ మంచి సంగీతవిద్వాంసులు. అందుచేత తాత తండ్రులకాలంనుంచి వాళ్ల ఆస్థానంలో ఒక సంగీత ఆచార్యులు ఉంటూ వుండేవాడు. ఇప్పుడు రాజుఆస్థానంలో ఉన్నవాడు చాలా ముసలివాడు. అతని తర్వాత ఎవరు సంగీతాచార్యులుగా ఉండాలో అతడే నిర్ణయించాలి. అది వాళ్ల ఆచారము.

అందుకని ఆరాజు రాజ్యంలోఉండే గొప్ప సంగీతవిద్వాంసులను రప్పించేడు. వాళ్లకు విద్యాపరీక్ష చేయడానికి గొప్ప సభ చేశాడు. ఆ సభకు చాలామంది ప్రజలు, గొప్పగొప్ప విద్వాంసులూ వచ్చిరి. సంగీతపోటీలో పాల్గొన్నవాళ్లందరికోసం ఒక స్థలం ఏర్పాటుచేశారు. ఒక్కొక్కడు వచ్చి తన విద్య కనపరచడానికి ఒక 'వేదిక' కట్టేరు.

పోటీ ప్రారంభ మయినది. ఒక్కొక్కరే బుర్రలు త్రిప్పుచూ చేతులతో తాళము వేయుచూ పాడుచుండిరి. పోటీకి వచ్చినవాళ్ళందరూ ఒకరికి మించినట్టు మరియొకరు పాడుచుండిరి. సంగీతాచార్యులు వారిలో గొప్పవాడెవడో పోల్చుకొనలేక పోయెను. మంత్రితో, అతడు అందరూ సమాన విద్వాంసులే అని చెప్పెను.

మంత్రి రాజుతో ఈ సంగతి చెప్పెను. పోటీకివచ్చిన వాళ్లలో ఎవరు గొప్పవారో ఎట్లు తెలుసుకొనగల మని రాజు, విచారించెను. మంత్రి రాజునకొక ఉపాయము చెప్పెను. రాజు సమ్మతించెను. అప్పుడు మంత్రి సంగీతాచార్యులకు చెవిలో ఏదో చెప్పి నిలువబడి సభికులవంక చూచెను.

పోటీదార్లు, ప్రజలు, మంత్రి ఎవరు గొప్ప అని చెప్పనోయని ఆత్రుతతో చూచుచుండిరి. మంత్రి ఇట్లు చెప్పెను. "అయ్యలారా! మీ రందరూ ఈ గానసభలో ఇష్టము వచ్చినట్లు బుర్రలు త్రిప్పుచూ, తాళము వేయుట ఏమియు మర్యాదగా లేదు. రాజు గారు, మీరు తాళము వేయుటగాని, బుర్రలు వూపుటగాని చేయకూడ దని శాసించుచున్నారు. ఎవరయితే బుర్రవూపెదరో వారితల ఖండింపబడును. ఇప్పుడు సంగీతవిద్యాచార్యులవారు కొంత సేపు తమ పాండిత్యము చూపిస్తారు. వారు మాత్రము బుర్ర తిప్పవచ్చును. తాళం వేయవచ్చును."

ఆ మాటలు వినగా పోటీకి వచ్చిన వాళ్లకు కోపము వచ్చెను. కాని రాజుగారికి ఎదురు చెప్పలేకపోయిరి. ప్రజలు ఇదేమి బాధరా అనుకొన్నారు. కొంతమంది ఎందుకు వచ్చేమా అని విచారించారు. కాని వెళ్లిపోడానికి ఒకరికీ ధైర్యం చాలలేదు. అలాగే చేతులు కట్టుకొని భయంతో సంగీత విద్యాచార్యులు పాడుతూంటే వింటున్నారు.

రాజూ మంత్రి ఆ గానసభలో పాల్గొనుటకు వచ్చినవారివంకే చూచుచుండిరి. అప్పడు సంగీతవిద్యాచార్యులు అతిమనోహరముగా పాడుచుండెను. తాళము వేయుచుండెను. బుఱ్ఱ అటూ, ఇటూ త్రిప్పిపాడుచుండెను. అందరకు బుర్ర తిప్పవలెనని వున్నది గాని తల ఎగిరిపోవునని భయమయిన కళ్ళతో రక్షకభటులవైపు చూచుచుండిరి. ఆ సమయమున ఆ గానసభలో విద్యాపతియను సంగీత విద్వాంసుడు ముందు మాట లన్నియు మరచిపోయి తాళమువేయుట బుర్రతిప్పుట మొదలుపెట్టెను. అది రాజు చూసి రక్షకభటులకు చెప్పెను. అతనిని రాజభటులు పట్టుకొనిరి. ప్రజ లందరును విద్యాపతికి ఎంతగతి పట్టెనని విచారించిరి. విద్యాపతి ఈనాడు చచ్చిపోవుదునుకదా యని విచారముతో తలవంచుకొనెను.

రాజుగారు మంత్రి సైగచేసెను. వెంటనే మంత్రి లేచి "మనరాజ్యంలో గొప్ప సంగీత పండితుడు 'విద్యాపతి' అని నిర్ణయింపబడెను."అనెను.

తోక ఒక బాటసారికి అమ్మింది. పోనీ ఈగలు తోలుకోవడానికైనా పనికి వస్తుందని ఆ బాటసారికి యీ తోక కూడా అమ్మివేసింది. చివరికి కుంటి అయిపోయింది.

"కళ్లుకాళ్లూ లేవు నారాయణా!" అని నక్క అంటే "నారాయణా" అని పిల్లి అంటోంది.

"ధర్మం వెయ్యి నాయనా! యీ దిక్కులేని కబోదికి" అని నక్క అంటే, "కబోదికి" అని పిల్లిఅంది.

"పోండి, దొంగపీనుగుల్లారా! ఒక సారి నన్ను మాయచేశారుకాని, ఎల్లప్పుడూ నన్ను మోసం చెయ్యలేరు."

"పినాకం! నమ్ము నమ్మకపో! మేం నిజంగా దిక్కులేని స్థితిలో ఉన్నాం. కళ్లూ కాళ్లూ నిజంగా పోయాయి"

"దిక్కులేనివాళ్లవడం మీరు చేసుకొన్నదే. తగిన శాస్తి అయింది. దొంగతనం ఎప్పుడూ నష్టదనే పాఠం జ్ఞాపకం పెట్టుకోండి. పోండి దొంగల్లారా!" అలాగని పినాకయ్య, అచ్చయ్య తమతోవను తాము పోయారు. ఒక వందగజాలు ముందుకి సాగి వెళ్లేటప్పటికి, ఆ పొలాలలోని చిన్నదారిచివర ఒక చిన్న అందమైన పూరిల్లు కనిపించింది. దానిమీద పెంకులు వేసిన కప్పు ఉంది. "ఈ పూరింటిలో ఎవరో ఉండి ఉంటారు. వెళ్లి చూద్దాము. ఉండు" అని తలుపు తట్టాడు.

"ఎవరది?" అని లోపలినించి ఒక చిన్న గొంతుకు అడిగింది.

"అమ్మా, నిలువ నీడా, తినడానికి తిండీ లేని తండ్రీ కొడుకులం మేమమ్మా!" అని పినాకం చెప్పాడు.

"ముందు, గడియ తియ్యండి. తలుపు దానంతట అదే వస్తుంది" అని ఆచిన్న గొంతుక అన్నది. పినాకరావు ఆ గడియ తీశాడు.

తలుపు తెరుచుకుంది. లోపలికి వెళ్లి అన్నివైపులా చూచారు. ఎవ్వరూ కనిపించలేదు." ఈ యింటి యజమాని ఎక్కడా కనిపించరే! చిత్రంగా ఉందే!" అని పినాకయ్య అడిగాడు. "నే నిక్కడ ఉన్నాను" అని ఒక గొంతుక వినిపించింది. ఇంటి పైకప్పువైపు తండ్రీ, కొడుకూ చూస్తే, అడ్డదూలంమీద ఆ మాటలు చెప్పే బాద్దింక ఉంది.

"మీరా! బాద్దింకగారూ? ఇంతా దయ ఉందా?"

"బాద్దింకగారూ అని ఇపుడు పిలుస్తున్నావు. జ్ఞాపకం ఉందీ? నీచేతితో సుత్తి తీసుకొని ఇంటిలోంచి తరుమగొట్టావు అప్పుడు!"

"పోనీ! నన్నుకూడా సుత్తితో కొట్టి నీయింటినించి తరుమగొట్టు. కాని మీకు పుణ్యముంటుంది. నా తండ్రిని మాత్రం యిక్కడ ఉండనీయండి"

"తండ్రిని, కొడుకుని మీ యిద్దరినీ ఉండనిస్తాను. కాని నీవు నాకు చేసిన పని జ్ఞాపకం చేద్దామని చెప్పాను. ఈ లోకంలో సాధ్యమైనంతవరకు అందరిని మర్యాద చెయ్యాలి అలాగ మర్యాద చేస్తే మన అవసలానికి ఎవరైనా మనకు మంచిచేస్తారు.

"అవును. మీ రన్న ఈ మాట జ్ఞాపకం పెట్టుకొంటాను. సరేగాని, యింత అందమైన చిన్న యిల్లు యెలాగ కొన్నావు?"

"ఓహో! ఇదా! నిన్న ఒక కంచి మేక యీ యిల్లు నాకిచ్చింది. దాని ఒళ్లంతా నీలిరంగు. పెంట్రుక లుంటాయి? ఆ మేక"...

"ఆ మేక యెక్కడికి పోయింది?"

"నాకు తెలియదు."

"పోని మళ్లా ఎప్పుడు వస్తుంది?"

"అది యింక యెప్పటికీ రాదు. నిన్ననే వెళ్లిపోయింది. పోతూ పోతూ దుఃఖంతో ఏడుస్తూ అరిచేది. ఆ యరపులో 'పాపం! ఆ పినాకయ్యని ఇంకచూడటం పడదుకదా! ఈపాటికి ఆ తిమింగిలంపొట్టలో హాత మారి ఉంటాడని' జాలిగా అన్నది.

"నిజంగా అలా గన్నదా? అయితే మేక కాదు. దేవకన్య, సుందరి, ఆమే! అవును; ఆ దేవకన్యే" అని పినాకయ్య వెక్కివెక్కి ఏడ్చివేశాడు. కొంతసేపయినతర్వాత కళ్లు తుడుచుకొని తండ్రికి ఆ గడ్డితో ఒక ప్రక్కలాగ చేసి పడుకోవడానికి ఏర్పాటు చేశాడు.

"బాద్దింకగారూ? మానాన్న చాల ఆకలితో ఉన్నాడు. ఎక్కడ అయినా కాసిన్ని పాలు దొరుకుతాయా?"

"ఇలాగ మూడు పొలాలు దాటి వెళ్తే గంగయ్య అనే గొల్లఆయన ఉన్నాడు. అతనిదగ్గర పెద్ద ఆవుల మంద ఉంది. అక్కడికి వెళ్లి అడిగితే కావలసినన్ని పాలు నీకు ఇస్తాడు."

ఆ గంగయ్య యింటికి పినాకయ్య ఒక్క పరుగున వెళ్లాడు.

"నీ కెన్ని పాలు కావాలి" అని గంగయ్య అడిగాడు.

"ఒక గ్లాసెడు పాలు చాలు" అన్నాడు పినాకం.

"గ్లాసెడు పాలుఖరీదు అర్ధణా. ముందు అర్ధణా యిస్తే పాలు ఇస్తాను"

"నాదగ్గర అర్ధణా కాదు, పైసా కూడా లేదు." అని పినాకయ్య ఏడుపు ముఖం పెట్టాడు.

"ఒక పైసా అయినా నీదగ్గర లేక పోతే నాదగ్గర ఒక చుక్క పాలయినా లేవు మరి." అని రంగయ్య చెప్పగానే లాభంలే దనుకొని మళ్లి ముఖం పెట్టాడు పినాకరావు.

"పోని ఒక ఏర్పాటుకి వద్దాం. నువ్వొక పని చెయ్యగలవా? మాతోటలో యేతాము ఉంది. ఆ యేతాము లాగాలి"

"యేతాము అంటే?"

"ఒక తాటిదూలానికి పెద్ద కఱ్ఱతో చివర తొట్టి కట్టి ఉంటుంది. ఆ కఱ్ఱ పైకి లాగి నీరు వచ్చి తోటకి బోదుల్లోంచి అన్ని మొక్కలకి పోతుంది."

"పోనీ ప్రయత్నం చేస్తాను"

"నువ్వొక వంద తొట్టెల నీళ్లు లాగితే ఒక గ్లాసెడు పాలు నీకిస్తాను"

"సరే అలాగే" అన్నాడు పినాకం.

గంగయ్య తన తోటలోకి తీసుకెళ్లి యేతాము చూపించాడు. పినాకరావు లాగుతున్నాడు. వందతొట్టెల నీళ్లు తీసే లోపున పినాకయ్యఒళ్లంతా తలనించి కాళ్లదాక చెమటపుట్ట అయింది. ఇంత అలసట పినాకం జనంలో పడలేదు.

"ఇంతవరకు యీ యేతాము నా చిన్నగాడిద లాగుతూ ఉండేది. అది లాగితే లోపల తోలుమోట్కకట్టి నీరు పట్టేవాడిని. కాని ఆ గాడిద చచ్చే స్థితిలో ఉంది" అని గంగయ్య అనగానే పినాకయ్యకి ఆ గాడిదను చూడాలని బుద్ధి పుట్టింది.

బాలగేయాలు

శ్రీ నండూరి రామమోహన్



చందమామా రావె జాబిల్లి రావె
మబ్బు లెక్కిరావె మాయింటికేసి ...

నన్నజాజీపూలు సంపెంగిపూలు
ఒడినిండ కోసుకుని ఒయ్యారమొలుక
మాయింటికడ కొచ్చి మాపాపకీవె...

గయ్యాళి పాపనీ ఉయ్యాల పూపి
లాలించి హాయిగా జోలల్లు పాడి
కళ్లలో తీయనీ కల లల్లిపోవె...

నింగినీలముఋంచి తొంగిచూస్తావు
మబ్బులోపల దూరి మాయ మౌతావు
పట్టుకొందామంటె పారిపోతావు...
చందమామా రావె జాబిల్లి రావె
మబ్బు లెక్కిరావె మాయింటికేసి...

2

ఉయ్యాల జంపాల
ఊపవే ఓ అమ్మ!
కథవొకటి చెప్పవే
కలగంటు పడుకొందు...ఉయ్యాల...

కథలోని ఆ రాజు
కలలోకి వస్తేను
వేటకై నేగూడ
వెడతాను ఓ అమ్మ...ఉయ్యాల...

కీలుగుఱ్ఱం ఎక్కి
ఛల్ ఛల్లు మంటాను
ఏడుకొండలు దాటి
ఏడు నదులూ దాటి

రంగూల మేడలో
రాక్షసిని చంపేసి
చెరలోని కన్ననీ
చెరనుండి విడిపింతు...ఉయ్యాల...

జోకొడుతు చెప్పవే
ఊఁకొడుతు కలగందు...ఉయ్యాల...

3

వానాలు కురవాలి
వరి చేలు పండాలి
తెల్లాటి మబ్బులూ
నల్లంగ మారాలి
మూడు దుక్కులవాన
ముసురుగా రావాలి! వానాలు...

ఏపుగా చేలలో
ఎదగాలి మాపైరు
బారెడెత్తున కంకి
బంగారు పండాలి—! వానాలు...

కోయాలి పంటలూ
వేయాలి కుప్పలూ
పదిపుట్ల గింజలూ
పాలేరు తేవాలి

మా గాదె నింపాలి
మాదాసి దంపాలి
మాబొజ్జ నిండాలి—! వానాలు...

పాకిస్థాన్‌లో నా పర్యటన

వజీర్‌స్థాన్ ప్రకృతి రామణీయకత: పఠాన్‌లతో పరిచయము, సంభాషణలు.

ఇయాన్ స్టీవెన్స్

ఆంగ్లేయులలో వున్న ఒక సుగుణం వారు ఒకరి నొకరు నరుకుకోక పోవటమే నని—వారిలో ఇంతకంటె సుగుణాలు లేకపోలేదని నే ననుకుంటాను—జార్జి ఆర్వెల్ అన్నాడు. ఈ మాటయే గనక పఠానులకుకూడా వర్తించేటట్లయితే, వారి దేశం ప్రపంచంలోని సుందరతర ప్రదేశాలలో ఒకటిగా ప్రఖ్యాతివహించి, వివిధదేశాలలోని యాత్రికులకు విహారరంగమై వుండేది. ఈ దేశము నైసర్గికంగానే అతి శోభాయమానంగా వుంటుంది. క్రొత్త ప్రదేశాలపై మోజువుండే యాత్రికుల కందరికీ శరదృతువులోను, వసంతఋతువులోను, ఇతరప్రదేశాలకంటె వజీర్‌స్థాన్ ఎక్కువ ఆకర్షణీయంగా వుంటుంది.

పఠాన్‌లనుగాని, యాత్రికులనుగాని ఇక్కడ కాల్చిచంపటం, ఇదివరకటికన్న ఇప్పుడు కొంచెం తగ్గిందనే చెప్పాలి. నేను ఇక్కడకు వచ్చిన రెండవరోజు ఉదయమే రోడ్డుప్రక్కన రెండు చోట్ల చలికి గడ్డకట్టుకుపోయిన శవం ప్రక్కన విచారగ్రస్తులైన బంధువులు మూగివుండటం చూచాను. ఏదో కొట్లాటలో వారిద్దరూ చనిపోయారట. ఇటువంటి కల్లోలానికి పేరు పడ్డ వజీర్‌స్థాన్, సరిహద్దు రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలుకూడా, గత దశాబ్దంగా, ఇదివరకటితో పోల్చి చూస్తే, చాల శాంతియుతంగా వున్నవనే చెప్పాలి. కూలిపోయి, బాగుచేయబడకుండా వున్న వంతెనలెన్నో ఈ ప్రాంతంలో కనిపిస్తున్నాయి. 1930-40 సం. మధ్య ఎంతగా భీభత్సం జరుగుచుండేదో నిరూపిస్తాయి. గత జనవరిలో రమజక్ నుండి, ఇతర ప్రదేశాలనుండి, ఒక దుస్సంఘటనైనా జరుగకుండా సైన్యాన్నంతనూ తరలించగలగడం, ఇటువంటి పరిస్థితులలోకూడా, ఆశ్చర్యకరమైన విషయమే!

గత ఆగస్టు నెలలో జరిగిన చరిత్రాత్మకమైన మార్పు-పరిహద్దు రాష్ట్రంలోని జిల్లాలలో ఏ భీభత్సానికీ దారితీయకపోవటం కూడా ఆశ్చర్యకరమైన సంగతే! గత మే నెలలో నేను ఈ ప్రాంతానికి వచ్చినపుడు, ఈ ప్రాంతాలను గురించి వ్రాస్తూ, "మిన్ను విరిగి మీద పడనున్నది" అని వ్రాశాను. వ్యక్తులు బాగా ఉద్వేగపూరితులై వున్నారు; ఎక్కడ చూచినా ఆయుధాలు కనిపిస్తుండేవి; రాజకీయ పక్షాలకు ప్రత్యేకసైన్యాలు ఏర్పరచబడి, సమాయత్తం చేయబడినవి; కల్లోలం తప్పదనియే నేననుకున్నాను. కాని కల్లోలం జరగలేదు—ఒకవేళ జరిగినా, నేను భయపడినంతగా జరగలేదు; ఇతర ప్రాంతాలలో జరిగినంతగా జరగలేదు.

ప్రకృతి శోభ

ఇదివర కెన్నో మార్లు సరిహద్దు రాష్ట్రం వెళ్ళినాను గాని ఈ ఋతువులో ఎప్పుడూ వెళ్ళలేను. అంతేగాక, విమానయానమంటే పరతాపడే నేను ఇదివరకెన్నడూ ఈమార్గంలో విమానంమీద ప్రయాణం చెయ్యలేదు. ఈ శీతాకాలంలో, కలకత్తా మద్రాసుమార్గం ఎంత అందంగా వుంటుందో, లాహోర్—రావల్పిండి—పెషావర్ మార్గంకూడా అంత అందంగానే వుంటుంది. కలకత్తా-మద్రాసుమార్గంలో విమానంలోనుండి క్రిందకు చూస్తే, నీలపుసముద్రము, పసుపుపచ్చని సముద్రతీరము, ఆకుపచ్చని పొలాలు ఎంతో సుందరంగా కనిపిస్తాయి; అల్లాగే లాహోర్-పెషావర్ మార్గంలోకూడా నీలపుపర్వతాలు, తెల్లని మంచుతో కప్పబడివుండి ఎంతో ఆకర్షణీయంగా వుంటాయి.

ఫిబ్రవరి నెలలో వజీర్‌స్థాన్ ప్రకృతి అతి శోభాయమానంగా వుంటుంది. ఆకాశపుటంచులలో, ఆకాశము, పర్వతాలు కలుసుకున్నట్లు కనిపించేఅక్కడినుంచి, తెల్లనిమంచు క్రిందికి తొంగి చూస్తోందా అనిపిస్తుంటుంది. ఆ మధ్యప్రదేశమంతా కమిలిపోయిన నల్లరంగు వేయబడినట్లుండి మధ్యమధ్య అక్కడక్కడా అనేక రంగులు, గోధుమలుపు కొక తరహాగా మారుతూ, ఆకర్షణీయంగా వుంటుంది. అక్కడక్కడా, అస్థిపంజరాలవలె, తెల్లగా, ఆకులు లేకుండా మోడై నిలుచున్న లాంబార్డీ బూరుగ చెట్లు బారులు తీరి కనిపిస్తాయి. కొండలమీదనుంచి చిన్నచిన్న సెలయేళ్ళు, చల్లటినీళ్ళతో, మిలమిలా మెరుస్తూ, క్రిందకు ప్రవహిస్తాంటాయి. మంటిమిద్దెలతో నిండివుండి, పెద్దబురుజులుగుండా అతి జాగ్రత్తగా కాపలా కాయబడుతుండే గ్రామాలప్రక్కనే వుండే, ముదురాకుపచ్చగు బుర్బుగా వుండే ఆ చిన్నచిన్న పొలాలు, శూన్యంగా కమిలిపోయిన నల్లరంగులోవున్న ఆ మైదానాలలో అక్కడక్కడా కనపడుతూ, ఎప్పటికప్పుడు వినూత్నానందాన్ని కలిగిస్తుంటాయి.

ఒకరోడ్డు మలుపుతిరగంగానే కనిపించిన ఇటువంటి గ్రామం దృశ్యమొకటి నా మనస్సుకు హత్తుకుపోయింది. దుమ్మురంగులోవున్న ఆమిద్దెల మీదుగా కనిపించిన ఆ తెల్లటిమసీదు గోపురాలు పొడుగ్గా, ఎంతో అందంగా వున్నాయి. అదే షేవామసీదు. మీరాలీ, తాల్‌లమధ్యనున్న ప్రాంతంలో అత్యంత ప్రాబల్యం గల పీర్ నివాసాశ్రమం అదే.

మహాసూద్ యువకులు


పఠాన్‌లు మోటుగా, మొద్దుగా వుంటారుగాని మెదడు శూన్యమే నని మనం అనుకుంటూంటాము. బన్నూలో నేను కొందరు మహాసూద్ యువకులను కలుసుకున్నాను. సంవత్సరంన్నర క్రిందటివరకు వీరు పనీపాటా లేక కొండప్రాంతాల్లో తిరుగుతుండేవారు. మహాసూదులంటే సరిహద్దుప్రాంతా లన్నింటిలోను హడలే. వీ ళ్ళిప్పుడు ఒక పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ పాఠశాల ఒక మిషన్ వైద్యశాల ప్రక్కనే వుంది. కొన్ని దశాబ్దాలనుండి మహాసూద్‌లు తమ గాయాలను, జ్వరాలను నయం చేసుకోవటానికి ఆ వైద్యశాలకు వస్తూనేవున్నారు. ఈ రోజుల్లో, పాకిస్థాన్‌లో అందరికంటె సరిహద్దుప్రజలే కాశ్మీర్ పట్ల అత్యంతశ్రద్ధ చూపిస్తున్నారు. నేను మాట్లాడిన యువకులలో కొందరితండ్రులు ఇప్పుడు కాశ్మీర్ సంఘటనలలో పాల్గొంటూనే వున్నారు. నన్ను చూడంగానే, "మీ రెవ్వరు? ఎక్కడ నుంచి వచ్చారు?" అని క్రొత్తవాడిని వేసే ప్రశ్నలే నన్నూ వేశారు. నేను చెప్పాను. "అయితే మీ రిక్కడి కెందుకు వచ్చారు" అని అడిగారు. ఈ ప్రశ్నకు చాల వివరంగా సమాధానం చెప్పవలసి వచ్చింది. నేను ముగించానో లేదో అప్పుడే "అయితే, కాశ్మీర్‌ను గురించి మీ పత్రికలో ఏమి వ్రాస్తున్నారు" అని అడిగాడొకడు. ఏ సంగతైనా సరే సూటిగా అడిగి వేయటంలో పఠాన్ యువకులు చాల ఆరితేరినట్లున్నారు. పెషావర్‌లో నాకు విందుచేసిన విద్యార్థుల తెలివితేటలు కూడా నన్ను ముగ్ధుణ్ని చేశాయి.

గందరగోళంగా ఉత్సాహం

ఈ పదిహేను రోజుల పర్యటన విశేషాలు ఒక ఆనందదాయకమైన సన్నివేశాన్ని గురించి చెప్పి ముగిస్తాను. అది ఒక నాట్యం. తాల్‌లో నేను గడపిన ఆఖరు రోజున, కొండ జాతులకు చెందిన టోచీ స్కౌట్‌లు ఈ నాట్యం చేశారు. వీళ్ళ జుట్టు గిరజాలు తిరిగి వుంటుంది. ఖటక్‌లు నాట్యం చేస్తుండగా నే నిదివరకు చూశాను. కాని ఈ నాట్యానికి వెనుక పరదా వాస్తవమైన పర్వతమే కావటంవలన, నాట్యంబాగా రక్తికట్టినది. టూరీలు నాట్యం చేయటం నే నిదివరకు చూడలేదు. వీరు ఖటక్‌లకంటె కూడా బాగా నాట్యం చేస్తారు.

పఠానులు నాట్యం చేస్తుండగా వారి దేహావయవాలు చాల చురుకుగా, స్వభావ సిద్ధంగా జరుగుచున్నట్లుగా, మెలికలు తిరుగుతుంటాయి. చాలా విసురుగా మార్చినా వారి భంగిమలు చాలా అందంగావుంటాయి. విసురుగా భంగిమలు మారుస్తూ, మారుస్తూ, మధలో ఒక్కొక్కమారు చాల నెమ్మదిగా చేతులు త్రిప్పటము, నమస్కారం చెయ్యటము తల త్రిప్పుతుండటము చేస్తుంటారు; వారి భావాలను ఒక్కొక్కప్పుడు మాటలద్వారా—హృదయానికి హత్తుకుపోయే, విచారకరమైన ధ్వనులద్వారా—తెలియజేస్తుంటారు. ఇటువంటివారు రెండువైపుల, బారులు తీరి నృత్యంచేస్తుంటే, మధలో వృత్తాకారంలో ఖటక్‌లు నాట్యం చేస్తుంటారు. వీరుకూడా తల త్రిప్పుతూ భంగిమలు ప్రదర్శిస్తారుగాని అవి అంత అందంగాలేవు.

తమ మృదువైన శరీరాలను ఈ టూరీలు అందరూ ఒకేమోస్తరుగా వంచుతూ, వృత్తాకారాలలో నాట్యంచేస్తారు. తలలువంచినప్పుడు ఆ తలలమీదుగా, నల్లగా, నూనెరాసి నిగనిగలాడుతున్న ఆ గిరజాలజుట్టు వారి ముఖంమీద యథేచ్ఛగా పడుతూండటం ఆకర్షకంగా వుంది. డోలుదెబ్బకు, సన్నాయిశ్రుతికి అనుగుణంగా అందరూ ఒకేమారు, లయ తప్పకుండా, నెమ్మదిగా, క్రిందకూ, ప్రక్కలకూ మెలికలు తిరగుతూ నాట్యంచేస్తారు. అప్పుడు, ఒక్కమాటుగా, విసురుగా తల ఎలబడుతుంది; వుంగరాలు తిరిగిన ఆ గిరజాలు ఒక్కమాటుగా తమ యథాస్థానానికి హత్తుకున్నట్లు, కొట్టుకుంటాయి... ఒకవరసలో పొడుగాటి తొడిమలకు పూసిన పుష్ప-పువ్వుల నల్లటిరేకులు, సంగీత మారుతానికి ఒక్కమాటుగా వెనక్కిపడ్డట్లుంది ఆ దృశ్యం.



లండన్ కౌంటీకౌన్సిల్ (మన జిల్లాబోర్డు లాంటిది) వారు పిల్లలకు ప్రత్యేకం ఆయాశాస్త్రవిషయాలలో నిపుణులచేత ఉపన్యాసాలు ఏర్పాటుచేశారు. రోల్స్‌రాయిసు 'కంపెనీకి చెందిన డా॥ ఎస్. జి. హుకర్ 'విమానాలలో ఉపయోగించే జెట్ ఇంజన్లను గురించి ఉపన్యసిరించి, పిల్లలు అడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరాలిస్తూండడం ఈ బొమ్మలో కనిపిస్తోంది.


విమర్శకాగ్రేసరుల విపరీత విధానాలు

ప్రతికూల విమర్శల బారినుండి తప్పించుకొనుటకు యువకకళారాధకుల పైఎత్తులు

మామూలు పుస్తకాలు ఉత్తమగ్రంథాలుగా ఎట్లా మారుతాయనే ప్రశ్నకు సుప్రసిద్ధ చమత్కారి స్టీఫెన్ లీకాక్ యూనివర్సిటీ ప్రొఫెసర్ల ముద్రవల్ల అని సమాధానం ఇచ్చాడు. ఇది ఒక పుస్తకాల విషయంలోనే కాదు. సంగీతాది అన్నికళలలోనూ ఇంతే. కాకపోతే యూనివర్సిటీ ప్రొఫెసర్లకు బదులు విమర్శకులని అన్వయం చేసుకోవాలి.

కంటికి సొంపుగాను, చెవికి ఇంపుగాను ఉండే శిల్పాన్ని జనసామాన్యం ఆనందిస్తుంది. కాని కళాభిమానులని అనిపించుకోదలచినవాళ్లు ఈ విధంగా ఆనందించటానికి ఇష్టపడరు. పండితోద్దండులు, విమర్శకాగ్రేసరులు సనదు లిచ్చినవాళ్ళను మాత్రమే ఆదరిస్తారు. లేకపోతే తప్పకుంటాడు. అట్ట చిరిగిన రైలుస్టేషను నవలను శరత్ బాబు పుస్తకమని చెప్పగానే దానిని అమాంతంగా కబళించి కళ్ళు తేలవేసే వాళ్ళను చూస్తూనే ఉన్నాం.

ఇది ఒక మానసికదాస్యం. ముద్రకార్ల సమ్మోహనాస్త్ర ప్రభావం. శంఖంలోనుంచి వస్తే చాలు, తీర్థ మనుకుని నెత్తిన చల్లుకుంటారు. అది నిజమైన తీర్థమయినా శంఖం ద్వారా రాకపోతే తాకనైనా తాకరు. దీనివల్ల అనేక విషాద పరిస్థితులు దాపరిస్తున్నవి. ప్రతిభావంతులు ఎందరో పైకి రాలేక అడుగంటి పోతున్నారు. ప్రోత్సాహం, ఆదరణ లేక వారి కళ క్షీణించి పోతున్నది. విమర్శకాగ్రేసరుల దృష్టి వీళ్ళ దాకా ప్రసరించదు. ఒకవేళ ప్రసరించినా,



బ్రిటిష్ ప్రజాప్రతినిధుల సభ (కామన్స్ సభ)కు క్రొత్తగా కడుతున్న భవనం లోపలిభాగంలో జరుగుతున్న అలంకారం.

తమను రసజ్ఞులు కాదనుకుంటారేమోననే భయం వాళ్ళను పీడిస్తుంది. కళానైపుణ్యంతోను, శిల్ప చాతుర్యంతోను వాళ్ళకు నిమిత్తం లేదు.

ఈ మధ్య ఒకనాడు స్నేహితులందరం చేరి రేడియోలో ఫిలిం రికార్డులు వింటున్నాము. ఇంతలో ఏదో పనిమీద ఒక సంగీతవిద్వాంసుడు మా దగ్గరికి వచ్చాడు. అప్పుడు వినబడుతున్న పాట త్యాగరాజకృతి. ఈ పండితుడు కూడ మాతోపాటు కూర్చుని ఆ పాటను విని ఆనందించాడు. ఎట్లా ఉన్నదండీ అని అడిగాడు మావా డొకడు. "ఓ, చాలా బాగుంది. శెమ్మన్నగుడి శ్రీనివాసయ్యరేనా పాడింది ?" అన్నాడు విద్వాంసుడు. కాదండీ, ఫలాని సినిమాయాక్టరండీ అన్నాడు మావాడు. ఇంకా కొంతసేపు ఉండామన్న అని చప్పరించాడు. గాయక శిఖామణి. అందరూ నవ్వారు. మళ్ళీ వస్తానని నిష్క్రమించాడు పాపమా పెద్ద మనిషి.

ఏ కళలోనైనా కొద్దో గొప్పో పరిచయమున్నదని విర్రవీగే అందరి పరివర్తనా సాధారణముగా ఇట్లాగే ఉంటుంది. వెంకటస్వామి నాయుడుగారు ఫిడేలుమీద కృతిచేయటానికి చెవులు మెలేస్తుండగానే ఆహా ఓహో అంటూ తన్మయులయేవాళ్లు ఎందరో ఉన్నారు. టాగూరు గీతమని చెప్పి చేతికిస్తే 'అరె! ఏమి సింబాలిజం!' 'ఏమిమిస్టిసిజం!' అని లొట్టలు వేసిన రసికుడే ఆ రచన శ్రీశ్రీ దని తెలుసుకోగానే "అవును; అవిషయం కనిపిస్తూనే ఉన్న"దని బిడియపడకుండా ముద్రాధికారాన్ని దుబారాచేయటానికి ఇష్టపడక సులభంగా ప్రసన్నులు కారు. ఈ పూజార్ల వరం లేనిదీ వీరి అడుగుల జాడలలో నడిచే రసిక మహానుభావుల వరం అసలే ప్రాప్తించదు.

ఈలాంటి పరిస్థితులను ఎదుర్కొనగల నిబ్బరం బహు కొద్దిమందికే ఉంటుంది. చాల మంది అస్త్రసన్యాసంచేసిదాసోహం అంటారు. తక్కినవాళ్ళలో కొందరు కుక్కకాటుకు చెప్పుదెబ్బ అనే సూత్రాన్ని అవలంబించి అడ్డు వచ్చిన అటంకాలను యుక్తితో అతిక్రమించి వాళ్ళపాలిటి యమదూతలకు శృంగభంగం చేసి విడుస్తారు.

ఛాటర్టన్ అనే పదహారవ శతాబ్దపు ఇంగ్లీషుకవి ఇలాంటివాడు. చక్కని కవితాశక్తి ఉన్నవాడు. ఎంత మంచి పద్యాలు వ్రాసినా విమర్శకులు ఎక్కరానీయలేదు. ఇక కొత్త ఎత్తు వేయా లనుకున్నాడు. రచనాపద్ధతి మార్చి వేశాడు. పాతభాషను ప్రయోగించి పద్యాలు అల్లి ఎవడో పూర్వకవి వ్రాతలు తనకు దొరికినాయని ప్రకటించాడు. కళాభిమానులంతా ఉత్సాహితలూగారు మహోత్కృష్ట రచనలన్నారు. అసలు విషయం బయటపడ్డ తరువాత ఏవిధంగా సమర్థించుకోటానికి ప్రయత్నించారో ఊహించాలి.

పద్దెనిమిదవ శతాబ్దంలో అలెగ్జాండర్ పోప్ అనే గొప్పకవి ఉండేవాడు. ఆకాలంలో విమర్శకుల ప్రభావం వెలిగిపోతుండేది. కాని పోప్ పలుకుబడి వీళ్ళని మించి ఉండేది. పైగా తిట్టుకవిత్వంలో ఆయనతో సాటిగా పద్యాలు చెప్పినవాళ్ళు మరొకరులేరు. అయినా అతడు వ్రాసిన ప్రతిరచనను చించి చెండాడుతుండే వాళ్ళు. ఒకసారి పోప్ చక్కని పద్యాలు వ్రాసి అనామకంగా ప్రకటించాడు. ఈ విమర్శకులు వాటిని చదివి ఉప్పొంగిపోయినారు. పోప్‌ను అతిశయించే క్రొత్తకవి బయలుదేరాడని చంకలు కొట్టి ఆకాశ మంటేటట్టు పొగిడారు. వెంటనే పోప్ తనపేరుతో ఈ రచనను తిరిగి ముద్రించాడు. బోల్తాకొట్టంచాడని తెలుసుకున్న తరువాత ఈ విమర్శకులు చాలాకాలంవరకు నోరెత్త లేక పోయినారు.

ఇటీవల యుద్ధానంతరం ఇలాంటి గొప్ప మోసం ఒకటి బయటపడ్డది. నాజీనాయకుడు గొయెరింగ్ విఖ్యాతచిత్రకారుల చిత్తరువులను అపారంగా సేకరించాడు. వాటి విలువ కొన్ని కోట్లరూపాయలు ఉంటుంది. ఇవన్నీ మిత్రరాజ్యాల సైనికాధికారుల వశం అయినతరువాత వాటిని యథాస్థానాలు చేర్చటానికి పరిశీలించసాగం మొదలుపెట్టారు. ఈ అమూల్యనిధులలో పదిహేడవ శతాబ్దపు విఖ్యాత డచ్ చిత్రకారుడు వర్మియర్ వ్రాసిన 'క్రీస్తు-పతితురాలు' అనే చిత్తరువు కనిపించింది. దీని ఆచూకీ తీయగా హాలండులో ధనవంతుడైన మీగెరెన్ దీనిని గోయెరింగుకు కొన్నిలక్షలరూపాయలకు అమ్మినట్లు తెలిసింది. ఈ చిత్రం నీ కెక్కడిదని ప్రశ్నించగా ఇదేగాక మరొక అయిదు వర్మియర్ చిత్రాలను కూడ తాను ఇటలీలో ఒక కళాభిమానిదగ్గర కొన్నా నన్నాడు. మిగతా అయిదు యూరప్‌లోని గొప్ప మ్యూజియములవాళ్లు కొన్నారు.

ఇటలీ ఫాసిస్టులదగ్గరకొని జర్మను నాజీలకు అమ్మకంచేశా డనే నేరంక్రింద మీగెరెన్ను అరెస్టు చేశారు. జైలులో అత డొక విషయం తెలియచేశాడు. ఈ ఆరు వర్మియర్ చిత్రాలు అసలువి కావని తానే స్వయంగా చిత్రించానని ఒప్పుకున్నాడు. 1937-43 సంవత్సరాల మధ్య ఈ ఆరింటిని సృష్టించి దాదాపు ఒక కోటి రూపాయలకు అమ్ముకున్నాడు. అనేక కళా ప్రదర్శనాలలో ఈ చిత్రాలకు ప్రధానస్థానం ఇచ్చారు: ఇంగ్లండు, అమెరికాలలో ఉన్న సుప్రసిద్ధ కళావిమర్శకులు వీటిని వర్మియర్ వ్రాసిన ఉత్తమో త్తమచిత్తరువులని శ్లాఘించారు. ఇవన్నీ ఇప్పుడు ఫోర్జరీలే నని మీగెరెన్ తెలియచేయగానే వీళ్ళమీద బాంబు పడినట్లయింది. ప్రతిష్ఠకు భంగమయిం దనుకున్నారు. తాము శ్లాఘించిన చిత్తరువులు వర్మియర్ వ్రాసినవేనని, మీగెరెన్ నేరం తప్పించుకోటానికి అబద్ధం చెపుతున్నాడని అన్నారు. అంతేగాక మీగెరెన్ తాను చెప్పింది నిజమైతే మరొక చిత్రం తయారుచేయమని సవాలు చేశారు.

అప్పుడు మీగెరెన్ ఇట్లా అన్నాడు. "స్వంత పేరుతో నేను చిత్రించిన బొమ్మలు అమ్ముడుపోలేదు. ఒక్క విమర్శకుడైనా నాచిత్రనైపుణ్యాన్ని మెచ్చుకోలేదు. దరిద్రం అనుభవించలేక ఈవిధంగా వర్మియర్‌ను అనుకరిస్తూ చిత్తరువులు వేసి ఆయన పేరుపెట్టి ఎక్కడో దొరికిన నిధులని అమ్మకానికి పెట్టగా కోటీశ్వరుణ్ణి అయినాను." అని ఈ సవాలుకు సిద్ధమయినాడు. జైలులోనే కావలసిన సరుకు సరంజామా అంతా తెప్పించుకుని ఈవిమర్శకుల సమక్షంలో 'క్రీస్తు-పతితురాలు' అనే చిత్రాన్ని తయారుచేశాడు. ఎక్కడా తేడా కనబడలేదు. అందరూ విస్మితులైనారు. విమర్శకులు ఏదో గొణుక్కుంటూ కొంతకాలం అజ్ఞాతవాసానికి బయలుదేరారు. ఈమధ్యనే ఈవిమర్శకుల పాలిటి యముడు మీగెరెన్ మరణించినట్లు పత్రికలు ప్రకటించినవి.

ఇంతకూ చెప్పవచ్చింది ఏమిటీ అంటే, నంబిపెట్టిందే ప్రసాదమని అనుకోకూడదు. ఈభావం కళాభివృద్ధికాకుండా కళావైదగ్ధ్యానికి దారితీస్తుంది.


—శ్రీ జి. ఎన్. సూరి

నారసింహలేహ్యము

బంగారు చేర్పబడినది. మేహము, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని. పెరిదేపి-నెల్లూరు జిల్లా.



అందుకు శరీరములోపల పరిశుభ్రముగా వుండటమే కావలసింది. అంతకంటె సులభమైంది నిద్రపోయే ముందు రోజూ రెండు బైల్ బీన్సు బిళ్లలను సేవించడమే. వనస్పతి సంబంధమైన యీ విరేచనౌషధము, ఆహార ద్రవ్యములోని మలినమును తొలగించి, రక్తవాహినులను పరిశుభ్రపరచడమే కాకుండా, జీర్ణకోశాన్ని కూడ బలపరుస్తుంది.



బైల్ బీన్సు, మలబద్ధకము, పైత్యము, తలనొప్పి, లివర్ జబ్బులు, జీర్ణకోశబాధలు మున్నగువాటికికూడ చాలశ్రేష్ఠమైనవి.

బైల్ బీన్సు

BILE BEANS

క్రొంగ్రొత్త ఆరోగ్యాన్నీ, ఉత్సాహాన్నీ యిచ్చును.

ఏజంట్లు: మెసర్సు దాదా అండ్ కంపెనీ, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

సంకీర్తన కవులు :

తాళ్లపాక అన్నమయ్య

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య

సంకీర్తనకవులలో కృష్ణమాచార్యులకు తరువాతి పేర్కొనదగినవారు తాళ్లపాకవారు. వీరి కవిత తెనాలి రామకృష్ణకవికి గూడ ప్రశంసాపాత్రమైనది.

"చిన్నన్న ద్విపద కెరగును
పన్నుగ పెదతిరుమలయ్య పదమున కెరగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్".

ఈపద్యము వీరికి పద్య గద్య పద రచనయందు గల సామర్థ్యమును చాటుచున్నది. 'తాళ్లపాకవారి కవిత్వము కొంత నాపైత్యము కొంత' యన్న సామెత వీరి కవిప్రతిభకు విజయకాహళము! క్రీ. శ. పదునాలవ శతాబ్దములలో శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానములో వీరి వంశీయులు నాలుగు తరములవారు సంకీర్తనాచార్యులుగ వెలసిరి. వీరు నందవరీక శాస్త్రబ్రాహ్మణులు. భారద్వాజగోత్రులు.

కడపమండలములో రాజంపేట తాలూకాలోని 'తాళ్లపాక'లో వీరి పూర్వులు నివసించుచుండిరి. తాళ్లపాక కవులలో తొలివాడగు తాళ్లపాక అన్నమయ్య బాల్యముననే 'తాళ్లపాక' వదలి తిరుపతిలో స్థిరనివాస మేర్పఱచుకొనిరి. తిరుపతి చేరిన పిమ్మట వీరు వైష్ణవమతమును స్వీకరించి ముద్రాధారణాదిక మొనర్చుకొనిరి. అప్పటినుండి 'అన్నమయ్య' అన్నమయ్యంగారు లేక అన్నమాచార్యులు అయిరి. వీరు తమ పదునాఱవయేటనుండి శ్రీ స్వామివారి దేవస్థానములో శ్రీస్వామివారి సన్నిధిని దినమున కొక సంకీర్తనమునకు తక్కువకాని చొప్పున సంకీర్తనములు రచించి కీర్తించుచుండిరి. ఈ రీట్లు సుమారు ఎనుబదియేండ్లు అవిచ్ఛిన్నముగ శ్రీస్వామి వారి సముఖమున సంకీర్తనాగానము చేయుచుండిరి. వీరి శృంగార సంకీర్తనములకు తొలుత నున్న యీ గద్య చూడుడు—

'స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహనశక వరుషంబులు ౧౩౭౬ అగు నేటి క్రోధి సంవత్సరమందు తాళ్లపాక అన్నమాచార్యులు అవతరించిన పదాఱుయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహనశకవరుషంబులు ౧౪౨౪ అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ ౧౨ నిరుధానకు (తిరోధానకు?) తిరువేంగళనాథుని మీఁదను అంకితముగాను తాళ్లపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన 'శృంగారసంకీర్తనలు'—

అన్నమాచార్యులు క్రీ. శ. 1424 నుండి క్రీ. శ. 1502 దాక శ్రీస్వామివారి దేవస్థానములో సంకీర్తనాచార్యులుగ నుండిరి. క్రీ. శ. 1502 నుండియే యితనికుమారుడగు తిరుమలాచార్యుడు తనతండ్రియాజ్ఞమేరకు స్వామివారి కంకితముగా సంకీర్తనముల రచించుచు వచ్చెను. కావున అన్నమాచార్యుల వారు క్రీ. శ. 1502లో నిర్యాణము చెందినట్లు ఊహింపదగును తిరుమలాచార్యుల శృంగారసంకీర్తనములకు తొలుతనున్న యీ గద్య చూడుడు.—

'శాలివాహన శకవర్షంబులు ౧౪౨౪ అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ ౧౩ మొదలుగాను తాళ్లపాక అన్నమాచార్యులుంగారు తమ కొమారుండు తిరుమలాచార్యులను దినమొక సంకీర్తన శ్రీవేంకటేశ్వరునకు అంకితం చేసి చెప్పుమనంగాను విన్నపము చేసిన సంకీర్తనలు.

అన్నమాచార్యులు సంగీతసాహిత్యములయుక్ల సమానపాండిత్యము గలిగియుండిరి. సంకీర్తన లక్షణముల నిర్వచించుచు వీరు 'సంకీర్తన' మని సంస్కృతమున నొక లక్షణగ్రంథమును విరచించిరి. సంకీర్తన లక్షణకర్త యగుటచేతను, సంకీర్తనారచనమున వీరి కనిదంపూర్వమైన నిర్మితి సామర్థ్యముండుటచేతను వీరు 'సంకీర్తనాచార్య' లని విఖ్యాతి బడసిరి. ద్రావిడాగమమగు నాలాయిరదివ్యప్రబంధమును వీరు సాంగోపాంగముగా నధ్యయనముచేసిరి. అందుచేతనే వీరు 'ద్రావిడాగమసార్వభౌమ' లని, పంచాగమచక్రవర్తి' యని బిరుదముల నందిరి.

వీరి మనుమడు చిన తిరుమలాచార్యుడు (చిన్నన్న) యీతని చరిత్రమును ద్విపదలో రచించినాడు అందు అన్నమాచార్యుల మహిమాదికము లెన్నో యభివర్ణింపబడినవి. తెలుగు కవులను గూర్చి యితరులు రచించినవిగాని, తమకు తామే రచించుకొన్నవి గాని చరిత్రములు తెలుగులో నరుదనియే చెప్పవచ్చును. 'అన్నమాచార్యచరిత్రము' అట్టి చరిత్రములలో ప్రథమగణనీయమైన గ్రంథము. అందు ప్రఖ్యాత వాగ్గేయకారకుడు, కర్ణాటక సంగీతమునకు మూలపురుషుడు నగు పురందరదాసులవారితో అన్నమాచార్యులకు మైత్రి కలిగి యుండినటులు చేర్కొనఁబడినది. అన్నమాచార్యుల సంకీర్తనములను, పురందరదాసకీర్తనములను జాగ్రత్తగా పరిశీలింపవలసి యున్నది. అట్టి నిశితపరిశీలనము జరిగినయెడల వారి సంకీర్తనములలో, భావములలో సామ్యములు, నిక నెన్నో చరిత్ర సంప్రదాయరచనాదులకు సంబంధించిన విశేషములు వెల్లడి కాగలవు. అప్పుడు కర్ణాటక సంగీతమునకు పురందరదాసువలెనే అన్నమార్యులు కూడ ఎట్టి గట్టి పునాదులు వేసెనో తెలియగలదు.

అన్నమాచార్యులవారు సంస్కృతమున సంకీర్తన లక్షణమును, తెలుగున శృంగార సంకీర్తనములు, అధ్యాత్మసంకీర్తనములు, శృంగారమంజరి, శృంగారవృత్తపద్యాల శతకము (వేంకటేశశతకము) లను రచించిరి. అందు, శృంగార సంకీర్తనములలో శ్రీ వేంకటేశ్వరస్వామి నాయకుడు. కవి నాయిక. నాయికానాయకుల శృంగారాతిశయలు చిత్రచిత్రవర్ణనలతో చమత్కారములతో నలరారుచున్నవి. అధ్యాత్మ సంకీర్తనములు భక్తి ప్రధానముగా రచింపబడినవి.

'కంపాంతిక వేంకటగిరి పతేః ప్రశంసైవ సత్యా దినా నాస్తి'—'త్రిదశవంద్యుఁడగు తిరువేంకటపతి, వెదకి వెదకి సేవించుడి'—యన్న సందేశమును, జీవనపరమార్గమును అధ్యాత్మ సంకీర్తనము సంసారవిషయులం పటులగు భక్తులకు బోధించును. వీరి సంస్కృత సంకీర్తనలక్షము కానరాలేదు.

అన్నమాచార్యుల సంకీర్తనములు, అతనివే కావు, తాళ్లపాకవారి సంకీర్తనములన్నియు సంగీతమున, సాహిత్యమున సమానప్రాతినిధ్యము గలిగి యసమానమై వెలుగొందుచుండును. ఇక సాహిత్యదృష్టితో మాత్రము చూచిన వీరిరచనలు వెలలేని విలువరాళ్ళు. అపూర్వములయిన ప్రాచీనకవిప్రయోగముల నెన్నిటినో వీరు పుడికిపుచ్చుకొని తమరచనముల కుదురుకొలిపిరి. ప్రాచీనకావ్యములను మిక్కిలి యక్కఱతో శోధించి యందలి యపూర్వపదజాలమును తమ రచనముల వెలయజేసి సాహిత్యవిషయమునను తమ సంకీర్తనముల పుష్టిపఱచుకొన్నారు. అందుచేతనే వారి సంకీర్తనములు, వారి రచనములు నేడు మిక్కిలిగా నాదరింపబడుచున్నవి. చిన తిరుమలాచార్యుడు రచించిన 'అష్టభాషా దండకము' లోని గద్యలో అన్నమాచార్యుల వారి పలుకులు సరస్వతీ వీణాలాపములవలె మధురములు, హృదయంగమములు, శ్రావ్యములు నని ప్రశంసించినాడు.

ఇటీవల అన్నమాచార్యుల శృంగారసంకీర్తనములు కొన్ని ప్రకటితము లయినవి. అందలి యీ సంకీర్తనముల జిత్తగింపుడు.

పాలకుర్తి సోమనాథుడు పేర్కొనిన తుమ్మెదపదముల రచనవంటి రచనయిది! శ్రీ వేంకటేశ్వరుని తుమ్మెదగా సంబోధించి కీర్తించినది:—

శ్రీరాగం - ఏకతాళం

తొల్లిటివలెఁగావు తుమ్మెదా యింక
నొల్లవుగా మమ్ము నో తుమ్మెదా
తొరంపురచనల తుమ్మెదా కడుఁ
దూరేవు గొందుల తుమ్మెదా
దూరిన నెఱుఁగవు తుమ్మెదా మమ్ము
నోరగాఁ జూడకు వో వో తుమ్మెదా
తొలుప్రాయపు మింత తుమ్మెదా కడుఁ
దొలిచేవు చేఁగలే తుమ్మెదా
తొలుకరి మెఱుఁగవే తుమ్మెదా యింక
నలికేవుమముఁగని వో వో తుమ్మెదా
దొరవు వేంకటగిరి తుమ్మెదా మా
తురుమేల చెనకేవు తుమ్మెదా
దొరకె నీచనవులు తుమ్మెదా యింక
నోరు లెఱింగిరి గదవో వో తుమ్మెదా.

శ్రీ వేంకటేశ్వరస్వామిసన్నిధిని ప్రాతఃకాలమున బాడిన మేలుకొలుపు పాట యిది!

భూపాలం -

విన్నపాలు వినవలె వింతవింతలు
పన్నగపు దోమతెర పైకెత్తవేలయ్యా
తెల్లవారె జామెక్కె దేవతలు మునులు
అల్లనల్ల నంతనింత నదివో వారె
చల్లని తమ్మిరేకుల సారస్యపుఁ గన్నులు
మెల్ల మెల్లనె విచ్చి మేలుకొనవేలయ్యా
గరుడ కిన్నర యక్ష కామినులు గములై
విరహపు గీతముల వింతతాళాల
పరిపరివిధముల బాడేరు రాగాల నిన్నదివో
సిరి మొగము దెఱచి చిత్తగించవేలయ్యా
పొంకపు శేషాదులు తుంబురు నారదాదులు
పంకజభవాదులు నీపాదాలు చేరి
అంకెల నున్నారు లేచి అలమేలు మంగను
వెంకటేశుఁడా, రెప్పలు విచ్చిచూచి
రావయ్యా. స్వామివారికి నివేదనసమయమున జేసిన సంకీర్తన మిది—

కాంభోజి

ఆరగింపవో మాయప్ప యివె
చేరిన నేతులు పెరుగులును
తేనెలు జున్నులు తెంకాయపాలును
అనవాలు వెన్నట్లును
నానె బూరెలును నురుగులు వడలును
పోకములు బహుఫలములును
పరమాన్నంబులు పంచదారలును
అరిసెలు గారెలు నవుగులును
కరజికాయలును ఖండమండెగలు
పరిపరివిధముల భక్ష్యములు
కడు మధురంబగు కమ్మఁ బూరణపుఁ
గుడుములు నిడ్డెనకుడుములును
వుడిగోను నప్పాలు సుకినప్పాలును
పొడిబెల్లముతోఁ బొరటుమను
కాయపురుచులకు గనియగు మిరియపుఁ
గాయలు నేలకికాయలును
పాయరాని యంబాళపుఁ గాయలు
నాయతమగు దధ్యన్నములు
ఒడికపుఁ గూరలు నొలుపుఁ బప్పులును
అడియాలపు రాజాన్నములు
బడిబడిఁ గనకపుఁ బళ్లెరములతోఁ
గడు వేడుక వేంకటరమణా.

ప్రబంధరత్నావళిలో తాళ్లపాక అన్నమయ్య శతకములోనిదని పేర్కొనబడిన 'అరిసెలు నూనెబూరెలును నాగులు చక్కెర మండెగల్' ఇత్యాదిపద్యము పైసంకీర్తనముతో సంవదించుచున్నది.

పవ్వళింపుసేవ యప్పుడో లేక 'ఊంజల్' ఉత్సవసందర్భముననో చేసిన సంకీర్తన మయియుండును—ఈ సంకీర్తనము జూడుడు.

శంకరాభరణము

గుఱు తెఱిఁగిన దొంగ కూగూగు వీఁడె
గుడిలోన దాగెని కూగూగు
పెఁరుల దోఁచేని నీళ్లాడఁగానే
కోలని దరిని దొంగ కూగూగు
చల్లలమ్మంగ చనుకట్టు దొడికేని
గొల్లెతలను దొంగ కూగూగు
ఇల్లిల్లు దప్పక యిందరి పాలిండ్లు
కొల్లలాడిన దొంగ కూగూగు
తావు కొన్నదొంగఁ దవిలి పట్టుండీ
గోవులలో దొంగ కూగూగు
శ్రీవేంకటగిరి చెలువుండో యేమొ
గోవిదుఁడగు దొంగ కూగూగు.

సంకీర్తనము శృంగారవిషయకమే యయినను నొకొక్కచోట నదినిగూఢార్థప్రతిపాదకమయి దుర్భేద్యముగా నుండును. ఈ సంకీర్తనము చూడుడు —

మనములోని విభుఁడు మఱఁదుఁడే కాలంబు
నినుఁ గలయ నున్నాఁడు నీ కేలె వెఱత
వెలనాల్గువాఁడొకఁడు నిర్మలంబైన రె
న్నెలలవాఁడొకఁడు మూన్నెలలవాడొకఁడు
వెలుఁ గుంచ్రండైన నిజరూపుఁ డొక్కండు
వెలఁత యింతటి పనికె నీ కేలె వెఱత
ప్రొద్దుపొడుపులదొకటి ప్రొద్దుగ్రుంకులదొకటి
ప్రొద్దు వొద్దులకు రహి పొద్యొటి దొకటి
పొద్దితిఁంగిన దొకటి పొద్దెఱుంగని దొకటి
నిద్దంపుఁ బువ్వులకు నీ కేలె వెఱత
నిండుఁ జంచలమొకటి నిమిషమాత్రముదొకటి
వుండీట్లనె వుండి వుండి వుడివోవు నొకటి
కొండలలో నెఱొన్న కోనేటి రాయఁడు నీ
నిండుఁ గౌఁగిటఁ గూడె నీ కేలె వెఱత.

ఈ సంకీర్తనములోని చరణముల భావము స్పష్టముగా, సంపూర్ణముగా తెలియ కందలేదు. వీరి సంకీర్తనములు సంగీతసాహిత్యముల కు వాఙ్మయపుష్టి కొసఁగుటయేగాక యిరి రాగి రేకులపై వారికాలముననే చెక్కింపబడుటచే నానాటి లిపిసంప్రదాయరీతిభేదముల తెలుసుకొనుటకు దర్పణమువలె నుపకరించును. వారి సహాయమున నానాటి లిపిసంప్రదాయచరిత్రము విస్పష్టపరిజ్ఞానముతో తెలియవచ్చును.

హిందూవివాహము - సంతానము

శ్రీ వావిలాల సోమయాజులు

జాతీయ సభ్యత దేశంలో అభివృద్ధి కావటానికి రాజకీయవేత్తలూ, మతప్రవక్తలూ, సంఘసంస్కర్తలూ, తదితరులూ తలా ఒక పథకాన్ని తయారుచేస్తుంటారు. ప్రతివారికీ వారిపథకాన్ని అనుసరిస్తే అభ్యుదయం చేకూరుతుందనే నమ్మకం గాఢతరంగా ఉంటుంది.

దేశాభ్యుదయ మంటే—ఆదేశంలో నివసించే స్త్రీపురుషుల మానసిక, నైతిక, శారీరకాభ్యుదయం అని అంగీకరించవలసి ఉంటుంది. సంతానశాస్త్రము దీనిమీదనే ఆధారపడ్డది.

సంతానశాస్త్రమంటూ పుట్టి ఇంకా షష్ఠ్యతిక సంవత్సరాలు పైబడలేదు. కానీ అది నేటి సభ్యతా ప్రపంచంమీద ఎంతో భావవ్యాపనం చేసింది. అత్యుత్తమశ్రేణికి చెందిన మానవనిర్మాణానికీ, తన్మూలంగా మానవసంఘనిర్మాణానికీ, ఈశాస్త్రం ఎంతగానో ఉపకరించింది. ఉత్తమ సంతానాన్ని పొందే విధానాన్ని నిరూపించేదే సంతానశాస్త్రమని దానిని నిర్వచించారు గాని కొందరు, అది అత్యంత సత్యంకాదు.

ఈశాస్త్రం, జంతుపాలకుడు వాటిని అభివృద్ధి పొందించటానికి ఏ దృక్పథంతో వర్తిస్తాడో అదేరీతి మానవాభివృద్ధిని కోరేవాడు మానవజాతిని దర్శించవలసినదని కోరుతుంది. ప్రణయమన్నా, వివాహమన్నా, సంతానమన్నా లోకంలో పాతుకోబొయిఉన్న కొన్ని అభిప్రాయాలను దూరంగా ఉంచమని కోరుతుంది.

ఉదాత్తులనుగానో, నీచులనుగానో, బలవంతులనుగానో బలహీనులనుగానో ఆరోగ్యవంతులనుగానో, అనారోగ్యవంతులనుగానో వ్యక్తులను తీర్చి దిద్దేది ఏది?—అనే ప్రశ్న మానవుడికి సాజంగా కలుగుతున్నది. ఈ ప్రశ్నకు సక్రమమూ సమగ్రమూ అయిన సమాధానం కేవలం సంతానశాస్త్రం తప్ప మరొకటేదీ ఇవ్వలేదు.

జన్మించి జీవించే ప్రతిప్రాణికీ ఏర్పడుతూ ఉన్న ప్రతి లక్షణానికీ, ప్రతిగుణానికీ ఈ శాస్త్రం రెండు కారణాలను చెపుతుంది. అందులో మొదటిది ప్రకృతి (Nature); రెండవది పెంపకము (Nurture). జననకాలంలో ప్రాణికోటికే అబ్బే సమస్తమూ ప్రకృతి. తరువాత పోషణ విధానంలో కలిగే వాతావరణమూ, శారీరక సాంఘిక వైజ్ఞానికాది ప్రభావాలు అన్నీ పెంపకానికి సంబంధించినవి.

తల్లిదండ్రుల శుక్లశోణితాల సంయోగంవల్ల మాతృగర్భంలో ఒక చిన్న అండం ఏర్పడుతుంది. మన మనస్సు ఊహించలేనన్ని శక్తులు దానికి అప్పుడే సంక్రమించి ఉంటవనీ, ఆ సమయంలో ప్రకృతి భవిష్యత్తులో ఆ అండంవల్ల జన్మించబోయే బిడ్డభవితవ్యాన్ని సమస్తమూ నిరూపిస్తుందని సంతానశాస్త్రం పలుకుతూ ఉన్నది. అందువల్ల వంశపారంపర్యంగా వచ్చే ప్రకృతి శక్తికి ప్రాథమిక ప్రాధాన్యత ఉన్నదని మనకు అవగత మాతున్నది. శుక్లశోణితసంయోగం వల్ల ఏర్పడే అండానికి ప్రకృతితః కలిగే గుణాల ననుసరించే బిడ్డ పాలుతాగటమూ, పెరిగి పెద్దది కావటమూ జరుగుతుంది. అదికారణంగా కొందరు శాస్త్రవేత్తలు పుట్టుకను గర్భధారణ సమయంనుంచే పరిగణిస్తారు.

వ్యక్తులకు వైజ్ఞానికంగానూ, మానసికంగానూ, శారీరికంగానూ పుష్టిని కలిగించడంలో వంశపారంపర్యమైన ప్రకృతిశక్తి గొప్పదా, లేక వాతావరణశక్తి గొప్పదా, అనే అనుమానం అప్పుడప్పుడూ అందరికీ కలుగుతుంది. అటువంటి ప్రశ్న కలగటం సమంజసంకూడాను. అయితే దానికి తగిన సమాధానం ఇంతవరకూ దొరక లేదు. లోకంలో ఏ సాంఘికచట్టము వచ్చినా వాతావరణానికే విశేష ప్రాధాన్యత ఉన్నదనే నమ్మకంతో వస్తున్నది. రాజకీయవేత్తలూ, సంఘసంస్కర్తలూ దానికే విశేష ప్రాముఖ్యత ఉన్నట్లు పరిగణిస్తున్నారు.

"ప్రకృతి, పోషణలలో ఒకదానిని మించాలని ఒకటి ప్రయత్నిస్తే — రెంటికీ సమాన బలం ఉన్నప్పుడుకూడా ప్రకృతి జయించి తీరుతుంది. పోషణ, ఓడిపోతుంది. అయితే ఏ ఒక్కటీ యథాతథంగా మానవజాతినిగానీ, తదితర ప్రాణికోటినిగానీ అభ్యుదయ పథంలో నడిపించటానికి తమంతట తాము స్వయంశక్తాలైనవి కావు ప్రకృతిశక్తి చాలా గొప్పదైనా క్రమమైన వాతావరణం లేకపోవడంవల్ల అది లోపించవచ్చును. అంతేకాదు. ప్రకృతి, సహజంగా ఉన్న పాశవవృత్తినీ, శారీరికమైన అర్భకత్వాన్నీ బలహీనమైన మానసిక వృత్తినీ, వాతావరణం పోషణతో ఎంత ప్రయత్నించినా పూర్ణంగా మార్చలేవు" అని ఒకశాస్త్రవేత్త అభిప్రాయ మిచ్చినాడు. ప్రకృతిశక్తి (వంశపారంపర్యశక్తి) పోషణాశక్తికంటే అయిదు మొదలు పదిరెట్లు వరకూ శక్తివంతమైనదని సంతాన శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

'లోకంలో శక్తివంతమైనది మాత్రమే నిలుస్తుంది; అదే నిలవలేనని మొదట డార్విన్ మహాశయుడు ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అంటే ఆ సిద్ధాంతం లోకంలో జరిగే సమస్తహింసాకాండనూ ప్రతిఘటించకుండా చూస్తూ ఊరుకోమని కోరుతుంది. ఆ సిద్ధాంతాన్ని అనుసరించే జీవశాస్త్రజ్ఞులు (Biologists) కొందరు బయలుదేరినారు. అశక్తతవల్ల మరణించబోయే పసిపిల్లలకు పోషణ అనవసరము; వారు చనిపోవుటయే లోకానికి శ్రేయస్సు అని వారి అభిప్రాయం. కానీ, లోకములో ప్రాణికోటి ముఖ్యంగా—మానవుడు, అనంతమైన మానసిక పరిణామాన్ని పొందినాడు. ఇటువంటి ఘాతుక కృత్యాలకు అతను పూనుకోలేడు; ఆ అనాగరకస్థితిలో అతడు నిలవలేడు. కేవలం ప్రకృతి చేసే హింసావిధానాన్ని విప్లవతత్వంతో ఎదుర్కొని అరికట్టకుండా దాసోహం చెయ్యలేడు.

ప్రకృతిసహజమైన ఎన్నిక చేయగలిగేమాట వాస్తవము. కాని క్రొత్తవాటిని సృజించే శక్తి దానికి లేదు. వాతావరణానికే ఈ శక్తి వున్నది. ప్రకృతి త్రోసి పారవేసిన వాటికి ప్రాణం పోసే శక్తి దానికున్నది. మెండల్ మహాశయుడు ఉద్భవించి పై జాతికి చెందిన జీవశాస్త్రజ్ఞుల దృక్పథాన్ని మార్చినాడు. వాతావరణానికికూడ అనంతమైన శక్తి ఉన్నదనీ, దాని మూలంగా ప్రాణులు నూతన గుణాలను కొన్నింటిని సంపాదించుకుంటున్నవనీ నిరూపించి శాస్త్రజ్ఞలోకానికి చూపించినాడు.

ప్రాణిలోకంలో గుణాలు సుస్థిరంగా ఉండవనీ, మార్పును పొందుతూ ఉంటవనీ శాస్త్రజ్ఞులు అభిప్రాయము నిచ్చినారు. కొన్నిగుణాలు కొన్ని కాలాలలోనే ఉండి తరువాత మార్పు పొందుత వని వారి ఉద్దేశ్యము. వీటిని శాస్త్రవేత్తలు 'మ్యుటేషనులు' అన్నారు.

అది కారణంగా వృక్షజాతుల ఋతుకాలములో ప్రాణాండాలు (Germ-cell) ఏకమైనప్పుడు మొదటి జాతికంటే భిన్నమైన జాతిలక్షణా లేర్పడవచ్చునని మెండల్ మహాశయుడు పరిశోధనల మూలంగా నిరూపించినాడు. అంటే వాతావరణంవల్ల ప్రాణికోటిలో దాగి ఉన్న కొన్ని శక్తులు బహిర్గత మౌత వని తాత్పర్యార్థము.

అది సాంఘికం కావచ్చును. లేదా రాజకీయం కావచ్చును. వైజ్ఞానికమూ కావచ్చును, ఏ పథకానికైనా ఒకటే ఆదర్శం. ఉదాత్తమూ, ఉత్తమమూ అయిన మానవ సమాజాన్ని సృజించుకుంటూ పోషించుకోవటము దాని ధర్మమై ఉంటుంది. ఈ దృష్టితోనే ఏ జాతి పుక్కిటి పురాణాలైనా, అర్థం బద్ధం కనుపించని ఏ దేశంలోని ఆచార వ్యవహారాలనైనా శీలసంపత్తులనైనా విమర్శించవలసి వుంటుంది. ఏ జాతిఐనా ఎంతమంది ఉత్తమమానవులను సృజించింది వారి గుణగణా లేమిటి? ప్రపంచాభ్యుదయానికి ఆ జాతి చేసిన దోహద సేవ ఏమిటి?—అనే ప్రశ్నలు.

హిందూజాతి, సంతానాన్నీ—దాని లక్షణాన్నీ బాగా అవగతం చేసుకున్నది. అధునాతన కాలంలో పుట్టిన సంతాన శాస్త్రంలోని ధర్మసూత్రాలన్నీ హిందూజాతి వివాహ విధానంలో గోచరిస్తున్నవి. హిందువుల గృహ్యసూత్రాలూ, స్మృతులూ ఇంగుకు ప్రబలతర సాక్ష్యాలు. హిందువుల ధర్మంలో సాంఘిక జీవితం సంపూర్ణానాన్ని పొందింది ధర్మాన్నీ, స్మృత్యాదులనూ పాటింపకుండా చరించినవారికి శిక్ష 'పాపకూపం' అనే బెదిరింపు, లేదా సంఘబహిష్కృతి. ఇందులో మొదటిది ప్రాచీన కాలంలో బాగా పనిచేసింది. నేటి ప్రజాపరిపత్తులో జరిగే చట్టాలమీదకంటే వాటిమీదనే లోకానికి భయం విశేషంగా ఉన్నట్లు అవగత మౌతున్నది. నాలుగు వేల సంవత్సరాల నుంచీ నానా విధాలైన రాజకీయాలకూ, దండయాత్రలకూ, సాంఘికజీవన విధానంలో పరప్రభావాలకూ గురియౌతూవచ్చినా విశేషమైన మార్పులు హిందూ జాతి ధర్మాలల్లో కలగక పోవటం విశేషమైన ఆశ్చర్యం కలిగిస్తున్నది. అంతేకాకుండా హిందూజాతిస్మృతి, గృహ్యసూత్రాదుల ఆధిక్యమును వెనోళ్ళ చాటుతూ ఉన్నది.

ఈ గృహ్య సూత్రాలు గానీ, స్మృతులు గానీ మొదట కొద్దిపాటి సమాజాన్ని ఉద్దేశించి పుట్టినవి. తరువాత అనేక కారణాలమూలంగా అనేక జాతులు వచ్చి హిందూజాతిగా ఏర్పడ్డవి. ఆర్యావర్తపు ఎల్లలు హిమాలయాలు మొదలు కన్యాకుమారి వరకూ క్రమక్రమంగా పెరుగుతూ వచ్చినవి. అయినా సాంఘికస్థితిలో—లోపాలు లేవని కాదు—విశేషమైన మార్పులు కలగక పోవటానికి స్మృతికర్తల మేధావిశేష మే కారణమని ఒప్పుకొని తీరాలి.

యజుర్వేదంలో "పశ్యతి పుత్రం, పశ్యతి పౌత్రం, ప్రప్రజయా పశుభిః, మిథునైర్జాయతే యస్యైవం విదుషాగ్నిహోత్రం జుహ్వతి" అని పరాయిత బ్రాహ్మణం పలుకుతున్నది. వివాహం ఎందుకోసం? సత్సంతానం కోసం? అందుకనే మహాకవి కాళిదాసు రఘువంశాన్ని వర్ణిస్తూ 'ప్రజాయై గృహమేధినాం' అని అన్నాడు.

'అపుత్రస్య గతి ర్నాస్తి' అనే ఆర్యోక్తి లోకప్రసిద్ధమైనదే. అంటే భారతీయ వివాహం పాశవప్రేమకోసం కాదు. ఉత్తమ గతికోసం. అభ్యుదయంకోసం. సంతాన శాస్త్రం కూడా వివాహం అత్యవసరంగా చేసుకొనితీరాలెనని చెపుతున్నది. ఆర్యధర్మముకూడా భంగ్యంతరంగా వివాహం చేసుకోవలసినదేనని విధిస్తూ ఉన్నది. స్త్రీపురుష సంయోగానికి ఫలితాంశం సంతానం. సంతానంలేని దాంపత్యం పరిహాస పాత్ర మౌతూ ఉండటమూ, జీలతనాన్ని వహించటమూ ఇందుమూల ననే

కుమారుడు కలగట మంటే ఆర్యులకు ప్రజాపతిత్వం వహించట మన్నమాట! ప్రజాపతి కరుణా ప్రసాదాన్ని పొందటమన్నమాట!! అందువల్ల నిత్యబ్రహ్మచర్యాన్ని వారు గర్హించారు. వాడు 'ఘోటక బ్రహ్మచారి' అనే పలుకుబడిలో న్యూనత గోచరిస్తుంది. నిత్యబ్రహ్మచర్య మంటే కేవలం ఆత్మస్వరూపాన్ని చంపుకోవటమనీ, అది అవమానకర కృత్యమనీ ఆర్యుల తలపోత. అది కేవలమూ మాతాపితృత్వాన్ని (Parenthood) వహించటానికి జంకటం తప్ప అన్యంకాదని వారి అభిప్రాయం.

ఆర్యధర్మ శాస్త్రవేత్తలు పితృదేవతలను తృప్తి పొందించడానికి సూనుడు (పుత్రుడు) అవసర మన్నారు. వారి నిత్యనైమిత్తిక తర్పణాలకు సూనుడు అత్యవసరము. 'సూను'శబ్దానికి కొంగ్గ అని అర్థం. ప్రాణాంశాల సంయోగంవల్ల ఈ కొంగ్గ కలుగుతుంది. తండ్రే మాతృగర్భాన్ని చేరి కుమారుడుగా పుట్టి ప్రజాతంతువును పొడిగిస్తూ, జీవప్రవాహానికి దోహదసేవ చేస్తాడని వారి నమ్మకం. పితృదేవతలు ఈ ప్రాణసూత్రం తెగిపోకుండా చూమకోటానికి సృష్ట్యాది నుంచే వస్తూఉన్న వ్యక్తులు. దీనినే అధునిక పరిభాషలో చెప్పితే 'వైమనిజమ్' అనవచ్చును.

'జీవం ఒక ప్రాణాండంనుంచి మరొక ప్రాణాండానికి ప్రవహించే నదివంటిది' అని వెర్గసన్ అనే శాస్త్రవేత్త నిర్వచించాడు. అయితే ఆయన ఆర్యులు చెప్పినట్లు దానిని అడ్డుకోటం పాపం అని అనలేదు. శరీరము భగవత్ప్రసాదం, సృష్టికర్తృత్వాన్ని ప్రసాదించే శక్తిని ఉపయోగించుకోకపోవటము తెలివి తక్కువ. పూర్వులు లేకుండా తానింతవాడు కాగలడా? పితృభక్తి ఉన్నవాడు ఆర్యధర్మాన్ని అనుసరించి వివాహం చేసుకోవలసినదే; పితృఋణం సంతానముఖాన తీర్చుకోవలసినదే.

సాంఘికవ్యవస్థ ననుసరించి పరిగణించినా పుత్రుడు కలగటం కేవలము విజయంగా కనిపిస్తుంది. ఆ పుత్రుడు తనంతటి వ్యక్తై లోకంలో తన్ను మరపింపజేస్తూఉంటే ఆనందించని పితృహృదయం? ఏదేశంలో ఉంటుంది? కుమారుడు లేని స్త్రీ భర్త మరణానంతరం ఒక ఆబీర. 'పుత్ర'శబ్దంలో మరింత విశేషార్థం గోచరిస్తూ ఉన్నది. వ్యక్తి తన జీవితకాలంలో తీర్చుకోలేని కోరికల నన్నిటినీ తీర్చేవాడు పుత్రుడు. అతడు ఏ పాపాలు చేసినా తిరిగి కుమారుడికడు పున పుట్టి పాపాన్ని పాపుకుంటాడు. కుమారుని కనటం భారతీయునికి కేవలం పితృదేవతలకోసం కాదు; తనకోసం కూడాను 'ఆత్మజు' శబ్దంలో నావల్లనే పుట్టినవాడు; అన్యుడుకాడు అనే అర్థం అవగత మౌతున్నది. పితృదేవతా పూజనం అంటే ఏమీ వింత విశేషంగాదు. లోకంలో అంతర్వాహినిగా అనంతకాలం నుంచీ వస్తూఉన్న జీవనదిని దర్శించి ధ్యానించడం.

ఆర్యసంఘానికి అనార్యసంపర్కమూ కలిగింది. అందు మూలంగా అనేక విలోమ జాతులు ఏర్పడ్డవి. ఒకానొక కాలంలో వర్ణాంతరవివాహాలున్న ఆర్యజాతి లక్షణాలను మార్చుకొని ఏవర్ణంవారు ఆవర్ణంలో వివాహం చేసుకోవాలి అని నియమించుకున్నది. అయితే ఏ వర్ణంవారైనా వారివారి గోత్రంలోనుంచి కన్యకలను వివాహం చేసుకోకూడదనే నిర్ణయించినారు. అంటే ఆర్యవివాహంలో ఒక విధమైన కూటాంతరత (Exogomy) కూటబాహ్యత, (Endogomy) రెండూ ఉన్నవన్నమాట!

ఉత్తమ జాతులు (వర్ణాలు) అని అనిపించుకున్నవారు అనులోమ వివాహం పద్ధతిమూలంగా తక్కువ వర్ణాలవారిని వివాహం చేసుకోవచ్చుననే నియమం ఆచారంలోకి వచ్చినది. ఎక్కువ జాతికి చెందిన తండ్రికి కలిగిన కుమాళ్లు ప్రాచీన కాలంలో ఎక్కువ జాతివారై తదనుగుణమైన జనవాదికసంస్కారాలను పొందేవారు. కానీ తక్కువజాతి తండ్రికి పుట్టినవాడుమాత్రము తల్లిజాతికి రావటానికి వీలులేదు. దీనిని ఆధారం చేసుకునే మనుధర్మశాస్త్రంలో అనులోమ విలోమజాతి నిర్ణయం జరిగింది. వర్ణధర్మానికి మూలసూత్రం కులక్రమాగతశక్తి (Heridity). దానిని నిలపటానికే హిందూ ధర్మశాస్త్రజ్ఞులు ప్రయత్నించారు.

అయితే—భార్య ఎప్పుడూ తండ్రివైపు ఏడుతరాలలోనూ, తల్లివైపు 5 తరాలలోనూ ఉండకూడదు. ఈ నియమమూ కాలాన్నిబట్టి, స్థలాన్నిబట్టి, సందర్భాలను బట్టీ మార్పు పొందినట్లుకూడా నిదర్శనలు లేకపోలేదు. తండ్రివంశములో నుంచి వివాహం చేసుకోవటమనే ఆచారం క్రమక్రమంగా నశించి నిర్మూలితమై ఉంటుంది.

హిందూ సంఘానికి చాతుర్వర్ణం ప్రథమ విభాగం. అందులో ప్రతివర్ణములోను కొన్ని అవాంతర భేదాలు. ప్రతి అవాంతర జాతిలోనూ గోత్రవిభాగం ఏర్పడ్డది. ఇందులో కొన్ని వర్ణాల వారికి మొదట గోత్రాలు లేకపోయినా—లేకపోవటానికి కారణం అనాదినుం) ఆర్యులు కాకపోవటమేమో—తరువాత పురోహిత గోత్రాలను స్వీకరించినారు. అందువల్ల అలా ఏర్పడ్డ వంశాలలోనూ పూర్వం ఒకవేళ అవకాశం ఉన్నా తరువాత కాలంలో పితృ పక్షం నుంచి భార్యను స్వీకరించే అవకాశం తప్పిపోయింది.

(22 వ పేజీ చూడుడు)

మనుచరిత్రకావ్య రసతత్త్వ చర్చ.

[10వ పేజీ తరువాయి]

తరంగమండలాంతర
సరణిన్ ధరణీసురుండు సనఁడన నెదుటన్"

అలకానదీ జలకణముల విలిచిమై, కడిమి మొగ్గల కమ్మతావుల గొల్లగొని, గుండు తుమ్మెదల సంసెగు పాటలు దెసలు బ్రాక, గొండ్లి సల్పుచు చలిగాలి మొలకలు మెల మెల్లగా వీచెను. రకరకములగు పక్షుల పిండు తినుట, నిదురించుట, కిలకోరాడుట, చెంగలించుట, తేనె సెలఁవి యూట మున్నగు వివిధావస్థల విహరించుచుండెను. ప్రవరుడు అచటి రమణీయ ప్రకృతి దృశ్యము నంతయు తిలకించెను. హిమవన్మాహాత్మ్యమును వర్ణించెను. మంచుగొండపైన పార్వతీనాథుని మొదలగు దేవతాశ్రేష్ఠులకు లభించిన యుపకృతులను కొనియాడెను.

తలచిన మాత్రమున నీటినుండి యెగసి హిమవత్పర్వతసాను ప్రదేశమున ప్రాలి విహరించిన ప్రవరుడు ఓషధీమహిమ సడల వెడలిపోవు శక్తి గోల్పడి, యెంత విచారపడినను నిలుచేరు మార్గాంతరము గానరామి, ఏ పుణ్యాత్ముడైనను గన్పట్టి తన యూరికి బోవు త్రోవ నెఱిగింపగలడేమో, అను నాసచేసి యచటి కానలలోనల పరిభ్రమించుచుండె, "[illegible] ఘూర్ణితమగు నొక్క కోన" నేత్రగోచరమయ్యెను. ప్రవరుడదియొక మునియాశ్రమమని తలచెను. అచటికి బోవ నతనికొక యుపాయము దెలియును అని యాసపడెను. తత్కారణమున నతని దిగులు కొంచెము తగ్గెను. నతపాల సోపానముల మార్గమున కొండకొమ్మునుండి లోయకు ప్రవేశించెను. అతనికచ్చట నున్న "మణిస్తంభ [illegible] జెంగట" "తావుల్ క్రేవల జల్లు [illegible] కేసరంబు లీరంబుగన్ .. [illegible] భవనంబున్ గారడోత్కీర్ణమున్, ప్రవరుడు జూచెను. కథావాహినియందు నూతన ఘట్టము రానున్నది. కవిచంద్రుని శేఖ[illegible] త్రివస్తువు, చిన్నెలు చిత్రింపవలసిన తరుణమాసన్నమైన [illegible], మార్గాన్వేషణాసక్తుడై కొండంత [illegible] ప్రవరుడచటికి వచ్చియున్నాడు. అతని యున్నతికి దగిన పన్నాగ[illegible] నొకదానిని సిద్ధము జేయవలసి యున్నది. కావున ప్రబంధకర్త నూతన పాత్రయొక్క వైభవ[illegible] దగునట్టి అతిధిసత్కార కార్యాచరణమున కవి నాలుగైదు పద్యముల నే ధ్యారచన మొదలిడెను. రానున్న పాత్రయొక్క సుందరమందిరమును, దానికందము సంపాదించుచున్న పూవు దీవెలను, పంచశిలలను దోలంత గవి మన కనులయెదుట బెట్టి యున్నాడు. తద్భవనవిభవమున కా పారు డస్సెరువడి కొంచెము సమీపించెను. ఇంటికిని బంగలికిని అలిబిల్లిగనల్లుకొనియున్న తీవతొగల చాటునకు దప్పి యుంచి వేసమును కవీంద్రుడిక ప్రవరునకు జూప దలచి చక్కని యువామయము బన్నెను. అందుకు ప్రకృతియు సహకరించినది.

"మృగమద సౌరభవిభవ ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీ [illegible] స్థగితేతర పరిమళమై మగువ పొలుపు దెలుపు నొక్క మారుత మొలసెన్" ప్రవరుడా వాసనగాలి వీతెంచు త్రోవబట్టి చని, ఆ జగాహ్వానముని యాసవసి, చేరి చూచెను. అచట నొక "విస్ఫుల తా విగ్రహ, శతపత్రేక్ష, చంద్రాస్య, చక్రస్తని, నతనాభి"యైన "[illegible]" నొక మగువ నారీరత్న మున్నది. ప్రవరుడామెనే జూచెను

ప్రకృతిం వర్ణించకముందు గాణాచియగు హిమవన్నగస్థిత సౌందర్య విశేషము తెల్సి యుండె. వసంతుయ్యెను అప్పటి జూచి యీ జూపుట్టలుగనే పంచెను. అచటి మలయానిల, నిర్ఝర, ఉపవన, సువల్లీ, గానప్రదేశ, రత్నకందర ప్రముఖములు నొక్కటియు బవరుని శారీరక, మానసిక, సుఖానుభూతి జోక్కించెనో; లేదో చెప్పజాలము కాని "[illegible] రంగంబున దరంగితంబగు హర్షోత్కర్షంబున, వరవారాయణ చరణముల బరిగిన [illegible] లాంతర సరణిని నడచెను" ఈహర్షోత్కర్షము నరనారాయణాశ్రమమును బదరిక సందర్శనకారణమున నని నిశ్చయము. విశ్వవిదితి విశ్వరించు మున్న మ్ముసంఘముల గాత్రము "పత్రికించెను" అనివార్తము పెద్దన చుక్కనగ తెల్పి చెప్పె, "అతిశయించి మానసికోత్సాహమున నగ్గిరి కటకతట నిరంతర తరుగహన గుహావిహార తత్పరమతియై" సాగి నడచె ననియు, భగీభాగులకు సంబంధములగలవోటులు, నార్యము వజాని ప్రవరు డాత్మయందు హర్షించి యెన్నగ సర్వాతిశాయిత్వము నభినుతించె ననియు వివరించెను. దేవతాసంగతిగల ప్రదేశము నతివర్ణించుట, సమష్టిరికొంచెను గూర్చి [illegible] ప్రశంస తప్ప నితరవిషయములమాదిరి ప్రవరుని [illegible] ప్రసరింపలేదు [illegible] పుష్ప ప్రేమతోషితులై విహరించు తావు లెన్నటని అచట గలవ ఇంద్రియసములను విషయముల [illegible] కలుపు తెత్తిచి ప్రియులకై ప్రేయసులు, ప్రేయసులకై ప్రియులను వేంచు మనోహర ప్రదేశములు గలవు. దేవగంధర్వ కాంతల విలాసవిహారపు చోటులు గలవు అందొకటియు నా బ్రాహ్మణుని మనస్సుని ఆకర్షింపజాలవయ్యెను! ఇదియు నిర్జితేంద్రియునకా! పతితనొక వింత "గంధర్వయక్ష గానఘూర్ణితమగు కోనను, మునియాశ్రమ" మనియు, "గారడోత్కీర్ణము" దివ్యస్త్రీ నివాసమునగు సౌధరాజమును (సామాన్యము) జనాన్వి షలమనియు భావించెను నడచుచున్న "మణిస్తంభంగణ" గాని కేత్రపర్వము నాపాదించుచు "విచిత్రోదంచిత సౌభాగ్యగరిమ" ప్రభాసించుచున్న భవనముగాని, తత్పరిసరకాయమాన లతామండపనికరముగాని ప్రవరునివలన ప్రశంసింపబడలేదు. సచేతనములు, సశ్యగోచరములును అగు సుందరీజన మంద మధుగానలోకనములే యతని "వైరాగ్యమున జేసి" వెలిసెనవి. ఇక నిర్జీవప్రకృతి యాతనికి మనోవికారము దూర్పజాలునా! ప్రథమాశ్వాసమున వర్ణించిన ప్రవరునియొక్క స్వభావమునకు దగిన లీల పర్వతవిహార సందర్భమున గూడ నతని పరిశుద్ధ బ్రాహ్మణలక్షణములకు వెలితి రాకుండ పెద్దన కవి పోషింపగలిగెను. ప్రవరుని పశ్చాత్తాపము గూడ దీనిని సమర్థింపగలదు.

ద్వితీయాశ్వాస మొక చిన్న నాటకరంగమని చెప్పవచ్చును. కవితల్లజుడీ పట్టున గల్పించిన నేపథ్యము, అచట జూపిన ప్రకృతివిలసనము, సమావేశము జేయబడిన పాత్రలు, వారి సంభాషణములు సహృదయ హృదయంగమములు అపూర్వములు. స్వధర్మాచరణ నిరతుడు, నిరతాగ్నిహోత్రి, "బుద్ధిజాడ్యజనితోన్మాదుడు" అగు శ్రోత్రియ బ్రాహ్మణకుమారుని దెచ్చి హిమనగకందరమునకు దార్చి, దివ్యస్త్రీ శృంగార భావ నికషోపలమున నతని సౌశీల్యము నొరవెట్టి యరసి, తన్మూలమున లోకులకు నీతి బోధింపనాంధ్రకవితాపితామహుడీ ఘట్టమున దన అసాధారణ ప్రతిభ ప్రకటింప సమకట్టెను. మనుచరిత్రమున నీ భాగము రసభరితమనుట సమంజసము రససమంచితమగు కథను, కల్పించక మగుదానిని గదా రచింపవలయును? కావుననే కథామాతృకయగు మార్కండేయ పురాణమునమించి గొనన్య సాధారణ కల్పనావిశిష్టమై జిగిమీఱు తన కవితామృతధారాముపునఁ జుబ్బన జాలుగొల్పి పెద్దన కృష్ణరాయలచేత బల్లకి బట్టి యెత్తించికొని "ఆంధ్రకవితాపితామహుడ" ను బిరుదగాంచెను. త్రోవజూపు "నొక తపోధనుడిచట లేడో?" అని వెదుకుచు వచ్చుచున్న ప్రవరుని యన్వేషణగను చూచినట్లు లోకపద్యములో మాత్రము మార్కండేయ పురాణమున నున్నది. ఆ పద్య మిది.

> "అంత కతండతం గూఢము హి-
> మాద్రికటమున సంచరించు వి
> భ్రుని మకరాంక ఎన్నిక వ
> గాఢినివాం జను నొ క యప్సరో౦
> గన లలితాంగకాంతిజిత
> కాంచనవిభ్రమ చంచలాబ్జలో
> చన కలహంసయాన కని
> సంభ్రమయుతసంగతాంతరంగయై"

మనుచరిత్రమున నిటులుగాక రంభోపమమున కనువగునట్లు ప్రాతిల యొక్కతికి, గొంవమునకు వలయు సమగ్రవర్ణనములు, సన్నివేశములు, సంభాషణలు నీ యాశ్వాసమున గల్పింపబడినవి. ఆయా పట్టులకు సరిపోవునట్టి "శిరీషకుసుమపేశల సుధామయోక్తు"లుపయోగింపబడినవి. అందువలనే కవిగారలందరిలో పెద్దయే నాడు మకరాంకశశాంక మనోజ్ఞమూర్తి, అతిథ్యతరువిరాసుడు, ధనాఢ్యుడు" అయ్యాగ్రవరాఖ్యుడు, "అవిభాజ్య నిర్మల ధర్మకర్మదీక్షాపతంత్రుడు, అనారతాధ్యాపన తత్పరుడు, వైరాగ్యమునజేసి కాంక్షసేయు వాడు కామునకు భోగభాగ్యమైన చదనము గలవాడు, యజ్వ అభ్యాగతసేవాపరతంత్రి సకల జీవనుడు"—అను పరిపూర్ణ బ్రాహ్మణయోగ్య గుణములకు నెలవైనవాడు, ప్రథమాశ్వాసమున కరించెను తత్కార్యాచరణమున గాంచి శమదమాది లక్షణవిశిష్టుడగు నిర్మలసత్త్వగుణాభవమున సృష్టివడిన బ్రాహ్మణకుమారుని యాత్మ "కుటుంబజంబాలపట మగ్గు"తనూడి సాధించుకొను నౌషధమహిమ పరీక్షణసేయుచు, "అనూనతీర్థసంస్నానాభిలాషము" ఉత్పాదించుచుండు సిద్ధుడు నతడు "తీర్థసంవాసులేతెంచినారని నిన్న నెరుగగా నేగ, నంతదనుక నరిగిపోయి, తెరపిదముల నెఱగ యింటికి దెమ్మ"ని వారివారి వార్తల నరసి తెలిసికొనుచుండువాడు. కావున నా గృహస్థత్వము సిద్ధమూర్తి కనుకంపమును వడసి "అతని మాత్రమున మీరశిష్యులైన నన్ను ధన్యాత్మునిగా జేయరే" అని కోరి, కోరి, హిమవద్గిరి యాత్ర కఱిగెను. ఈ లక్షణములన్నియు ప్రవరుని పరిశుద్ధాస్తికభావమును, సౌమ్యజీవితమును, మానసిక వికారరహిత వైరాగ్యజనిత నిర్వేదమును, అతని ఆకర్షణీయను, విస్పష్టముగ జాటి చెప్పుచున్న యని సందిష్టముగ నిర్వహించిన ప్రవరగుణవిశేషాదికములను యథాక్రమముగ తేదగినంత స్థాయికి దెచ్చి రసోత్పాదన కార్యమునకు సముకట్టుటకు గవి నిశ్చయించెను. అందుకు ద్వితీయాశ్వాసమునే తగినటుల జేసికొని, దానిని మనోజ్ఞప్రకృతిచిత్రముల జేనియసోన లుట్టు నరసవచోరచన జిగిమీఱ, నపూర్వకల్పనా సమృద్ధిచే నలంకరింప దొరకొనెను. పాత్రల సిద్ధపరచి రంగస్థలమునకు దెచ్చెను.

ఇక నితర వస్తుసాదృశ్య సన్నికర్షణములగాని గుణదోషనిర్ణయ మొనర్చి శుద్ధ పదార్థ సిద్ధాంతమును స్థాపించ వలయుటను ప్రవరతత్త్వ నిర్ధారణ మొనర్ప దగిన యవసరము కలిగినది. కావున దత్పరీక్షకుగా నెలకొల్పబడిన రంగము "గారడోత్కీర్ణ దివ్యసుందరీభవనము" అతడు చూచిన "మరున్నారీరతనమే" వరూధిని.

ఇది తప్పు...

(11వ పేజీ తరువాయి)

"తప్పకుండా వెళ్ళాలా?" జాలిగా శివరావు.

"శ్రీ! కూర్చోవ్! నువ్వుకూడా ఓ కప్పు." సిగ్గుపడుతూ, మాటలకు తడుముకుంటు — "శ్రీ! నిన్నటి నాచర్యగురించి నీకు చెప్పాలనుకున్నా" అన్నాడు టీ్రేకేసి చూస్తూ శివరావు

శ్రీ మౌనం వహించింది. అతను చెప్పబోయేది ఏమిటా అని ఆలోచిస్తోంది.

"శ్రీ! మొదటిలోనే మాటాద్దామని ఎంతో ప్రయత్నించా నిన్ను వివాహమాడిన ఘడియ నుండి అసలు యింకెప్పుడు త్రాగకూడదని గట్టి నిశ్చయం చేసుకున్నా కాని.. నిన్నరాత్రి మాత్రం నిగ్రహించుకోలేకపోయాను. చివరకు నా బాల్యస్నేహితుడు కేశవుని అందరితో, ఆ ఉత్సాహంలో చూసేసరికి... నాకు తెలియకుండా అయిపోయింది, నిన్నరాత్రి నిన్ను వినంగా నా పశుత్వరూపంతో భయపెట్టినందులకు చాలా విచారిస్తున్నా. నిజానికి నా మనస్సు స్వాధీనత తప్పటంవల్ల అట్లా చేయించింది అయితే ఆ క్షణంనుండి నువ్వు నన్ను ద్వేషించుకుంటావని నాకు తెలుసు. కాని.." అనేసి మరి మాట్లాడలేకపోయాడు

"లేదు" శ్రీ ఆనందనామనస్సుతో, మెల్లిగా "మిమ్మల్ని అపార్థం చేసుకోలేదు కాని నిన్న మిమ్మల్ని ఆ విధంగా చూసేటప్పటికే నా మనస్సు చెదరిపోయింది. ఆ క్షణం గూర్చి, బాధ భరించలేక నాలోనే నెంతగా ఏడ్చానో! విచారించి ఏమిలాభం. ఆ తరువాత నెమ్మదిగా పరిస్థితులు అవగాహన చేసికొని ఆలోచించా. నేనే బజారుకు పోయినప్పుడు బట్టల షాపులో వివిధరంపులతో, అచ్చుబడిన మీఆమిట్లు గొలిపే ఒక చక్కని చీరను చూస్తే నామనస్సు ఎట్లా వుంటుందో అనుకున్నా! నిజానికి మీమనస్సు అంతేగా! కాని నన్ను మిక్కిలి బాధించిందల్లా నానంది యిన్నాళ్లూ మీరీ విషయం మాకగపడచడమే! నేనంత వినగా నిదానవానాతో ఎందుకు చెప్పకూడదు?—మీరుత్రాగిన రాత్రులు—క్లబ్‌లో వుండిపోయినరోజులు... నన్నుకూడా తెలుసుకోనీయండి. నిజపరిస్థితులు తెలుసుకుంటే అభ్యంతరం మీకేం, ఇంకను, ఆ నిశీథిలలో నిరీక్షిస్తూ యీవిధంగా మరో రాత్రి బాధపడకుండా పోతుందిగా! మీకొరకు యిన్నాడెంతగా బాధపడ్డానో తెలుసా? ఎంతగా బాధపడుతూవుంటానో తెలుస్తే మీరీ విధంగా [illegible]."

అవమానం, అభిమానం, పరితాపం, పశ్చాత్తాపం. సౌహార్దం ప్రేమ శివరావునేత్రాల్లో ఆక్షణంలో వెల్లివిరిశాయి.

ఆనందంతో "శ్రీ. నా శ్రీ" అంటూ ఆమె నందుకోబోయాడు

'యే ముఖశ్రీతి మాటలకేం' అన్నట్లు "ఉహూఁ!" అని హుంకరించి టీకప్పు పేకరణలో వుంది. శ్రీ

టీ్రే తీసుకుపోతున్న శ్రీని గుమ్మంలోని తెర దాటకుండా "అమ్మ దొంగ! ఎంత నాటకమాడావ్" అని అందుకొని తెరచాటుకే "శ్రీ! యీసారి నీవే జయించావ్! ఇదిగో శివరావుకి శిక్ష" అంటూ ....



గ్రంథ పరిచయము

ఆంధ్ర హోమ్యోపతీ

బెజవాడ తాలూకా హోమ్యోపతీ ప్రాక్టీషనర్స్ - సోసియేషన్ తరఫున ప్రకటింపబడుచున్న మాసపత్రిక. సంపాదకుడు డం. ఆర్. కె. శర్మ. హోమియోపతి వైద్యప్రాముఖ్యమును గురించి, కొన్ని వ్యాధులయొక్కయు, కొన్ని మందులయొక్కయు లక్షణములు, గుణములను గురించి ప్రత్యేక వ్యాసములతోను, హోమియోపతి డాక్టరకు ఉపయోగకరముగ నుండు ఇతర వార్తలతోను ఈ పత్రిక ప్రథమ సంచిక, చక్కని ముద్రణతో వెలువడినది. 80 పేజీలు. సంవత్సర చందా ఆరు రూపాయలు. వివరములకు మేనేజింగ్ ఎడిటర్ 'ఆంధ్ర హోమ్యోపతీ', గొల్లపల్లి, కృష్ణాజిల్లా

* * *

శ్రీ వైఖానసము

రచయిత. డా|| నారాయణం కేశవాచార్యులవారు, ఏ. ఎమ్. ఏ. సి. టంగుటూరు. పేజీలు 68. శ్రీ వైఖానస మతప్రచారిణీ మండలివారి ప్రథమ కుసుమము.

మనదేశమునందలి విష్ణ్వాలయములలో వైఖానసులను వైష్ణవశాఖ బ్రాహ్మణులు ప్రాయికముగా, అర్చకులుగా నున్నారు. బహుఅల్పసంఖ్యాకులగుటచేతను కేవలము అర్చకత్వము, వైద్యవృత్తులపై ఆధారపడియుండుటచేతను, పేదలుగా నుండుటచేతను వీరు ఉన్నతస్థితిలో లేరు. గ్రంథకర్తయన్నటు "పురాగల్పన నిప్పుగా లోనున్నారు" తిరిగి అభివృద్ధిలోనికి తీసికొనరావలెనను మహోద్దేశ్యముతో డా|| నారాయణం కేశవాచార్యులవారు వైఖానస మత ప్రచార మండలి నొకదానిని స్థాపించి దానియందలి ప్రథమ కుసుమముగా 'శ్రీ వైఖానసము' అను చిన్నపొత్తము నను వెలయించియున్నారు.

విఖనసమహర్షి పుట్టుపూర్వోత్తరములు—బ్రహ్మాండాది పురాణములోని వైఖానస ప్రశంస—వైఖానస వాఙ్మయము, వారి ఆయుర్వేద విజ్ఞానము—వైఖానస అర్చకత్వమునందలి విశిష్టత మున్నగు విషయములనుగూర్చి వీరు సంగ్రహముగా వ్రాసియున్నారు. శ్రీ రామానుజులు, శ్రీ వాసుదీక్షితులు, అష్టభాషాచక్రవర్తి శ్రీనివాసాధ్వరుల విషయమై ఉజ్జ్వలమగు ప్రస్తావన కలదు.

వైఖానసము అనాది సిద్ధమైనదని, వేదసమ్మతమైనదని, పవిత్రమైనదని వీరు సప్రమాణముగా నిరూపించియున్నారు. ఆంధ్రాంగ్ల సంస్కృతగ్రంథముల ననేకము అవలోడనగావించి, సమన్వయపరిచి ఈ గ్రంథమును చక్కని భాషలో హృదయంగమముగా వ్రాసియున్నారు.

వీరి కృషికి వైఖానసులమాత్రమేగాక అందరూ చేయూత నొసంగదగుదురు.

* * *

బలిదానం

రచన: యస్. సుందరాచారిగారు, భారతమాతావీథి తాంబరం, మద్రాసు. వెల రెండణాలు.

గాంధీమహాత్ముడు గుండుదెబ్బకు ఆహుతియై ఆత్మార్పణచేసిన జనవరి 30-వ తేదినాటి సంఘటనను ఆద్యంతముగా, కరుణరసము చిప్పిలునట్లు, కమ్మని కవితతో వర్ణించుచున్న గేయము. కొలదికాలములోనే ఈ గేయము చక్కని జానపదగీతమై, శాశ్వతముగా నిలిచియుండగలదు.

* * *

భారత కమ్యూనిస్టుపార్టీ—
దాని నిజస్వరూపము

తూ. గో. జిల్లా కమ్యూనిస్టుపార్టీ 4 వ మహాసభ కార్యదర్శి నివేదికలోని కొన్ని ముఖ్య అంశాలు, భారత కమ్యూనిస్టుపార్టీ పంథా-కార్యక్రమము అను పుస్తకము నుండి, పార్టీ నిర్మాణం అను పుస్తకమునుండి కొన్ని ముఖ్య అంశాలు సంగ్రహించి, కమ్యూనిస్టుపార్టీ నిజస్వరూపమును తెలియజేస్తూ చక్కా వెంకటరత్నంగారు ఈ చిన్న పుస్తకమును ప్రచురించారు. పేజీలు 16. వెల రెండణాలు ప్రతులకు: పైనంపాటి శ్రీనివాసరావు, రామచంద్రరావుపేట, ఏలూరు.

గ్రంథ స్వీకారము

అష్టావక్ర చరిత్రము

ఆధునిక పద్యకావ్యము, ద్వితీయ ముద్రణము. కవి: శ్రీ బులుసు వెంకటేశ్వరు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి ఉపోద్ఘాతము. శ్రీ విక్రమదేవవర్మగారి ఆశయములకూడ ముద్రింపబడినవి. పేజీలు 74 వెల రూపాయిన్నర. ప్రతులకు శ్రీ బులుసు వెంకటేశ్వర్లు బి. ఏ., రామారావుపేట, కాకినాడ

అమరజ్యోతి

కవి: శ్రీ తమ్మల సీతారామమూర్తి చౌదరి. గాంధిజీనిర్యాణమును గురించి వ్రాయబడిన పద్యకావ్యము. చిన్నసైజులో 44 పేజీలు. వెల ఎనిమిదణాలు. ప్రకాశకులు: రామమోహన గ్రంథమాల యనమలకుదురు (బెజవాడ).

* * *

గాంధీమహాత్ముని దశావతారములు

రచన: శ్రీ నారుమ కృష్ణారావు. ప్రకాశకులు: రాజు బుక్‌డిపో, రాజమహేంద్రవరము. పేజీలు 48 వెల 12 అణాలు.

* * *

తిక్కన

గద్యనాటిక. రచన: శ్రీ మండలపర్తి ఉపేంద్రశర్మ, ఎం. ఏ. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి పరిచయముతోను, శ్రీ శివశంకరశాస్త్రిగారి ప్రస్తావనతోను 91 పేజీలు. వెల రూపాయి. ప్రతులకు: ప్రాచ్యపారస్వత విజ్ఞానపరిషత్తు గుంటూరు

తొలకరి

రచన: పెమ్మరాజు లక్ష్మీపతి 38 పేజీల పద్యకావ్యము. ప్రచురణ: ఎ. నాగగోపాలరావు, ఏలూరు.

* * *

మహాత్మాజీ అస్తమయము

కవి: శ్రీ సున్నం వీరరాజకవి 14 పేజీల పద్యకావ్యము ఆచార్యరంగాగారి అమూల్యాభిప్రాయంతో వెలువడిన రెండవ కూర్పు వెల మూడణాలు. ప్రతులకు: సున్నం వీరరాజ కవిపుత్రుని.

* * *

ప్రపంచ చరిత్ర

రెండవభాగము. రచన. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ. అనువాదము. శ్రీ చింతాదీక్షితులు. 205 పేజీలు వెల రెండు రూపాయలు. ప్రకాశకులు: కల్చరల్ బుక్స్ లిమిటెడ్, పెరంబూర్, మద్రాసు 11.

* * *

బాపూజీ (బుర్రకథ)

రచయిత: ప్రయాగ నరసింహశాస్త్రిగారు, 4, మునియప్పెవీథి, కామేశ్వరపేట, మద్రాస్, వెల రెండణాలు.

బాపూజీమహాత్ముని జీవితము ఈ బుర్రకథలో రసవత్తరముగా చిత్రింపబడినది ఈ బుర్రకథ బహుళవ్యాప్తి నొందునని ఆశించవచ్చును

నేటి ప్రపంచం

(5 వ పేజీ తరువాయి)

తగిన సైనిక రక్షణకూడా అవసరమన్న దే ట్రూమన్ ప్రతిపాదనలోని అంతర్యం

సోవియెట్‌రష్యా అనుసరిస్తున్న కమ్యూనిస్టు విస్తరణవిధానం వల్ల కేవలం నోటిమాటలతో ఆక్షేపణ తెలియజేయటమాత్రాన చాలదనీ దానివల్ల బ్రిటన్ అమెరికాలు తమ అసామర్థ్యాన్ని మాత్రమే అంగీకరించినట్లవుతుందనీ బ్రిటిష్ విదేశమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ అమెరికా విదేశమంత్రి జార్జి మార్షల్‌కు చెప్పినట్లూ, మస్కోలోని అమెరికన్ రాయబారికూడ ఇదేవిధంగా తన దేశానికి సూచన చేసినట్లూ, ఆ సలహాలను అనుసరించే అమెరికా సర్వసైనిక సమీకరణ విధానానికి ఉపక్రమించదలచినట్లూ స్పష్టపడుతున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రతిపాదనకు స్వతంత్ర పక్ష అభ్యర్థిగా అధ్యక్షస్థానానికి పోటీ చేస్తున్న హెన్రీ వాలెస్ తప్ప మిగత వారందరూ హర్షిస్తున్నారు రిపబ్లికన్ అభ్యర్థి సెనెటర్ టాఫ్ట్ ట్రూమన్ విధానాన్ని ఆశీర్వదించి బలపరుస్తున్నాడు కెనడా ప్రధాని మెకంజీకింగ్ కూడా ప్రపంచ వ్యవహారాలు క్షతి మించి రాగానపడినవనీ ఒక కొన్ని వారాలలోనే ఉపద్రవాన్ని ఎదుర్కొనవలసివస్తుందనీ జోశ్యం చెబుతున్నాడు

అమెరికా రష్యాల బాహాట సంఘర్షణకు సన్నద్ధమవుతున్న ఈ క్లిష్టపరిస్థితులలో వివిధ దేశాలలోవున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యప్రియులు ఈ సంఘర్షణ చివరకు మానవకోటిని ఎక్కడికి లాగుకుపోతుందా అని ప్రశ్నిస్తున్నారు.

నేటి ప్రపంచ అశాంతికి, అగ్రరాజ్య విభేధాల శాంతియుత పరిష్కారానికి మార్గాంతరం లేకేనా అని వేదన నొందుతున్నారు.

* * *

ట్రూమన్ అమెరికా యుద్ధసన్నద్ధం కావాలని ప్రకటించిన రోజునే యూరప్ ఖండ పునర్నిర్మాణకై 530 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయ ప్రతిపాదనను అమెరికన్ సెనెట్ తోపాటు ప్రజా ప్రతినిధులసభ విదేశ వ్యవహారాల సంఘం ఆమోదించడమూ, పశ్చిమ యూరప్‌కు చెందిన 16 రాజ్యాల ప్రతినిధులు ఆ సహాయాన్ని గురించి పారిస్‌లో సమావేశమై చర్చించడమూ, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండు, లగ్జెంబర్గ్ దేశాలు తమ ప్రజాసామ్య రక్షణార్థం, వైజ్ఞానిక ఆర్థిక అభివృద్ధి నిమిత్తం 50 సంవత్సరాల పర్యంతం పనిచేసే సహాయ ఒడంబడికపై బ్రస్సెల్స్‌లో (బెల్జియం రాజధాని) సంతకాలు పెట్టుకోవడం జరిగింది.

యూరప్ ఖండంలో ఏ దేశమైనా, ఈ ఐదు రాజ్యాలలో దేనిపైనా దురాక్రమణకూ, యుద్ధానికి దిగినట్లయితే ఐదు దేశాలు కలసిదాన్ని ప్రతిఘటించాలి. అమెరికాకూడా వీటితో ప్రత్యేక ఒడంబడిక చేసుకుంటుంది:

యూరప్‌ఖండ వ్యవహారాలలో ఉత్తరోత్తరా ఏ సంఘర్షణ ఏర్పడినప్పటికీ అమెరికా ఇక ప్రత్యక్షంగా సైనిక దృష్ట్యా జోక్యం కలిగించుకొంటుందన్నమాట పశ్చిమయూరప్ రాజ్యాలు చేసుకొన్న ఈ ఒడంబడికతో ప్రపంచం అమెరికా రాజ్యకూటమనీ, సోవియెట్‌రష్యా రాజ్యకూటమనీ రెండు ప్రత్యర్థి భాగాలుగా చీలిపోయింది. ఈ విభజన పర్యవసానం ఏదో ఒకనాటికి రష్యా అమెరికాల బాహాటసంఘర్షణే. క్షణలేశమైనా శాంతి సౌఖ్యములు ఈ అభాగ్య ప్రపంచం నోచుకోలేదనే విశదమవుతున్నది.

పాలస్తీనా విషయంలో అమెరికా అనుకున్నంత పనీచేసింది విభజన పథకాన్ని అమెరికన్ ప్రభుత్వం తోసి రాజన్నది. పాలస్తీనా విభజనే పరిష్కారమార్గమని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఇదివరలో చేసిన నిర్ణయాన్ని అమెరికా బలపరిచి, ఇప్పుడు అట్టి విభజన పథకానికి తన సమ్మతిని ఉపసంహరించుకొన్నది. పాలస్తీనా సమస్యపై ప్రస్తుతం లేక్ సక్సెస్‌లో జరుగుతున్న అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో అమెరికా ప్రతినిధి తన ప్రభుత్వ నిర్ణయాన్ని పై విధంగా ప్రకటిస్తూ, మే 15 వ తేదీన బ్రిటిష్ మాండేటరీ అధికారం అంతంకాగానే, పాలస్తీనాను ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ పాలనకిందవుంచడం అవసరమని ఒక కొత్త ప్రతిపాదనను చేశాడు. విభజన పథకాన్ని ఇదివరలో పూర్తిగా బలపరిచి, నెగ్గించిందీ అమెరికాయే; ఇప్పుడు దాన్ని తోసిరాజంటున్నదీ అమెరికాయే విభజన పథకాన్ని ఐక్యరాజ్యసమితి నిర్ణయించినప్పటినుంచీ పాలస్తీనాలో చెలరేగిన భయంకర హింసాకాండ, ఘోర రక్తపాతం అమెరికా వైఖరిలో ఈ మార్పు రావడానికి కారణమై వుంటుంది. పైగా భద్రతామండలి నియమించిన పాలస్తీనాసంఘం, బ్రిటిష్ మాండేటరీ పరిపాలన సమాప్తంకాగానే అక్కడ సంక్షోభం, రక్తపాతం మరీ చెలరేగేమాట వాస్తవమనీ శాంతిభద్రతల రక్షణకు మార్గాంతరమేదీ కనిపించడం లేదనీ తమ నివేదికలో స్పష్టపరిచింది.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో అరబ్ రాజ్యాలతో శత్రుత్వం కొనితెచ్చుకోవడం శ్రేయస్కరంకాదనీ, మధ్యప్రాచ్య రాజ్యాలలో రష్యాకు ఏవిధమైన ~~అభ్యంతరం~~ రాదనే ఉద్దేశంతోనే అమెరికా ఈ కొత్త నిర్ణయానికి వచ్చివుంటుందన్నది నిస్సందేహం.

పాలస్తీనా విషయంలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్యసమావేశం చేసిన నిర్ణయానికి పూర్తిగా విరుద్ధంగా అమెరికా ప్రవర్తిస్తున్నదని రష్యా ప్రతినిధి ఆంద్రీ గ్రోమికో విమర్శిస్తున్నాడు. ఎవరెంత విమర్శించినా అమెరికా తన ధోరణిని మార్చుకోదు. మొత్తం మీద పాలస్తీనా సమస్య మొదటికి వచ్చింది పాలస్తీనా నుంచి తమ ఆధిపత్యాన్ని మే 15 నాటికి ఉపసంహరించుకునే విషయంలో తమ నిర్ణయానికి ఇక తిరుగు లేదని బ్రిటన్ మళ్ళీ హెచ్చరిక చేసింది వీటన్నిటినీ బట్టి ఈ సమస్యను తిరిగి సమితి సర్వసభ్య సమావేశం చర్చించి, ధర్మకర్తృత్వ పాలన ప్రతిపాదనను పరిశీలించవలసి వుంటుంది.

పాలస్తీనా సమస్యతోపాటు ఇటలీ ప్రధాన రేవు పట్టణమైన ట్రీయెస్టీ భవిష్యత్తు ప్రశ్నలో కూడా తీవ్రప్రతిష్టంభన ఏర్పడింది. దీన్ని అంతర్జాతీయ ధర్మకర్తృత్వ పాలన కింద వుంచడానికి లోగడ నిర్ణయం జరిగింది గాని, దాని గవర్నర్ నియామకం సమస్య మాత్రం అతి క్లిష్టంగా పరిణమించింది. ఈ ప్రతిష్టంభనా పరిష్కారానికి ట్రీయెస్టీ రేవును తిరిగి ఇటలీకి ఇచ్చివేయడమే మార్గాంతరమని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అటు రష్యాకు, ఇటు ఇటలీకి సూచించినవి తమ రేవు పట్నం తమ అధీనమవుతున్నందుకు ఇటాలియన్లు హర్షిస్తున్నారు. రష్యా ఆగ్రహపడుతున్నది. ఏప్రిల్ 18 వ తేదీన ఇటలీలో జరిగే ఎన్నికలలో కమ్యూనిస్టులకు స్థానం లేకుండా చేయటానికి బ్రిటన్ అమెరికా, ఫ్రాన్సులు చేసిన ఈ నిర్ణయం సహాయపడుతుంది.

మొత్తంమీద ప్రతివిషయంలోనూ రష్యాను బాహాటంగా ప్రతిఘటించడమే బ్రిటన్ అమెరికాలు ఇక తమ విధానంగా పెట్టుకొన్నవి. ఐక్యరాజ్యసమితిలో రష్యా మాట ఏమాత్రం నెగ్గదన్నమాట. రష్యా కలసివచ్చినా, రాకపోయినా జరగవలసిన నిర్ణయాలు జరిగిపోతవి. ఈ వాతావరణంలో రష్యా సమితిలో వుంటుందా అన్నది పెద్దసందేహమే. సమితినుంచి రష్యా విరమించిననాడు, ఫలితం మిగతా అగ్రరాజ్యాలకు రష్యాకుమధ్య బాహాట శతృత్వమే. ఏది ఏమైనప్పటికీ అగ్రరాజ్యాలు ప్రపంచ వ్యవహారాలను ఒక కొలికి తెస్తున్నవి.

హిందూ వివాహము - సంతానము

(19 వ పేజీ తరువాయి)

వెనుకటి కాలాన్ని గానీ, సాంఘిక స్థితిగతులను గానీ నేటి దృక్పథంతో విచారించడము శాస్త్రసమ్మతము కాదు. ఆర్యజాతిలో విశిష్ట మేధాసంపన్నులు జన్మించి జాతి విశిష్టధర్మాలకు దెబ్బ తగలని రీతిగా కొన్ని కట్టు బాట్లు ఆలోచించి స్మృతుల మూలంగా నిబద్ధం చేశారు. మొదట్లో వర్ణాంతర వివాహాలు కొన్ని విరివిగా జరిగి ఉండి ఉంటవి. వర్ణాంతర వివాహమంటే సంతాన శాస్త్రరీత్యా పలికితే కృతక-సంతాన ప్రాప్తి (Inter-Breeding) అని చెప్పవచ్చును. లేదా, మిశ్రమ-సంతానప్రాప్తి అనీ అనవచ్చును. ఈ మిశ్రమ సంతాన ప్రాప్తి వల్ల ఆర్యులకు కొన్ని దోషాలు పొడకట్టినట్లు అవగత మౌతూ ఉన్నది. ఆ యా వర్ణాలలోనూ, వంశాలలోనూ కనుపట్టవలసిన పావిత్ర్యముమాట అటుఉంచినా, కొన్ని శారీరక విపత్తులు గూడా ఏర్పడిఉంటవి. ఆ పద్ధతిని మరింతకాలం అమలులో ఉంచితే వర్ణాలలో విశేషంగా వంధ్యాత్వము (Sterility) ప్రబలిపోతుంది. అలా జరిగితే సంతాన రహితత కలుగుతుందనే అభిప్రాయాన్ని నేటి సంతాన శాస్త్రజ్ఞులూ అంగీకరిస్తూ ఉన్నారు.

ఈ సందర్భంలో ఒక శాస్త్రవేత్త ఏమంటున్నాడో గమనించండి. 'యూరప్ దేశంలో కూడాను ఉత్తమ శ్రేణికి చెందిన వారిలోకంటే తక్కువ వారిలోనే సంతానాభివృద్ధి ఎక్కువ. అందువల్ల లోకంలో ఎప్పుడు పట్టినా మొత్తం మీద చూస్తే యోగ్యమైన సంతానం కంటే అయోగ్యమైన సంతానమే విశేషంగా కలుగుతూంది' అన్నాడు ఆయన. ప్రాచీన హైందవ సామాజిక స్థితి వర్ణభేదం మీద ఆధారపడిన మాట వాస్తవము. దానికి కారణం నేటిసంతాన శాస్త్రజ్ఞులు పలుకుతూ ఉన్న అభిప్రాయాలకు మూలమైన విజ్ఞానమే. మిశ్రమ సంతానం వల్ల ప్రయోజనం లేదని వారు గ్రహించారు. అందువలన ప్రత్యేక వైవాహిక నియమాలను అనుశాసించారు. మెండల్ మహాశయుడు 'లోకం చెప్పుకునే వర్ణాంతరవివాహాలకూ, జాత్యంతర వివాహాలకూ తగిన ప్రకృతి మూలం లేదని అభిప్రాయ పడుతున్నాడు.

అయితే కులతత్వం విపరీత మార్గాలను పట్టి, చాలా సంకుచిత దృష్టి కాలక్రమేణా వహించిన దన్నమాట అందరూ అంగీకరించి తీరవలసినదే. అందుమూలంగా కూడా వివాహానికి ప్రధానాశయమైన 'సత్సంతానానికి' ఎంతో దెబ్బ తగిలిన మాటా వాస్తవము.

హిందూ వైవాహిక ధర్మంలో యోగ్యమైన కన్యకను మాత్రమే వివాహం చేసుకోమనేది మంచి నియమం. ఈ విషయాన్ని ప్రతి జాతీ పాటిస్తుంది.

వేదయుగం అంటూ ఒకటి చారిత్రక సత్యమైనట్లయితే ఆ కాలంలో వివాహం బాగా యుక్తవయస్సులోనే జరిగినట్లు నిదర్శనలున్నవి. వారివారి మానసిక వికాసాలను అనుసరించి ఒకరినొకరు అన్యోన్యం ప్రేమించుకొని వివాహం చేసుకున్నారు. కాని తరువాత కాలంలో మార్పువచ్చింది. భర్తకంటే భార్య మూడు వత్సరాలకంటే చిన్నదై ఉండరాదని వాత్స్యాయనాదులు చెప్పినారు.

సంతాన శాస్త్రజ్ఞులూ (Eugenists), మానసిక తత్వవేత్తలూ (Psychologists)—ఇద్దరూ కామోద్రేకులు (Sexual Neurotics) అసామాన్యకామమార్గావలంబులూ (Abnormal Sexes) అయినవారి మధ్య జరిగే వివాహాలలో సంతానం చాలా దెబ్బతింటుందని అభిప్రాయమిస్తున్నారు. అందుమూలంగానే అనాది కాలంలో అందరియెడా సర్వసామాన్యంగా ఉన్న గాంధర్వవివాహపద్ధతి కేవలమూ క్షత్రియుల విషయంలోనే ఆచారమై నిలచింది. మిగిలినజాతు లన్నిటికీ ప్రాజాపత్యమే ధర్మబద్ధమైన వివాహమైనది. ప్రస్తుతపు హిందూవివాహ ధర్మం అది ఒకటే.

కన్యావివాహాలు కేవలం బ్రాహ్మణజాతికి మాత్రమే సంబంధించిన వేమో ననిపిస్తుంది. ఇందులో కన్యకకంటే వరుని వయస్సు మూడు రెట్లు అధికంగా ఉండాలనే నియమం ఉన్నది. ఇది వారి విద్యావిధానంమీదా ఇతర కారణాల మీదా ఆధారపడి ఉండిఉంటుంది.

భార్యాభర్తలమధ్య అంతరాన్ని గురించి హిందూవైద్యశాస్త్రజ్ఞులు ఏం పలుకుతున్నారో ఈ సందర్భంలో గమనించవలసి ఉంటుంది. సుశ్రుతుడు ఇరువదిఐదేండ్ల పురుషుడు పన్నెండేళ్ళ కన్యకను వివాహం చేసుకోమన్నాడు. వాగ్భటుడు పురుషుని వివాహ వయస్సును ఇరువదిఒక్క సంవత్సరానికి తగ్గించినాడు. అంతేకాకుండా పదునైదు, పదహారు సంవత్సరాలకు పూర్వమే స్త్రీకి గర్భధారణం జరిగితే పిల్లలు అతిబలహీనంగా ఉండటమో, మరణించటమో జరుగుతుందని సుశ్రుతుని అభిప్రాయము. అంతేకాకుండా వెనకటి హిందూజాతి కన్యకలు పుష్పవతులయ్యే వయస్సు ఈనాటికంటే మించి ఉండి ఉంటుందని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడినారు ఆనాడు కన్యావివాహాలని చెప్పినవన్నీ గృహస్థధర్మాన్ని నెరవే వివాహాలు కాకపోవచ్చును కావుకూడాను.

యువకుల వివాహ వయస్సును ప్రాచీన హిందువులు ఎందుకు పెంచవలసివచ్చింది? భార్యాభర్తలమధ్య ఉండే అంతరంమూలంగా బలకరమై పూర్ణాయుర్దాయాన్ని పొందే సంతానం కలుగుతుందనే నమ్మకంమీదనా? లేక, స్త్రీ కంటే పురుషునిలో ఏదో ఆధిక్యము ఉన్నదనే నమ్మకంమీదనా?

సుశ్రుతాచార్యుని అనుసరించి స్త్రీలలో ఋతుధర్మం పన్నెండవ ఏట ప్రారంభించి ఏబదియవ సంవత్సరంవరకూ ఉంటుంది. పదునైదవ సంవత్సరము మొదలు వారు దరిదాపు నలువదిఐదు సంవత్సరాలవరకూ సంతానాన్ని పొందటానికి శక్తిగలవారుగా ఉంటారు. అందువల్ల యువకుడు ముప్పదియవ ఏటా, స్త్రీ పన్నెండవఏటా వివాహం చేసుకుంటే ఇరువురికీ క్రమమైన సత్సంతానం కలుగుతుందని ప్రాచీన హైందవులు నమ్మి ఉంటారు. అంతవరకూ సంతానానికి మూలకారణుడైన పురుషుడు అంతర్ముఖమైన సృజనాశక్తిలో బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తాడు

మరియొకరు ఈవివాహవయస్సు కేవలము ప్రాచీనార్య విద్యావిధానం మీద ఆధారపడి ఉంటుందనీ, ఆనాటి యువకుని విద్యాపరిపూర్తికి ఇరువది నాలుగు, ముప్పదిరెండు సంవత్సరాలు పట్టేదనీ అభిప్రాయపడినారు, మానవ జీవిత ప్రమాణమని చెప్పుకుంటూ ఉన్న నూరు వత్సరాలనూ మూడుభాగాలుగా విభజించి మానవుడు ఒక్కొక్క విభాగాన్ని త్రివర్గాలకూ క్రమంగా ఉపయోగించవలసి ఉంటుందని వాత్స్యాయన ఋషి పలికినాడు. మనువు నాలుగుభాగాలుగా విభజించి ఒక్కొక్క పాదమునకు పాతిక వత్సరాలని నియమించాడు.

రాముని వివాహసమయానికి అతని వయస్సు 16 సంవత్సరాలు, సీతకు 6 సంవత్సరాలు (బాలకాండ 17; అరణ్యకాండ 47) చాణక్యుడు ప్రతిక్షత్రియకన్యకనూ 16 వ ఏట వివాహం జరిగితీరాలని నీతిశాస్త్రంలో నియమించాడు. కన్యక వయస్సునుగురించి లక్షణాలు నానారకాలుగా కనిపిస్తున్నవి.

కన్యకను వివాహం చేసుకోటంలో ఓ అంతరార్థ మున్నది. అందుమూలంగా ఆమె భర్తృగృహవాతావరణాన్ని పొంది గృహస్థధర్మాన్ని నెరవేపసమయానికే స్వేచ్ఛగా ప్రవర్తించే వీలు కలుగుతుంది.

హిందూ వివాహంలో యువతీ యువకుల ప్రమేయం తక్కువ. యువకుల ఉద్రేకోత్సాహాలను అరికట్టే ప్రయత్నము ఇందులో కనిపిస్తుంది. కాని హిందూజాతివివాహంలో జాత్యభ్యుదయమే ప్రధానధర్మమైనట్లు సుస్పష్టంగా గోచరిస్తుంది. వధూవరుల కన్యోన్యమూ అనురాగం లేని వివాహం నిష్ప్రయోజనమైన దనే మాట నిజమే. కాని కాలక్రమేణా కలిగే మానసికమైన అసంతృప్తీ శారీరకమైన అసంతృప్తి అంతకంటే గొప్పది.

వరణమంటూ హిందూవివాహంలో ఒక తంతు ఈనాడు కనిపిస్తుంది. పూర్వము ఆచారంగా కూడా ఉండి ఉంటుంది. అయితే ఇది అన్యదేశాలల్లోవలె లింగ సంబంధమైనది (Sexual) మాత్రము కాదు. సంతానశాస్త్రజ్ఞులు పాశ్చాత్య దేశాలల్లో జాత్యభ్యుదయాన్ని మనస్సులో పెట్టుకొని రక్షకభటవర్గంచేత బలవంతంగా యువతీయువకులను భార్యాభర్తలం కాదగ్గవారిని ప్రభుత్వమే ఎన్ని వివాహం చేయటము మంచిదని అభిప్రాయపడ్డారు. జంతుకోటిలో ఈరీతిగా బలవంతంగా ఎదఅయ్యేటట్లు చేయించటం వల్ల మంచి జాతి జంతువులు పుడుతున్నవి. హిందువులు సంతాన శాస్త్ర సూక్ష్మాలను ఏనాడో గ్రహించిన వారు కావటంచేత యువతీయువకుల తాత్కాలిక ఉద్రేకోత్సాహాలకు వివాహసంస్థను ఒదిలిపెట్టి భగ్నం చెయ్యలేదు.

వివాహ విషయంలో ఆర్యుల గృహ్య సూత్రాలు ఏమనిచెప్పుతున్నవో ఈ సందర్భంలో పరిశీలించటం సమంజసము. వివాహం చేసుకునే వారు తల్లివైపూ, తండ్రివైపూ వంశచరిత్ర జాగ్రత్తగాపరిశీలించటం అవసర మంటున్నారు. కన్యకను తల్లి దండ్రులు, యువకుడూ, మేధా సంపన్నుడూ అయిన వాడికి ఇచ్చి వివాహం చెయ్యటము ధర్మమనీ, యువకుడు శుభలక్షణాంగిని సద్వంశజను, నచ్చిన కన్యకను, ఆరోగ్యవంతురాలిని వివాహం చేసుకోవలసి ఉంటుందనీ ఆశ్వలాయనగృహ్యసూత్రాలు చెపుతున్నవి. ఈ అభిప్రాయాలన్నే ఆపస్తంబాది ఇతర సూత్రకారులూ, పురాణకర్తలూ బలపరుస్తున్నారు.

వరాహ పురాణంలో కన్యాలక్షణాన్ని గురించి ప్రత్యేకంగా ఒక అధ్యాయమే ఉన్నది. అందులో కన్యకరూపమూ, అవయవ లక్షణాలూ విపులంగా చర్చితాలైనవి. ఇవన్నీ సంతాన శాస్త్రజ్ఞులు అంగీకరించే విషయాలు. వాత్స్యాయనుడు కన్యావరణాధ్యాయంలో ఈ విషయాన్ని కామశాస్త్రానుగుణంగా పరిశీలించాడు.

మానవ, గంధర్వ, యక్ష, దేవ సత్వాదుల క్రింద స్త్రీ పురుష జాతులను రెంటినీ విభజించి ఆ యా జాతివారికి వివాహం జరిగించటం యుక్తమని మన శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఆకాలంలో ఘటికులనే పేరుతో వంశసంబంధాలూ, బంధుత్వాదికాలూ, సత్వాదికాలూ గ్రహింప గలిగిన వారు వివాహబంధాలను కుదురుస్తూ ఉండేవారు. అంతేకాకుండా జ్యోతిషశాస్త్రాన్ని వారు ఆధారంగా స్వీకరించేవారు.

మనువు ఒకచోట "ఒకయువకుడు, గుణసంపన్నుడూ, సుశరీరుడూ, రూపసీ దొరికితే పుష్పవతిగాని కన్యకనైనా యిచ్చి వివాహం చెయ్యవచ్చునని అభిప్రాయ మిచ్చినాడు. కొన్నికొన్ని కుటుంబాలలో వివాహాలు పనికిరావనీ, ధన ధాన్యాది సంపత్తిని జూచి మోసపోవద్దనీ, సద్గుణ సంపత్తి లోపించిన వారితో వివాహ బంధం పనికిరాదనీ ఆయన అభిప్రాయపడినాడు. జ్యోల్లి, నంజు, కుష్ఠు. మొదలయిన వ్యాధులు వంశంలో ఉంటే వారికి పిల్ల నివ్వకూడ దన్నాడు. జుట్టు విశేషంగా ఉన్న వారితో సంబంధం పనికిరాదన్నాడు. మనుధర్మశాస్త్ర వ్యాఖ్యాతఅయిన కల్లికుడు ఆ జబ్బులు సంతానానికి కూడా కలుగవచ్చునని అభిప్రాయమును వ్యక్త పరచాడు. అయితే ఒకొకప్పుడు ఈ పారంపర్య దోషం సంతానానికి కలుగక పోవచ్చును. కాని మనువు ప్రధానోద్దేశం సత్సంతానము. అందువల్లనే వివాహం మంచి కుటుంబాల మధ్యనే జరగవలెనని అభిప్రాయం.

కానీ—మనువు చెప్పిన సూత్రాల నన్నిటినీ తూచాలు తప్పకుండా అనుసరిస్తే లోకంలో వివాహం కాని వాళ్ళు అనేకమంది మిగిలిపోతారు. చాలామంది బ్రహ్మచారులూ, సన్యాసులూ, జోగులూ—ఉభయ జాతుల్లో నూ ఉంటారు.

ప్రపంచంలో ఉత్తమ కోటికి చెందిన మహా మేధావులను అనేకులను సృజించినది హిందూ జాతి. ఏవ్యక్తి ఐనా స్వయంవ్యక్తిగా నిలవటానికి కారణాలు అతను కొన్ని గుణాలతో పుట్టటమే. అవి వాతావరణం వల్ల అభివృద్ధి పొందుతవని భారతీయ విశ్వాసము. మానవుడు పురుషోత్తమత్వస్థితిని పొందటానికి మూలాలు రెండు. (1) దైవసంపద, (2) పురుషకారము అనిపెద్దలంటారు. ఇందులో మొదటిది అతని పుట్టుకనూ, గుణగణాలనూ, జీవిత ప్రమాణాన్నీ తదితరాలనూ నిర్ణయిస్తుంది. పురుషకారము కేవలమూ వాతావరణానికి సంబంధించినది. ఈరెండూ మానవాభివ్యక్తికీ, సత్సంతాన ప్రాప్తికీ అత్యవసరాలని హిందూతత్వవేత్తల అభిప్రాయము.

బీజ క్షేత్రాలలో బీజమే విశేషశక్తి కలిగినది అని మనువు. లోకంలో ఏ ప్రాణికోటిలోనూ బీజానికి భిన్నమైన ప్రాణిజనించదు. మానవులలోనూ అంతే. పురుషుడు బీజము. స్త్రీ క్షేత్రము. స్త్రీలోఉండే ప్రాణాండము పురుషశక్తిని వహిస్తుందనీ ఆయన అభిప్రాయము. అందువల్లనే ఆయన ఏకవర్ణ వివాహాలు (Intra-class marriages) అంగీకరించి, వర్ణాంతరాలను (Inter-class - marriages) తిరస్కరించినాడు ఏకవర్ణ వివాహాలు శారీరకంగానూ, మానసికంగానూ, దైనందిన వ్యవహారోచితంగానూ 'సరిసాటి'మీద ఆధారపడినవి. మనువును అనుసరించి సరిసాటి లేని వారికి సంపర్కం ఉండకూడదు ఆయనే ఒకచోట—ఏవిధంగానైనా ఏడు తరాలుగా ఉత్తమసంపర్కం కలిగితే, అధమవర్ణం వారికి కలిగే సంతానం ఉత్తమస్థితికి చేరుకుంటుంది, అని అన్నాడు. ఇందులో గర్భితమైన మూల సూత్రాన్ని సంతానశాస్త్రజ్ఞులు అంగీకరిస్తారు.


కన్యావివాహాన్ని గురించి మరోమాట. హిందువులకు స్త్రీసంతానంకంటే పురుష సంతానంమీద విశేషాసక్తి. వారు ఉభయ లోకాలకూ పనికివస్తారని వారి నమ్మకము. స్త్రీ సంతానం కేవలమూ పరలోకానికే పనికివస్తారు. అందువల్లనే హిందువులు కన్యకను దానయోగ్యమైన ప్రధాన వస్తువుగా భావిస్తారు. ఈదానం మూలంగా ప్రజాపతి చేయబూనిన సంతానసృష్టికి తాము తోడ్పడుతున్నామని వారు భావిస్తారు. అటువంటి సందర్భంలో దానం కళంకరహిత మైనదై ఉండాలి. లేకపోతే పాపం చుట్టుకుంటుంది. అందువల్ల ఆమెను కన్యకగా ఉన్నప్పుడే కాళ్ళు కడిగి దానం చేస్తారు

అసత్సంతానం (అధర్మసంతానం) కలిగితే (Illegitimate children) అందరూ అసహ్యించుకుంటారు ప్రపంచంలో—వారి వారి వివాహనియమాలు ఎంత నీరసాలైనా సరే. అందుకనే ఏ లోపమూ లేని కన్యకను దానంచెయ్యటం. ఇటువంటి హిందువులు ఒకానొక కాలంలో 'దేవరన్యాయాన్ని' అంగీకరించారంటే గమనింపదగ్గ విషయం. ఇది కేవలమూ వంశరక్షణ సూత్రంమీద ఆధారపడిఉంటుందని గమనించాలి. ఒక మొగవాడు నష్టపడితే వంశానికీ, దేశానికీ, జాతికీ భంగపాటుగా వారు భావించి ఉంటారు. ఒకానొక కాలంలోపాశ్చాత్యదేశాలల్లో వచ్చిన Leverite law ఇటువంటిదే. ఈచట్టము అసత్సంతానాన్ని అంగీకరించదుగానీ, మరాధిపతుల అనుజ్ఞతోఅన్యునివల్ల సత్సంతానాన్ని పొందటానికి అంగీకరిస్తుంది. ఇదికేవలమూ సంతానశాస్త్ర ధర్మాలను మనస్సులో ఉంచుకుని చేసిన దని వేరేచెప్పవలసిన పనిలేదు.


హిందూవివాహం కామతృప్తికోసంకాదు. సత్సంతానాని కోసం అది శారీరకావసర (Biological Necessity) మని శాస్త్రజ్ఞులు గుర్తించక పోలేదు. మనువు దీనిని బట్టేఉపమా ప్రమాణంలో వ్యభిచారాన్ని ఖండించాడు. ఏ విధంగా జింక, మొదట కొట్టినవాడిదే ఔతుందో ఆదే విధంగా సంతానం భర్తది అన్నాడు. సుశ్రుతాచార్యులు తరువాత కలగబోయే సంతానానికి కావలసిన సమస్తమూ శుక్లంలోనే ఉన్నదని నాల్గవ అధ్యాయంలో వ్రాశాచ్చాడు. అది లింగ శరీర రూపంతో ఉంటుందని అన్నాడు. అయితే వైయక్తిక భేదాలమాటేమిటని చరకాచార్యుడు ప్రశ్నించుకొని శరీరమూడవ అధ్యాయంలో అంధత్వము వికలాంగత్వము మొదలైనవి బీజాని కున్నా గర్భానికి ఉల్బణకర్మ కలిగేటంత వరకూ ఆ గుణాలంటవు అని సమాధానం చెప్పినారు. అది కేవలమూ శరీరమొక్కటే కాదు. ఆత్మ మరొకటున్నదని వారి అభిప్రాయము.

సారాంశము. హిందూ వివాహానికే సత్సంతానము లక్ష్యము. దానికి యువతీయువకులు అచంచల బ్రహ్మచర్యాన్ని కొంత కాలం అవలంబించవలసి ఉంటుంది. బ్రహ్మచర్యంలోనే గార్హస్థ్య స్థితికిఅత్యావశ్యకాలైన లక్షణాలన్నీ నిక్షిప్తాలై ఉన్నవని హిందూవేత్తల అభిప్రాయము.


జల ఉష నౌక జలప్రవేశోత్సవ చిత్రాలు




'జల ఉష' నౌక మహాసాగర జలాలలో ప్రవేశిస్తున్న దృశ్యం.



సింధియా సంస్థ అధిపతి శ్రీ వాల్చంద్ హీరాచాంద్‌తో ముచ్చటిస్తున్న పండిట్ నెహ్రూ.



ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవములో భారతప్రధానామాత్యుడు నెహ్రూగారు ఉపన్యసిస్తున్న దృశ్యం



'జలఉష' జలప్రవేశ కార్యక్రమ వివరాలను ఎప్పటికప్పుడు ప్రసారం చేయుటకు రేడియోవారు విశాఖపట్నం పంపిన ఉద్యోగ బృందం. కార్యక్రమ విశేషాలను శ్రోతలకు హృదయంగమంగా వినిపించిన శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి చిత్రంలో ఎడమ వైపున లాల్చీతొడుగుకొని కనపడుతున్నారు.



ఖజానా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు, డిప్యూటీ స్పీకరు అమ్మన్నరాజాగారు, లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణరాజు గారలు జలఉష జలప్రవేశోత్సవానికి విచ్చేసినప్పటి దృశ్యం.



జలఉష జలప్రవేశోత్సవం జరిపిన పండిట్ నెహ్రూ



శ్రీరామకృష్ణరాజుగారు, ఆంధ్రాకాంగ్రెస్ కార్యదర్శి ఓబులరెడ్డి, వరదాచారిగారలు.



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సమావేశ ప్రారంభానికి పూర్వం డా. పట్టాభిగారు, మంత్రులు సీతారామరెడ్డి, కళా వెంకట్రావుగార్లతో ముచ్చటిస్తున్న దృశ్యం.

Regd. No. M 4479

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty St., G. T. Madras.

Q H. M. S No. 857—10,000 Copies.